THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS.

Regd. No. M. 5745 8 పేజీలు వెల 2 అణాలు.

ఉద్యోగులు గ్రామీణులనుఆర్థంచేసుకోవాలి: కడప - కర్నూలు కౌన్సిల్సభలో విజ్ఞప్తి

—8 వ పేజీ

ఆంధ్రపత్రిక

300395

సంపుటం 40. సంచిక 346 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO ఆదివారము 21-3-1954

సంచార వైద్యదళాలు బాగా పనిచేస్తే వచ్చే సంవత్సరం మరికొన్నిటి ఏర్పాటు

—2 వ పేజీ

తుంగభద్రప్రాజెక్టుకిందజూన్‌నుంచిభూమిసిసాగుకుతెచ్చేసమస్య

రిఫరెండం లేకుండానే ఫ్రెంచి ఇండియా విలీనం

ఫ్రెంచి ఇండియా మంత్రుల స్పష్టీకరణ

పుదుచ్చేరి, మార్చి 19: రిఫరెండం ఏమీ అక్కర్లేకుండానే ఫ్రెంచి ఇండియా స్థావరాలను ఇండియన్ యూనియన్‌లో చేర్చివేయాలని ఫ్రెంచి ఇండియా మంత్రులు 5 గురు ఇవ్వాళ తమ అభిప్రాయం వెల్లడించారు.

[illegible] పత్రికల వారితో గోష్ఠిజరుపు[illegible] నిన్న 8 మునిసిపల్ కౌన్సిల్సు [illegible] తీర్మానాన్ని తాము హృదయపూర్వకంగా బలపరుస్తున్నామన్నారు. ఫ్రెంచిఇండియా మంత్రులు ఎదువారు మరి నలుగురూ ఈ సమావేశంలో [illegible]న్నారు. మరొకరు మద్రాసు [illegible] పొందుతున్నందువల్ల హాజరు కాలేదు. మేయరు, 8 మునిసిపాలిటీ [illegible]లు కూడా ఈ గోష్ఠికి హాజరయ్యారు. మునిసిపాలిటీలు చేసిన తీర్మానాలను ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు, మంత్రి మండలి అధ్యక్షునికీ, విదేశవ్యవహారాలమంత్రికీ, అన్యదేశాల ప్రాంతాల మంత్రికీ ఫ్రెంచి, ఇండియా తాలూకు మూడు పభిలాషులనూ, భారతి ప్రధాన మంత్రి [illegible]నట మైనదనిగుర్తించే అన్నారు.

తీర్మానం పాఠం

[illegible]లిటీలు విడివిడిగా ఏకగ్రీవంగా చేసిన తీర్మానం ఈవిధంగా [illegible]ప్రాయ మిప్పుడు రిఫరెండం లేకుండానే ఇండియన్ యూనియన్‌లో చేరి పోవాలని అక్కడి [illegible]న్న దినకర అందుకులవారు [illegible]లను శీఘ్రమే తీసుకోవడమే ఫ్రెంచి ప్రభుత్వాన్ని [illegible] ఫ్రెంచి ఇండియామంత్రులు [illegible] పరమూ పోలైనదేవిధంగా [illegible]న్ని చేస్తుంది. పర్యవసానం [illegible] ఈ విషయమై ఈ [illegible] ప్రతిపాదనమైనట్టిది, అని [illegible]న్నారు.

తీర్మానం చెప్తూ మునిసిపల్ కౌన్సిల్సు [illegible] గవర్నరు మేనేజరు [illegible]లిని రద్దుచేయరా అని [illegible]మేము కాపసభకు బాధ్యులమే. ఫ్రాన్సునుంచి ప్రత్యేకమైన కేంద్ర గవర్నరు మంత్రిమండలిని రద్దుచేయటానికి కేటాయించిన [illegible] వాటిని ఏమైనా ఈ పరిస్థితిలోనూ తమ [illegible] మూరదన్నారు. ఈ తీర్మానాన్ని ఆదరణలో పెట్టటానికి ఫ్రెంచి. ఇం. పోలిటికుపారీ ఇకముందు అనుసరించే విధానం ఏమిటనగా, లక్ష్యం పాధించేవరకూ శాంతియుతి అహింసాపద్ధతులన్నీ అవలంబిస్తామన్నారు.

విలీనానికి సంబంధించిన తమ ఈ వ్యాయమైన కోరికను ఫ్రెంచి ఇండియాప్రభుత్వం పాటిస్తుందనే తమ ఆశ అని మంత్రులన్నారు.

పుదుచ్చేరి మేయరు కె. సుత్తుపిళ్ళై ఈ విలీన సమస్యను ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం భారతి ప్రభుత్వంతో సంప్రతించి పరిష్కరిస్తుందని తాము 1948 నుంచీ వేచివున్నామనీ, వారితివరకూ ఏమీ చేయనందున ప్రజల అభీష్టాన్ని గుర్తించి

[2వ పేజీ చూడుడు]

స్కూల్ ఫైనల్ పరీక్షా పత్రాలు

బయటపడినవి అసలుపేపర్లు కావట

మద్రాసు, మార్చి 20: ఆంధ్రదేశంలో వెల్లడైన ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షపత్రాలు విభార్యయినవిగా వని అధికారుల దర్యాప్తువల్ల తేలింది. ఎస్. ఎస్. ఎల్. సి. తెలుగుపేపరు నొకదాన్ని అచ్చువేసి కలకత్తా మేయిలుకు అంటించగా రాజమండ్రివద్ద దాన్ని నకలును వ్రాసుకొని విద్యాశాఖాధికారులకు పంపించారు. పరీక్షల ఉపకమీషనరుకు ఎవరో ఎస్. ఎస్, ఎల్ సి. ఇంగ్లీషు, సాంఘికవిద్యా పరీక్షపత్రాలు పంపించారు. మార్కాపురం నుంచి గూడా కొన్ని పరీక్షపత్రాలనేవి అధికారులకు పంపబడినవి.

ఈ పరీక్షపత్రాలను, అసలు పరీక్షపత్రాలను మద్రాసురాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు, ఆంధ్రరాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు గుమ్మల రంగారావు నాయుడుగారు, పరీక్షల ఉపకమీషనరు బామూనాయర్ గారలు పరిశీలించి, అచ్చువేసి విరళంగా పంచిపెట్టబడినవి కృత్రిమపత్రాలని నిర్ధారించి, ప్రభుత్వానికి అవిధంగా వి పెడికవంపారని తెలుస్తోంది. పోలీసులు ఈ పత్రాలు అచ్చువేసినవారినిగూర్చి దర్యాప్తుగావిస్తున్నారని తెలుస్తోంది

స్పెషల్ ఆఫీసరుతో ఆంధ్ర ప్రభుత్వ ఉన్నతోద్యోగుల సమాలోచనలు

ట్రాక్టర్లు, బుల్‌డోజర్లుఉపయోగించాలనిసంకల్పం

మదరాసు, మార్చి 20: జూన్ 1 వ తేదీనుంచి తుంగభద్రక్రింద భూములను ఏవిధంగా సాగులోకి తేవటమా అనే ప్రశ్న ఆంధ్ర ప్రభుత్వంవారిని ఉద్యోగులను బాగా కలత పెడుతున్నది. వారు ఇందు నిమిత్తం తమ శక్తియుక్తులన్నిటినీ కేంద్రీకరిస్తున్నారు.

ఆంధ్రప్రభుత్వ లాండ్ రివిన్యూ కమీషనరు శ్రీ కె. యం. ఉన్నితన్ ఐ. సి. ఎస్ గారు నిన్నను తుంగభద్ర స్పెషల్ ఆఫీసరు శ్రీ వై పిచ్చిరెడ్డి, వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ యం. కాంతిరాజ్ గార్లతోను యీసాగుకు తీసుకోవలసిన చర్యలపై చర్చజరిపారు.

జూన్ 1 వ తేదీకి తుంగభద్ర నీరు సాగుకు అందుబాటులోకి వస్తుంది తుంగభద్రక్రింద 50,000 ఎకరాల భూమిలో 14 వేలు ఎకరాలు కనీసం పల్లపు సాగుక్రింద తీయాలి చేయవచ్చు. ఇందు నిమిత్తం వ్యవసాయశాఖవారు దాదాపు 20 బుల్‌డోజర్లను ఆప్రాంతానికి కేటాయించారు. కేంద్ర ట్రాక్టరు సంస్థనుంచి స్పేరు టు ట్రాక్టర్ల వ్యాపారసంస్థనుంచి ఎన్ని ట్రాక్టర్లు అయితే సంపాదించ వీలౌతుందో అన్నిటిని సేకరించటానికి ప్రభుత్వోద్యోగులే యత్నం చేస్తున్నారు. ఒక్కొక్క బుల్‌డోజరు రోజుకి 1½ ఎకరాల భూమిని సాగుకు లాయకు చేయగలదు. ఈ లెక్కని చాలా బుల్‌డోజర్లు అవసరమైయున్నవి ఇది యిల్లా ఉండగా రైతులకు భూమి తనఖాబ్యాంకులద్వారా ఋణాలిచ్చి ఎడ్లను కొనుక్కోవేందుకు ఋణాలిచ్చి ప్రభుత్వం సహాయం చేయటానికి తోడ్పడుతుంది. ప్రభుత్వం ఎంత చేసినప్పటికీ, రైతులుకూడా ప్రభుత్వాన్ని వదిలి పెట్టి యీసాగు సౌకర్యఅవకాశాలను సద్వినియోగం చేసుకోంటే తప్పతిగిన ప్రయోజనం ఉండదని అధికారులు భయపడుతున్నారు. ఈ అధికారుల సమావేశం సోమవారం కూడా జరుగనున్నది. ఈ సమాలోచనలో రివిన్యూబోర్డు సంయుక్త కార్యదర్శి శ్రీ ధనసింగ్ గారు సహాయ్య కార్యదర్శులు శ్రీ గుండు రామమూర్తి శ్రీ జాన్ గార్లుకూడా పాల్గొన్నారు.

యాత్రికులు: ముఖ్యమంత్రి

గుంటూరు, మార్చి 20: ప్రభుత్వం వద్దకు రాయబారం వెడుతున్న రైతుకూలీ యాత్రికులతో పాటు ఆదిబండి కర్నూలు ఎక్స్‌ప్రెస్‌లో ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు గతరాత్రి గుంటూరు మీదుగా కర్నూలు వెళ్లారు.

రైతుకూలీ యాత్రికులతో బండి యావత్తు కిటకిట లాడిపోయింది. ఈ విపరీత సన్నివేశం వల్ల ఎలాంటి దుర్ఘటన సంభవించకుండా పోలీసువారు గట్టి బందోబస్తు చేశారు.

విజయవాడ ధర్మల్ స్టేషన్ అభివృద్ధి

మరో డీసెల్ జనరేటర్

విజయవాడ, మార్చి 20: ఇక్కడి విద్యుదుత్పత్తి కేంద్రంలో 600 కిలోవాట్ల శక్తిగల మరో డిసెల్ జనరేటరు 2 నెలల్లో యేర్పాటు చేయబడగలదని, ఆంధ్ర విద్యుచ్ఛక్తిశాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ బులుసు రామసోమయాజులు గారు ఆంధ్రపత్రిక విలేఖరితో చెప్పారు. ఇప్పుడీ కేంద్రంలోఉన్న ధర్మల్ డీసెల్ ఇంజన్లు, వాటి గరిష్ట ప్రమాణానికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తున్నవని, కృష్ణా రోడ్డు బ్రిడ్జి రెస్యులేటరు పనిజోరుగా సాగటయితే యింకా ఎక్కువ విద్యుచ్ఛక్తి కావలసి ఉంటుందని 1955 సంవత్సరం మధ్యనుంచీ మాచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తి అందడం ప్రారంభిస్తేనప్పటికీ ధర్మల్ స్టేషన్లు ఉంటూ ఉండవలసిందేనని శ్రీ సోమయాజులుగారన్నారు.

సూయజ్ ప్రాంతంలో అతి విషమ పరిస్థితి

ఈజిప్షన్ల కాల్పులలో బ్రిటిష్ మేజర్ మృతి: జనరల్ నజీబ్‌కు తీవ్ర అధిక్షేపణ

కైరో, మార్చి 19: సూయజ్ కాల్వప్రాంతంలో బ్రిటిష్ వారిని ఈజిప్షియన్లు నేడు మూడుసార్లు ఎదుర్కొని తుపాకీకాల్పులు సాగించినట్లు, దాని ఫలితంగా మేజర్ డబ్ల్యు. ఆర్. బర్న్‌హిల్ అనే ఆయన మరణించినట్లు, కేప్టెన్ విల్సన్ అనే ఆయనకు భుజంమీద గాయం అయినట్లు నేడు బ్రిటిష్ సైనికాధికారులు ఒక ప్రకటన చేశారు. ఈ సంఘటనల మూలంగా పరిస్థితి విషమిస్తున్నట్లుగూడా వీరు పేర్కొంటున్నారు.

కైరోలోని బ్రిటిషు రాయబారి ఈ సంఘటనలను పురస్కరించుకొని అధ్యక్షుడు నజీబ్‌కు ఒక అధిక్షేపణను తమ ప్రభుత్వం తరపున అందజేసినూడా వున్నట్టు అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు. ఈ జరిగిన మూడు సంఘటనలలోను ఈ బరన్ హిల్ సంఘటనలోనే మనుష్య నష్టం జరిగింది. తిక్కిన రెండు సూనూ స్వల్పమైనవి. నష్టాలు ఏమీ లేవు. ఈ బరన్ హిల్ సంఘటనలో, మేజర్ బరన్ హిల్, కేప్టెన్ విల్సన్‌లు ఒక ప్రైవేటు కారులో ఆస్పత్రికి వస్తుంటే జరిగింది. వీరిద్దరు బ్రిటిషు సైన్యాల వైద్యదళం తాలూకు ఉద్యోగులు. వీరిని ఒక రేసరు ఈజిప్షియన్‌లు ఎదుర్కొన్నట్లు, ఒక వ్యక్తి స్టెన్ తుపాకితో వీరిమీద కాల్పులు సాగించినట్లు, బ్రిటిషు సైనికాధికారులు చెబుతున్నారు.

స్త్రీలకు సమానహక్కులు

కైరో, మార్చి 19: అధ్యక్షుడు నజీబ్ సవ్యమైన హామీలు ఇచ్చినందువల్ల పురుషులతో పాటు స్త్రీలకు సమానమైన హక్కులతోనే ప్రాయోపవేశం పట్టివున్న మదాం డోరిక్ మహిల్, నేడు అదీక్షను విరమించారు.

జూలైలో జరిగే ఎన్నికలలో స్త్రీలకు గూడా రాజ్యాంగ పరిషత్తులో ప్రాతినిధ్యం ఇప్పించాలని వీరు ప్రధానంగా కోరుతున్నారు. అప్పటికి వారం రోజుల నుంచి ఇందుకోసం ప్రాయోపవేశం సాగిస్తున్నారు.

సమితిలో కమ్యూనిస్ట్ చైనా సభ్యత్వ సమస్య

బ్రిటిష్ మంత్రులతో ప్రధాన కార్యదర్శి చర్చ

లండన్, మార్చి 19: సమితి ప్రధానకార్యదర్శి డాగ్ హేమర్‌షెల్డు బ్రిటిష్ మంత్రులతోను, ప్రధానోద్యోగులతోను తాను మూడురోజులుగా సాగిస్తున్న సమాలోచనలను నేటితో ముగించుకున్నారు. నేడు ఆయన బ్రిటిష్‌ప్రధాని చర్చిలుతో సమితి సమస్యలను గురించి చర్చించారు.

ఈ సందర్భంలో ఈయన మంత్రులతోను, ఉద్యోగులతోను, బ్రిటిష్‌ప్రధాని చర్చిల్‌తోను చైనాకు సమితిలో ప్రవేశంకల్పించడాన్ని గూర్చిగూడా చర్చించివున్నట్లు ఇవ్వటి రాజకీయవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

ప్రధాని చర్చిల్, సమితి కార్యదర్శి హేమర్‌షెల్డు కలుసుకున్న సందర్భంలో దూరప్రాచ్య వ్యవహారాలు, జెనీవాసభ, మొదలైన అంశాలు గూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది.

ఆ అనంతరం సమితి కార్యదర్శి బ్రిటన్‌లోని వాణిజ్యమండలుల ప్రతినిధులసభలోనుఅనంతరంపార్లమెంటరీ యూనియన్ సభలోను, సమితి సంఘాల సభలోను, సమితి ఎదుర్కొంటున్న సమస్యలనుగురించి ఉపన్యసించారు.

ఆంధ్రప్రభుత్వ ప్రెస్సు

కర్నూలు, మార్చి 20: మదరాసు ప్రభుత్వ ప్రెస్సులో 100 కి 8 వంతులు మాత్రమే కర్నూలులోని ఆంధ్ర ప్రభుత్వ ప్రెస్సుకు మార్చబడినదనీ, యింకా మనకు రావలసివున్న తదితర పరికరాలు, సామగ్రివిషయమై వుత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయనీ విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు గారు నేడు అసెంబ్లీలో శ్రీ యస్. వేమయ్యగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

టర్కీ ప్రభుత్వానికి రష్యా గట్టి హెచ్చరిక

సైనికశ్రేణి నిర్మాణం ఉభయుల బాంధవ్యాలకు హాని కల్గించకమానవని స్పష్టీకరణ

మాస్కో, మార్చి 19: సమీపప్రాచ్యాలలో 'సైనికముఠా' నొకదాన్ని ఏర్పాటు చేయటానికి ఉద్దేశించిన కార్యకలాపాలు రష్యా-టర్కీల సంబంధబాంధవ్యాలకు హానికలిగించక మానవనీ, తత్ఫలితి పర్యవసానాలకు టర్కీయే బాధ్యతవహించవలసి వుంటుందనీ రష్యా ఇవ్వాళ టర్కీకి హెచ్చరికలు చేసివున్నాము.

పోవియట్ రష్యా, చాలాఇతరదేశాలు అంతర్జాతీయ సైన్యాలను తిగ్గించి, వివిధ దేశాలమధ్య సంబంధ బాంధవ్యాలను చక్కబరచ ప్రయత్నించుతున్న ప్రస్తుత సమయంలో టర్కీ ప్రభుత్వ రాజకీయ వేత్తల ప్రకటనలనుబట్టి యీ ఒడంబడిక సన్నాహాలు అట్లాంటిక్ ముఠా సైనిక పథకాలతో సన్నిహిత సంబంధం కలిగి ముఖ్యంగా సమీప, మధ్యప్రాచ్యాలలోనూ, ఆగ్నేయాసియాలోనూగల చాలాదేశాల భద్రతకు భంగం కలిగించేటట్లున్నవి. ఇటువంటి సైనిక ముఠాలను ఏర్పరచటం దురాక్రమణేచ్ఛగల అట్లాంటిక్ ముఠాయొక్క సాయుధబలగాలకు ఈ ప్రాంతాలలోని దేశాలను ఒక స్థావరంగా మార్చటమేనని మేము మీకు ఇదివరకే హెచ్చరికలు చేసివున్నాము.

ఫిబ్రవరి 24-న టర్కీ విదేశాంగ మంత్రి పార్లమెంటులో చేసిన ప్రకటన ఇతర దేశాలను కూడా ఈ ఒడంబడికలో చేర్చ ఉద్దేశిస్తున్నట్లు వెల్లడించి, ఇదంతా సమీప మధ్యప్రాచ్యాలలో ఒక సైనిక ముఠాను ఏర్పరచటానికే నన్నది నిరాధారం కాదని తేల్చింది. తెలిసినంతవరకూ టర్కీ పాకిస్తాన్‌పై దండయాత్ర జరిగే భయమేమీ లేనందున దీనిని రక్షణాత్మకమైనదిగా భావించటానికి వీలులేదు.

కాబట్టి టర్కీ, పాకిస్తాన్ [illegible]

ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధ సమస్య

రాష్ట్రపతితో ప్రకాశంగారి సమాలోచన

విజయవాడ, మార్చి 20: ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు, వాల్తేరునుండి బసులుదిరి గతరాత్రి విజయవాడ మీదుగా కర్నూలు వెళ్లారు. వాల్తేరులో శ్రీ ప్రకాశం పంతులుగారు, ఆంధ్రలో మద్యనిషేధ సమస్యగురించి, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారితో మాట్లాడినట్లు తెలిసివచ్చింది.

కాశ్మీర్ కమీషన్ నేడు విడిది

రావల్పిండి, మార్చి 19: కాశ్మీర్ కమీషన్ మే 1-న నేడు విడిదికోసం శ్రీనగర్ వెళ్లనున్నది. కమీషన్‌లోని అమెరికన్ల విషయంలో భారత ప్రభుత్వం ఇంతవరకూ ఎట్టి ప్రతిబంధకాలు కలిగించలేదని తెలుస్తున్నది.

యమ్ సరిహద్దుల్లో చైనా గెరిల్లాలపై తీవ్రయుద్ధం

—బర్మా సేనల విజృంభణ

రంగూన్, మార్చి 19: బర్మాలో [illegible]కున్న ఛాంగ్ కై షేక్ గెరిల్లా అనుయాయులు వున్న మాంగ్‌టాన్ [illegible] అనంతరం బర్మాసైన్యాలు [illegible]ప్రధాన కేంద్రంగావున్న ముంగ్ [illegible]కి యాత్రను ప్రారంభించాయి.

[illegible] బర్మావిమానాలు మాంగ్ [illegible]ను బాంబుదాడిచేసి, కొమింటాంగ్ [illegible] నిర్మించుకున్న ఫైర్ లైన్ [illegible]ను ఒకదాన్ని నాశనంచేశాయి [illegible]ల్లాబలం ఉద్యోగులు వుంటు[illegible]నాలుగూడా ఈదాడిలో [illegible]న్నాయి.

మాంగ్ షాట్ ప్రాంతంలో వున్న [illegible]లో విడిదివున్న ఈ గెరిల్లా [illegible]కంతే విక్రమం చూపించారు [illegible], అశ్వారోహిళ్ళు వారిపీచాన్ని [illegible]చివేశాయి. ఈ యాత్రలో తాము [illegible]దాడుచేసి కొమింటాంగ్ [illegible]లాల నన్నింటిని తుడిచి పెట్టాయ[illegible] బర్మా ఉద్దేశిస్తున్నది.

యమ్ - బర్మా సరిహద్దుల్లో పోరాటం

యమ్ - బర్మా సరిహద్దుల్లో ఈ గెరిల్లాలు, బర్మాసైన్యాలు ఘోరమైన [illegible] జరిగిస్తున్నట్లు సయాంలోని [illegible] వార్తలు వస్తున్నాయి. ఈ గోపాల [illegible] కాక్ లోని మూడు [illegible]ల్లసమితి కమిషన్‌లో అమెరికా [illegible]ంచే విధి బర్మావారి ఈ యాత్రకు [illegible]కునేటప్పుడు తెలుసుకోనే వీలుంటుంది. ఇది ముందుముందు వారి న్యాయవాదవృత్తికి చాలా ఉపయోగపడుతుందిగూడా.

ఖ్యాతిలు ఈ వార్తలను విని ఆ ప్రతినిధి చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నారు. మార్చి 15 అనంతరం బాకాలు ఇచ్చుట ఈ యుద్ధవిరమణ ఏర్పాట్లను పొడిగించడానికి మేము ఒప్పుకున్నాం. అట్లాఆ ఏర్పాట్లను పొడిగించడమే గాక, కొమింటాంగ్ గెరిల్లాలకు అనుకున్నట్లు బర్మా పదిలిపోకపోతే ఏమి జరుగుతుందో గూడా హెచ్చరికలు చేశాం. మార్చి 15 అనంతరం మా సైన్యం ఎట్టి చర్యపడతేటట్టి చర్యను మీమీద సాగిస్తుందని చెప్పాం. అందువల్ల, అమెరికా ప్రతినిధి చేస్తున్న ఈ ఆరోపణలు ఒక్క అసందర్భంగానే గాక, అసంగతంగా గూడా వున్నాయి అని వీరు అంటున్నారు.

విశాఖపట్నంలోని లా కాలేజిని గుంటూరుకు మార్చే ఆలోచన

విజయవాడ, మార్చి 20: వాల్తేరులోని లా కాలేజిని జులైనాటికి గుంటూరుకు మార్చాలని ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులు ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అటైర్ సెంట్, హైకోర్టు గుంటూరులో ఏని ప్రారంభిస్తుందిగనుక, హైకోర్టు, లా కాలేజి రెండూ ఒకచోట ఉండడం మంచిదని విద్యాచేత్తలు అభిప్రాయపడుతున్నారు. అదిగాక, లా కాలేజిలో చదివే విద్యార్థులు, హైకోర్టు కేసులు ఎక్కువప్పుడు తెలుసుకొనే వీలుంటుంది. ఇది ముందుముందు వారి న్యాయవాదవృత్తికి చాలా ఉపయోగపడుతుందిగూడా.

మద్రాసు కౌన్సిల్

మద్రాసు, మార్చి 20: మద్రాసు చట్టసభవారు నిన్న మధ్యాహ్నం డా. పి. వి. చెరియన్ గారి అధ్యక్షతన సమావేశమై సభాసభ్యులైన ఎస్. ఒ. ఎస్ సి ఒడయప్పగారి మృతికి సంతాపం తెలిపారు. సభ యివాళ 8½ గంటలకు వాయిదా వేయబడినది.

పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్

—అమెరికాతో చర్చలు

న్యూయార్కు, మార్చి 19: ఇండియాలో పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ స్థాపనవిషయమై త్వరలో వివరిస్తూ భారతప్రణాళికప్రతినిధుల మధ్య నున్నూ, అమెరికాలోని పెట్టుబడి ప్రతినిధులు, ధనాఢ్య ప్రతినిధుల మధ్యనున్నూ సమాలోచనలు ప్రారంభిమయ్యే ఎత్తు గట్టిగా కన్పిస్తున్నది.

ఇందు నిమిత్తం ఇండియానుంచి వాణిజ్ప్రతినిధిగా శ్రీ ప్రాఫ్ అప్పుడే ఇచ్చటకు వచ్చారు. ఈ సమాలోచనల నిమిత్తం భారతి పారిశ్రామికులు ఏర్పాటుచేసుకున్న ప్రత్యేకసంఘం అధ్యక్షులు డా॥ రామస్వామి మొదలియారీ గూడా త్వరలో ఇచ్చటకురానున్నట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో శ్రీ ప్రాఫ్, డా॥ మొదలియార్‌లు ఈ కార్పొరేషన్ స్థాపన విషయమై త్రవం వ బ్యాంకు వారితో గూడా చర్చలు జరపగలరనుకుంటున్నారు. ఈ కార్పొరేషన్ స్థాపనకు ఈ బ్యాంకు ప్రోద్బలం గట్టిగా వుంది. ఈ బ్యాంకుతరఫున ఈ మధ్య ఒక ప్రతినిధివర్గం ఇండియాకు వచ్చి, పరిస్థితుల నన్నింటిని పాకల్యంగా పరిశీలించివచ్చింది.

బుడమేరు స్కీముపై ప్లానులు, అంచనాలుసిద్ధం

అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, మార్చి 20: "బుడమేరు స్కీముకు సంబంధించి నప్లానులు అంచనాలూ పూర్తి అయినవి తమ రిమార్కులతో రివిన్యూబోర్డు వారు వాటిని పంపించవలసి వున్నది." అని ఈ వేళ ఆంధ్రశాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంలో ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ప్రకటించారు. పాతిరాజుగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఉపముఖ్యమంత్రి ఇంకా యిలా చెప్పారు.

"బుడమేరు రైతుల సంఘంతరఫున శ్రీ ఎమ్. లక్ష్మణస్వామి ప్రభృతులు సమర్పించిన విజ్ఞప్తి (ప్రత్యేక) ఛీఫ్ ఇంజనీరువద్దనుంచి వచ్చింది. ప్రభుత్వం దాన్ని పరిశీలిస్తున్నది."

శ్రీ పాతిరాజు: ఈ స్కీముకు అయ్యేఖర్చులో మూడవ వంతును భరించడానికి విజయవాడ రైతులు సిద్ధంగా ఉన్నారు. వలధి ఆరవై వేల ఎకరాలలో ఆహార ధాన్యాలనష్టాన్ని నివారించడానికి వీలుగా ప్రభుత్వం ఈ ప్రణాళికకు అత్యధిక ప్రాముఖ్యం ఇచ్చి అమలు జరుపుతుందా?

మంత్రి: ప్రభుత్వం దాన్ని పరిశీలిస్తున్నదనడంకంటే ఎక్కువేమీ చెప్పలేను.

శ్రీ సి. వి. కె. రావు: ఎంతకాలం నుంచీ ఈప్రణాళిక పరిశీలనలో ఉన్నది?

మంత్రి:- ఆంధ్రరాష్ట్ర ఏర్పడిన తరువాతి కనీసం ఆరునెలల నుంచీ ఈ ప్రణాళిక పరిశీలనలో ఉన్నది ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఇంకా చాలాకాలం అది పరిశీలనలో ఉండి ఉండాలి. ప్రభుత్వ పరిశీలనలో అనేక ప్రణాళికలో ఉండగలవు. అమలు జరపాలని నిర్ణయించిన ప్రణాళికలలో దీన్నికూడా చేర్చాము.

శ్రీ రాజగోపాలరావు:- గత యాభైసంవత్సరాల నుంచి ఇది పరిశీలనలో ఉన్నది. ఏటేటా రెమిషను ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి చాలా నష్టం వస్తున్నది. కనుక వీలయినంత త్వరలో ప్రభుత్వం ఈప్రణాళికను అమలు జరుపుతుందా?

మంత్రి:- చెప్పవలసిందేమీ ఇదివరకే చెప్పాను. ఏప్రణాళిక ముందు అమలు జరపబడేదీ ఇప్పుడు నేను చెప్పలేను. శ్రీ వెంకటేశ్వర్లు-ఈ స్కీము గురించి ఇంజనీరు ఏమి వ్రాశారో తెలుసుకోవచ్చా?

మంత్రి:- ఇది ముంపు నివారణ స్కీము మేగాని ఆదాయంవచ్చే స్కీము కాదని ఇంజనీరు వ్రాశారు.

రత్నపురుషవేదనం (With calcium & Gold)

బలహీనులు అమృతము వంటిది. నిర్కౌక, అతిసేవిమి, నిస్సత్తువ, పాలుమారిక, శుక్లనష్టము, అతియూత్రము మొదలగు వానిని హరించును. వరములకు బలమును, కాంతిని, ధాతుశక్తిని యిచ్చును. వృద్ధులకును యితర రోగములవలన బలహీనులైన వారికి చాలా ఉపయోగము. రక్తమును ఇంపొందించును. అనేక యోగ్యతాపత్రములు యివ్వబడినవి. 20 డబ్బాల ధర్చు రు. 3/12/- పోస్టేజి రు. 1/- అడ్వాన్సుగా పంపవలెను.

ఇండియన్ మెడిసన్ హౌస్, లక్ష్మీటాకీసు రోడ్డు, విజయవాడ-2.

మడకసిర నియోజక వర్గం

పునర్విభజన సంఘానికి అభ్యర్థన

కర్నూలు, మార్చి 19: ప్రస్తుతం అమలులోవున్న విధంగానే ఇక ముందుకూడా మడకసిర తాలూకాను ఏక సభ్యత్వ నియోజక వర్గంగా ఇక ముందు కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం వివరించుతూ మడకసిర పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ ఆర్. సిద్దన్న గౌడ్ గారు నియోజక వరాల నిర్ణాయక సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు ఒక దరఖాస్తు పెట్టారు. ఒకే నియోజక వర్గంగా యేర్పాటు చెయ్యడానికి నిర్ణయించబడిన జనాభా కంటే ఈ తాలూకా జనాభా ఎక్కువగా ఉన్నా మడకశిర ప్రత్యేక పరిస్థితులను బట్టి ఈ విధంగా యేర్పాటు చేయడం అవసరం. హిందూపురం తాలూకాలోని, పరిగి, హిందూపురం ఫిర్కాలనూ, మడకశిర తాలూకా మంతటినీ కలిపి షెడ్యూల్డ్ తరగతుల కొక స్థానం ప్రత్యేకించి ద్విసభ్య నియోజక వర్గంగా యేర్పాటు చెయ్యాలని ఆంధ్ర ప్రభుత్వం చేస్తున్న సూచన పరియింది కొదు. ఆ విధంగా చేయడంవల్ల ఎన్నికయ్యే ప్రతినిధికి తెలిసిన భాష వోటర్లకూ, వోటర్ల భాష ప్రతినిధికి తెలియక పోయే ప్రమాదం ఉన్నదని కూడా ఆయన ఆ విజ్ఞప్తిలో వివరించారు.

కావలెను

ఆకర్షణీయమైన షరతులతో ఏజెంట్లు, స్పెషల్ ఏజెంట్లు, ఇన్సెంటివ్‌కు కావలెను. వివరములకు: జి. పద్మనాభరావుదొర, డివిజనల్ మేనేజరు పెండెంటు, బెంగాల్ ఇన్సూరెన్సు. సోంపేట. శ్రీకాకుళం.

పెండరు నోటీసు

చిత్తూరు మునిసిపాలిటీ

1954-55 సంవత్సరమునకు నేషనరీ సామానులు సప్లయి చేయుటకు సీలు చేయబడిన పెండర్లు 6-4-54 తేది పూటకు 5 గంటలవరకు తీసికొనబడును. పెండరు షరతులు మునిసిపాలిటీకి వ్రాసి పొందవచ్చును. పెండర్లతో పాటు అరంభ డిపాజిట్టు రు. 500/-లు పంపవలెను. టి. సత్యనారాయణ, కమిషనరు.

స్మాల్ కాజ కోర్టు, మద్రాసు.

1954 సం పు దావా నం. 46.

వాది: సి. పి. వి. కోటయ్యచెట్టి అండ్ కంపెనీయొక్క రిసీవరు వీ. రామచంద్రరావు.

ప్రతివాది: కవిరిశెట్టి రాములు.

రు. 684-1-8 లను. ఖర్చులను రాబట్టుకొనుటకుగాను వేసిన పైదావా చీఫ్ కోర్టు సమక్షమున విచారణకుగాను 2-4-54 తేది ఉ. 10-45 గంటలకు వాయిదా వేయబడి యున్నది.

పి. వి. బ్రహ్మణ్యం, వాది తరఫు అడ్వకేటు.

విశాఖపట్నం సబ్ కోర్టులో

O S. 49/1985 E. P. 134/1951

మిలోగా: బాడారు పన్యాపిరాజు తరఫు జెడ్డిమెంటు డెటర్లు: శ్రీ పుప్పలపాటి వెంకటనారాయణరాజుగారు వగైరాలు

ఈ నెంబరు డిక్రీ పైకం వగైరాలు కాబట్టుటకుగాను జెడ్డిమెంటు డెటర్ల తాలూకు, అనకాపల్లి తాలూకా, చేబిరాకుగటుతులపాలెం, తాళ్లపాలెం గ్రామములలో నున్న యీనాం మొఖాసా భూములు, బంగాళా, నంతి స్థలం, కొండలు వగైరాలు ప్రతివాదులకు గలయాబత్తు హక్కులు యీకోర్టు ఎదుట 9-4-1954 తేదీని పగలు 10 గంటలు మొదలు వేలం వేయబడును. గనుక వలయువారు హాజరయి వేలములో పాడుకోవలయునని ఇందుమూలముగా తెలియపరచడమయినది.

కె. అప్పలనరసింహం,
డిక్రీహోల్డర్ల అడ్వొకేటు.

జైహింద్ క్రాస్‌వర్డ్సు

2, ఎగ్మప్పన్ వీధి, మద్రాసు-2.
నెం. 143, పూటీ ఫలితము

1 2 2 2 1 2 2 1 1 1 2 1 1

అంతటా కలెక్టర్లు కావలెను.

మదరాసు రేసులు

1953-54

(యస్.ఐ.టి.సి. రేసింగు రూల్సుప్రకారం)
పేకవు సమాచారం
ఆదివారం 21 మార్చి 1954
EXTRA DAY
ఆదివారం 28 మార్చి 1954

భారత్ క్రాస్‌వర్డ్సు, మద్రాసు-2
85-వ బంపర్ పోటీ జవాబు;
2 2 2 1 2 2 2 1 2 1 1 1 2 X

అడ్జుడికేషన్ కమిటీ:-(1) శ్రీ T.A. గురుమూర్తి, B A., కమిషనరు, తిరుపతి మునిసిపాలిటీ, తిరుపతి. (2) శ్రీ E. R. సంజీవ అయ్యర్, సైక్రోగ్రాఫర్, S.K. మిల్స్ లిమిటెడ్, కోయంబుత్తూరు. (3) శ్రీ V. శ్రీధరన్ నాయర్, అడ్వకేటు, తిరువనంతపురం. (4) శ్రీ E.T. లూథర్, B A., లేబర్ ఆఫీసర్, ఊర్లాం. (5) శ్రీ S. పట్టాభిరామ నాయుడు, రోస్ స్ట్రీట్, సేలం టవున్.

దెబో పేజెంట్లు, కలెక్టర్లు అర్జీలో రూ. 1[illegible]

రైతు సమస్యలను ఉపేక్షించరాదు

ప్రదేశ కాంగ్రెసుసంఘాలకు ఆదేశం

సికిందరాబాదు, మార్చి 20: "రైతుల అనుదిన సమస్యలను దేశంలో కాంగ్రెసువాదులు అసమతితో కనిపెడుతూ వుండాలి. అంతేకాని, ఆవిషయంలో ఇతర పార్టీలు దారితీసే అవకాశం ఇవ్వకూడదు" అని కాంగ్రెస్ కార్యదర్శి ప్రొ॥ అగర్వాల్ పేర్కొన్నారు. కాంగ్రెసు సంఘాలన్నింటికీ ఒక సందేశం పంపుతూ హెచ్చరిక చేశారు.

"కాంగ్రెసు వాదులు గ్రామాలతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలి. కాంగ్రెసుకు నిజమైన బలం రైతాంగంవల్ల నే లభిస్తుంది. రైతులకు పాలనుతో లగిన చే విషయమై తగిన సూచనలు చేసేనిమిత్తం ప్రముఖ కాంగ్రెసు వాదులతోనూ, పార్లమెంటు సభ్యులతోనూ ఒక సలహా సంఘాన్ని కాంగ్రెసు నెలకొల్పబోతున్నది అని ఆయన అందులో తెలియజేశారు.

రాష్ట్ర కాంగ్రెసు సంఘాలు కూడా యిటువంటి సలహా సంఘాలను నియమించుకోవచ్చునని సూచించారు.

పొట్టి శ్రీరాములు జయంతి సభలు

విస్తారకోడేరు

భీమవరం తాలూకా కాంగ్రెసు, గ్రామ కాంగ్రెసుల ఆధ్వర్యాన, శ్రీరాములు గారి జయంతి సందర్భంలో సభ జరుపబడినది. శ్రీ అయ్యగారి సుబ్బారాయుడు గారు అధ్యక్షత వహించారు.

నుట్నూరి వెంకట సోమసుందరం గారు, పొట్టి శ్రీరాములు గారి జీవిత విశేషాలను వివరించి వారి త్యాగమునకు జోహార్లర్పించారు. గాంధీజీ, శ్రీరాముల పవిత్ర ఆశయాలలో ఒకటైన మద్యనిషేధాన్ని ప్రభుత్వం తీసివేయడం కడు శోచనీయమని బడ్జెట్ లోటు భర్తీకి యితరమార్గాలను అన్వేషించాలని శ్రీ సోమసుందరంగారన్నారు. స్వామి సీతారాంగారి ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు కపిల జోగి జగన్నాథరావు, శ్రీ నూదాబత్తుల వీరవెంకటరావు ప్రభృతులు ప్రసంగించినపిమ్మట అతిథి సూర్యనారాయణమూర్తిగారి రామసంకీర్తనతో సభ ముగిసింది. శ్రీ దందు వెంకటాజీ గారు అతిథులకు విందు చేశారు.

ఉరవకొండ

పంచాయతీబోర్డు కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములుగారి చిత్రపటాన్ని బోర్డు అధ్యక్షులు శ్రీ బుక్కిట్ట బసప్పగారు ఆవిష్కరించారు. శ్రీరాములుగారి త్యాగ, పౌరుష్యములను గురించి, వారి జీవిత విశేషాలను గురించి, శ్రీయుతులు బసప్ప, బంగారి చినరామప్ప, హుసేన్ పీరుసాహెబ్, యం. సి. నరసింహులు జి. నెట్టుకల్ప, కరూరు ఎర్రప్ప, గుర్రం చినవెంకన్న ప్రభృతులు ప్రసంగించారు. సాయంకాలం శ్రీ రామకృష్ణ గ్రంథాలయంవద్ద కరూరు ఎర్రప్పగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. వెంకన్న, చినరాములు ప్రభృతులు మాట్లాడారు.

కావలి

స్థానిక వాణిజ్యమండలివారిచే శ్రీ స్వామి శేషాచలం శెట్టిగారి అధ్వర్యమున శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి జరుపబడెను. శ్రీరాములు శెట్టిగారి జీవిత విశేషముల గురించి చక్కా సత్యనారాయణ గుప్తగారు నూనె సుబ్రహ్మణ్యం గోనుగుంట సుబ్రహ్మణ్యంగారు టంగుటూరి శ్రీనివాసులుగారు ఉపన్యసించారు. గ్రామములోని పలుప్రముఖులు సభకు విచ్చేశారు. వందన సమర్పణతో సభ ముగించబడెను.

నందిగామ

నందిగాము తాలూకా కాంగ్రెసు సంఘ యాజమాన్యమున 16 తేదీ ఉదయము నందిగామలో అమరజీవి పొట్టి శ్రీరాములుగారి జయంతి వుత్సవము జరుపబడినది. శ్రీరాములుగారి పటమును బ్యాండు వాయిద్యములతో ఊరేగించారు.

టర్కీకి రష్యా గట్టి హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

త్వం ఈ చర్చలకు దిగిందన్నది మీ దృష్టికి తెస్తున్నాము. టర్కీ ప్రభుత్వంయొక్క ఈ చర్యలు మీ మధ్య ప్రాచ్యాలలోనూ; అగ్నేయాసియాలోనూ పరిస్థితిని ఉపద్రవ భరితం చేస్తుందనీ, దానికి రష్యా భీతితో ప్రత్యక్ష సంబంధం వుంటుందనీ వేరే చెప్పనక్కరలేదు. ఈ విధానం మన ఉభయదేశాల సంబంధాలకు హాని కలిగించక మానదని మీకు తెలియ చేయటం అవసరమని భావిస్తున్నాము. ఈ విధంగా వ్యవహరించటంవల్ల ఈ పరిస్థితివల్ల కలిగే ఫలితపర్యవసానాలకు టర్కీయే బాధ్యత

సమితిలో పీపుల్స్ చైనాకు ప్రవేశం

సూత్రప్రాయంగా కామన్వెల్తు దేశాల అంగీకారం

లాహోర్, మార్చి 19: చైనా పీపుల్స్ రిపబ్లిక్‌కు సమితిలో ప్రవేశమివ్వాలనేదాన్ని కామన్వెల్తు సంబంధాల సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులు ఇవ్వాళ సూత్రప్రాయంగా అంగీకరించారు. సింహళానికి సమితిలో ప్రవేశ మివ్వాలనేదానికి కూడా ఆమోదం తెలిపారు.

ఇవ్వాళిటి సమావేశంలో కాశ్మీర్ విషయమై భారత పాకిస్తాన్ తగాదా, పాకిస్తానుకు అమెరికా సైనిక సహాయం, దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాతి వివక్షతా విధానం కూడా చర్చకు వచ్చాయి. వీటిపై రేపు వివరంగా చర్చ జరుగుతుందట.

ఇవ్వాళిటి చర్చలో భారతదేశ ప్రతినిధి ఒకరు అటమ్ ఆయుధాలను నిషేధించాలన్నారు. ఆ యుధాలను పేర్చి పెట్టుకోవటం యుద్ధానుకూల వాతావరణం కలిగిస్తుందనీ, విజిగీషు మండలాలలో చెరకపోవటం శాంతి సంరక్షణకు దోహదమవుతుందనీ అన్నారు. బ్రిటన్, కెనడా ప్రభృతి పాశ్చాత్య దేశాల ప్రతినిధులు శాంతి సంరక్షణకు ఆయుధాలను చెర్చి పెట్టుకోవటమే మార్గమన్నారు. శాంతి సంరక్షణకు తగిన పరిస్థితి ఉన్నదన్న హామీ వున్నప్పుడే అటం ఆయుధాలను నిషేధించాలన్నారు.

సింహళ ప్రధాని కొమన్వెల్తు దేశాల అంతరంగిక తగాదాలను తీర్చేందుకు ఒక ఏర్పాటు జరగాలన్నారు. పాకిస్తాన్ ప్రధాని కాశ్మీర్ తగాదా పరిష్కారంలోకి కామన్వెల్తు ఇప్పటికంటే చాలా ఎక్కువ పాత్ర వహించాలన్నారు. ఈ విషయమై భారతదేశ వైఖరి తిను దేశీయులకు సబ్బలేదని బ్రిటిష్ ప్రతినిధి అన్నారు. భారతదేశ నైతిక నాయకత్వం విషయమై ఈ తగాదా తీసుకు సందేహం కలగచేస్తోందన్నారు. భారత ప్రతినిధి ప్రత్యుత్తరమిస్తూ ప్రస్తుతం పాక్ ప్రధాని ఈ విషయమై భారతి ప్రధానితో సంప్రతిస్తున్నారనీ, వారు భయులూ సమరస పరిష్కారంకోసం యత్నిస్తున్నారనీ, వారి కృషి ఫలించవచ్చునని అన్నారు.

జాతిభేదాల విషయంలో చాలా ముందు ప్రతినిధులు దక్షిణాఫ్రికా ప్రభుత్వవిధానాన్ని నిరసించారు. ఆ దేశ ప్రతినిధిమాత్రం ఇది తమ ఆంతరంగిక విషయమనీ ఎవరూ చర్చించరాదనీ అన్నారు.

పాకిస్తానుకు అమెరికా సైనిక సహాయం విషయమై భారతప్రతినిధి ఇది సమితి ప్రణాళికలో ఉద్దేశించినట్టి ప్రాంతియ రక్షణ ఏర్పాటనీ, కనుక అది సమితికొక శాంపు పెట్టు అనీ అన్నారు. పాక్ ప్రతినిధి ఈవిషయంలో భారతదేశ ప్రాతిపదికల్యం పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యంతో తుల్యమనీ, కావాలిస్తే భారతదేశంకూడా ఇతర దేశాల నుంచి సహాయం పొందవచ్చునని అన్నారు. మరో భారత ప్రతినిధి పాకిస్తాన్ అభిప్రాయాలను మార్చేందుకు ప్రయత్నించే వాక్కు భారతదేశానికి వున్నదనీ ఆదేశానికి అంతకంటే మరో వుద్దేశం లేదని అన్నారు. ఇంకో భారతప్రతినిధి ఈ సహాయం, పాలుతాగి కాటువేసే తాచుపాము వంటిదన్నారు.

పి. హెచ్.డి డిగ్రీ

వాల్తేరు, మార్చి 19: శ్రీ డి. వి. కె. రంగాచార్యులు ఎం. ఎ. గారికి, ఆంగ్లభాషలో పి. హెచ్.డి. డిగ్రీ యివ్వడానికి ఆంధ్ర విద్యాలయ సిండికేట్ వారు నిశ్చయించారు.

శ్రీ శ్రీ శ్రీరాఘవశెట్టి

కోళాహాస్తి, మార్చి 17: పట్టణ సహకార స్టోర్సు సహకార బ్యాంకుల డైరెక్టరు శ్రీ శింగనమల్లు రాఘవశెట్టి గారు 16 వ తేదీ రాత్రిమరణించారు. వీరు హృద్రోగంచేత కొన్నాళ్లుగ బాధపడుచున్నారు. వీరి మృతిపట్ల సంతాప సూచకంగా సహకార సొసైటీ మూసివేయబడినది.

పన్నుల విధానం

మద్రాసు, మార్చి 18: ఆంధ్ర రెవెన్యూబోర్డువారు ఆంధ్రరాష్ట్రంలో పన్నుల విధానం ఎల్లా ఉండవలసిందీ పరిశీలిస్తున్నారు. రేపు రెవెన్యూబోర్డు సభ్యులు సమావేశమై 20 వ తేదీకి కర్నూలుకు ప్రతిపాదనలు పంపిస్తారు ఆంధ్ర మంత్రివర్గంవారు బాటిని పరిశీలించి ఏప్రిల్ నెలాఖరుకు పన్నుల విచారణ సంఘం వారి ప్రశ్నావళికి సమాధానాలు పంపిస్తారు. మేలో ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధులు పన్నుల విచారణసంఘ ప్రతినిధులతో మాట్లా

సంచార వైద్య దశాలు బాగా పనిచేస్తేవచ్చే సంవత్సరం మరికొన్నిటి ఏర్పాటు

—మంత్రి సంజీవయ్యగారి హామీ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, మార్చి 20: "యాస్" అనే వ్యాధిని కంట్రోలు చెయ్యడానికి ఒక ప్రణాళిక తయారుచేయబడింది. కేంద్ర ప్రభుత్వంకూడా ఈ ప్రణాళికకు కొంత సహాయపడుతున్నది. శ్రీకాకుళం జిల్లా ప్రజల సౌకర్యార్థం ఈ ప్రణాళిక వీలయినంత త్వరలో అమలు జరపబడుతుంది. కుష్ఠువ్యాధి నివారణదళంవారు ఆ వ్యాధికి సంబంధించిన పరిశీలనలు జరిపి దానికి సంబంధించిన వివరాలు సేకరిస్తారు." అని ఈ వేళ ఉదయం శాసనసభలో ఆరోగ్యశాఖమంత్రి సంజీవయ్యగారు ప్రకటించారు. సభకు స్పీకరు వలపాటి పంకట్రామయ్య గారు అధ్యక్షత వహించారు.

వైద్యశాఖ డిమాండుమీద జరిగిన చర్చకు సమాధానంచెబుతూ మంత్రి సంజీవయ్యగారు పైవిధంగా అన్నారు. మంత్రి సమాధానం చెప్పిన తరువాతి శాసనసభ్యులు నోటితో ఆమోదం తెలిపే పద్ధతిలో ఎమ్. వీరభద్రం గారు ప్రతిపాదించిన కోతితీర్మానం మీద వోటింగ్ జరగ్గా అది వీగిపోయినట్లు ప్రకటించబడింది. వైద్యశాఖకు ఒకకోటి ఒకలక్ష 46 వేల ఒకవంద రూపాయల ఖర్చుకు సంబంధించిన డిమాండును అసెంబ్లీ ఆమోదించింది.

చర్చలో సభ్యులు అనేక సూచనలు చేశారనీ, ప్రభుత్వం వీటన్నింటినీ ఆమోదించి ఒకవేదాదిలో అమలు జరపాలంటే ముప్పయి యూనిట్ కోట్ల రూపాయలు ప్రభుత్వానికి కావాలనీ మంత్రి సంజీవయ్యగారు తమ జవాబులో అన్నారు. చికిత్సాసౌకర్యాలు కలిపించే విషయంలో ప్రభుత్వం ఆశాజనకమైన కృషి చేస్తున్నది. అయితే డబ్బుదే పెద్దయబ్బందిగా ఉన్నదని మంత్రి వివరించారు. వైద్యశాఖ ప్రభుత్వశాఖలలోకల్లా అవినీతి ప్రబలిన అధ్వాన్నపుశాఖ అని వీరభద్రం గారు నిన్న చేసిన విమర్శ సంగతి ప్రస్తావిస్తూ ప్రభుత్వశాఖలన్నీ ఇలాగే ఉన్నవా లేక ఒక్క వైద్యశాఖ మాత్రమే ఈవిధంగా ఉన్నదా అని మంత్రి ప్రశ్నించారు.

వైద్యశాఖోద్యోగుల మీద వచ్చే ఫిర్యాదులను ప్రభుత్వం దర్యాప్తు చేయించడంలేదనే విమర్శ గురించి మాట్లాడుతూ ప్రభుత్వానికి వచ్చిన ఫిర్యాదులలో ఎక్కువభాగం ఆకాశరామన్న ఫిర్యాదులని మంత్రి సంజీవయ్యగారన్నారు. సంతకాలున్న దరఖాస్తులు కొన్నివచ్చినా ఆపేర్లు కల్పితాలు, అలాకాకపోతే అంతకుముందు ఫిర్యాదులు చేసినవారే ఉద్యోగులమీద పాత భూతివల్ల ఆ ఫిర్యాదులను ఉపసంహరించుకున్నారు. ఉద్యోగులమీద చేయబడిన ఫిర్యాదులను రుజువు చెయ్యడానికి ఉపయోగపడే నిదర్శనాలు ప్రజలు తెలియచెయ్యకపోయిన సంఘటనలు నాకు స్వయంగా తెలుసు. కనుక ఫిర్యాదుల విషయంలో ప్రభుత్వం తగినచర్యలు తీసుకునే వీలులేకపోయింది. విశాఖపట్టణం పిచ్చిఆస్పత్రి విషయంలో ప్రభుత్వం ఏమిచర్య తీసుకుని యున్నది వీరభద్రం గారికి తెలుసు. ఎవరిమీద ఏమి ఫిర్యాదు చేయబడినా ఆ ఫిర్యాదుసహేతుకమైనదేనా ఆ విషయం ప్రభుత్వం మందుగా పరిశీలించాలి. అతిరువాతి చర్య తీసుకోవచ్చు. స్పష్టమైనఆరోపణచేయబడేవా, సహేతుకమైన ఫిర్యాదు వచ్చినా ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుంటుంది. ఇక ప్రమాదపు విషయం. ఈ సభలో పరిశీలనకు తీసుకురాదగినవిషయం కాదది. వైద్యశాఖలో కొంతిమంది అదనంగాఉన్న వుద్యోగుల జాబితా ఒకటి తయారుచేయబడింది. ఆ జాబితాలోని వారికంటే తక్కువ ఉద్యోగులెవరయినా జిల్లా వైద్యశాఖాధికారులుగా నియమించబడితే ఆ జాబితాలోని ఉద్యోగులు సూపరిం టెండెంట్లుగా నియమించబడతారు. ఒక ప్రత్యేక అధికారి విషయంలోమాత్రం ఆయన ఎల్. ఎహెచ్. పి. డాక్టరుకావడంవల్ల ఆయనకంటే ఎక్కువ శక్తి సామర్థ్యాలు ఆయనకింద పనిచేయవలసి రావడంవల్ల ఆయనను ప్రమోట్ చెయ్యలేదు. సివిల్ సర్జన జాబితాతయారయింది. వారిని ఎక్కడ నియమించవలసినదీ ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు. "సెలెక్ట్" ఉద్యోగాల విషయంలో శక్తిసామర్థ్యాలు మాత్రమే ప్రధానంగా పరిగణించబడుతవి. ఆస్పత్రులలో పనిచేసే తక్కువ వేతనాల ఉద్యోగుల సంఘంవారి నితిగతులను గురించి ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకుంటే అవిషయం పరిశీలించుతాము. ఏలూరు ఆస్పత్రి పరిస్థితులు పరిశీలించవలసిందిగా మెడికల్ సర్వీసెస్ డైరెక్టరును కోరతాము. రాష్ట్రంలోని ఆస్పత్రులన్నింటినీ చూచి వాటిని అభివృద్ధి చేయించడానికి ప్రయత్నిస్తానని మంత్రి అన్నారు. 'యాస్' వ్యాధిని కంట్రోలుచెయ్యడానికి ఒక ప్రణాళిక తయారు చేయబడింది. కేంద్రప్రభుత్వం దానికి కొంతిసహాయం ఇస్తున్నది. శ్రీకాకుళం జిల్లా ప్రజల ఉపయోగార్థం ఈ ప్రణాళిక వీలయినంత త్వరలో అమలుజరపబడుతుంది. అది ప్రజారోగ్య శాఖ అధీనంలోని ప్రణాళిక దేశీయ వైద్యవిధానాలనుగురించి మాట్లాడుతూ యూనానీ, ఆయుర్వేదం, హోమియోపతి వైద్యవిధానాల అభివృద్ధి ప్రణాళికలు తయారుచెయ్యడానికి ఒక్కొక్కదానికి ప్రభుత్వం ఇదివరకే ఆయిదు వేల రూపాయల విరాళం ప్రకటించింది. అందుకు సంఘాలు నియమించబడినవి బందరు ఆస్పత్రిని ప్రారంభించే విషయం గురించి మంత్రి ఇలాఅన్నారు.

"ఆ ఆస్పత్రిలో శస్త్ర చికిత్సా విభాగాన్నీ, ప్రకృతి చికిత్సా విభాగాన్నీ ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. విజయవాడలో ఆస్పత్రి ప్రారంభించడానికి కావలసిన మూడు లక్షల రూపాయలకుగాను 70 వేల రూపాయల విరాళం సేకరించబడినట్లు తెలిసింది. ఆ స్పత్రిని ప్రారంభించితే మిగతా విరాళం వసూలవుతుందని అంటున్నారు. ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి తగు చర్య తీసుకొంటుంది"

ప్రజలు ఇచ్చే విరాళాలతో ఆస్పత్రులను ప్రారంభించే విషయం గురించి మాట్లాడుతూ ఆరోగ్యశాఖమంత్రి ఇలా అన్నారు:

"ప్రజలు సేకరించే విరాళాలలో మూడవవంతు మొత్తాన్ని భవనాల నిర్మాణానికి మిగతా మొత్తాన్ని ఏటేట అయ్యే ఖర్చులకు ప్రత్యేకించాలని అవిభక్త మద్రాసు రాష్ట్రంలో ఒక నిబంధన ఉన్నది. ఈ నిబంధనను సడలించి మొదటి మూడు వాలుగు సంవత్సరాలకూ అయ్యే ఖర్చు ప్రత్యేకించితే చాలన్న నిబంధనను అమలు జరిపే విషయం ఆంధ్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నది. రోగులను ఆస్పత్రులలో చేర్చుకునే సందర్భంలో డాక్టరు రుసుం వసూలు చేస్తున్న సంఘటన ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం అటువంటి డాక్టరును తొలగించి గౌరవ హోదాలో వేరే డాక్టరును నియమించుతుంది.

"ప్యాపలిలో క్షయ చికిత్సాలయం నెలకొల్పడానికి కొంతి కాలంకిందట కర్నూలు జిల్లాబోర్డువారు ఒక లక్షరూపాయలవిరాళంఇచ్చారు. తుపాను బాధితుల సహాయనిధినుంచి మరో లక్షరూపాయల విరాళం ఇస్తామన్నారు. మరో లక్షరూపాయల విరాళం ఇస్తామని ఆ ప్రాంతంలోని ప్రజలుకూడా వాగ్దానంచేశారు; అయితే అక్కడ ఆ ఆస్పత్రి నెలకొల్పడానికి పన్నెండు లక్షలరూపాయలు కావలసివచ్చినది. అవిషయాన్ని ప్రభుత్వం పలశీలించుతుంది. వ్యాపలిలో క్షయచికిత్సాలయం నెలకొల్పితే పెమకొండ ప్రజలకుకూడా అది ఉపయోగపడుతుంది, గ్రామాలలో జనమును పారవేసే పద్ధతి నివారణకు తగుచర్యలు తీసుకొనవలసిందిగా ఆరోగ్యశాఖవారికి సూచిస్తాము. పరిమితికంటుబు విధానానికి సంబంధించిన మంచి చెడులను కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

"విభజన కారణంగా సెరమ్; వాక్సిన్లూ తియారు చేయబడడానికి గిండీలోని రేడియోలజీ ఇన్స్టిటూట్ వంటిది మనకు లేదు. ఇటువంటి కేంద్రాన్ని నెలకొల్పే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. గ్రామీణ చికిత్సా కేంద్రాలు నెలకొల్పే విషయంలో ప్రభుత్వానికి అభ్యంతరాలేమీ లేవు. గ్రామాలకు వెళ్ళడానికి ఇష్టపడే డాక్టర్లు లభించడమే సమస్య. రాజకోటలో ఇటీవల జరిగిన ఆరోగ్యశాఖ మంత్రుల సదస్సు సమావేశంలో ఈ విషయం పరిశీలింప బడింది. దీనికి సంబంధించిన ఒక ప్రణాళిక ప్రభుత్వ పరిశీలనల్లో ఉన్నది. ఇప్పుడు ఏర్పాటు చేయబడ్డ మన్న రెండు సంచార వైద్యదళాలూ సంతృప్తికరంగా పని చేసే వచ్చేయేడు మరో ఆరు సంచార వైద్య గళాలను నియమిస్తాము. కీళ్ళుల. రోగుల వివరాల సేకరణకు ఒక దళాన్ని నియమిస్తాము."

ఈ డిమాండును సభ ఆమోదించిన తరువాత మధ్యాహ్నం రెండున్నర గంటల వరకూ సభ వాయిదా పడ్డది.

వైద్యశాఖ డిమాండుపై అసెంబ్లీలో నిన్నటి చర్చ

కర్నూలు, మార్చి 19: గ్రామాలలో వైద్య సౌకర్యాలు ఎక్కువ చెయ్యాలనీ, వైద్య విద్యలో స్వల్పకాల శిక్షణాతరగతులు ఏర్పాటు చెయ్యాలనీ ఈ వేళ ఆంధ్ర శాఖకు 1 కోటి 1 లక్ష 46 వేల వందరూపాయల ఖర్చు మంజూరు చెయ్యాలనే డిమాండుమీద జరిగిన చర్చ సందర్భంలో పలువురు శాసన సభ్యులు ప్రభుత్వానికి సూచించారు. (ఈ డిమాండును అసెంబ్లీలో ప్రతిపాదించుతూ మంత్రి సంజీవయ్యగారు చేసిన ప్రసంగం ఈ నెల 20 వ తేదీ ఆంధ్ర పత్రికలో ప్రకటించాము. మిగతా వివరాలు నేడు పొందు పరుస్తున్నాము-సం.)

ఎమ్. వీరభద్రం (గాజులపల్లి) బాతి లక్ష్మీనరసు (కొంపాతిపట్నం) గారు ప్రసంగిస్తూ గ్రామాలలో వైద్య సౌకర్యాలను ప్రభుత్వం తగినంత డబ్బు ఖర్చు చెయ్యడం లేదన్నారు. గ్రామాలలో ఆస్పత్రులు నెలకొల్పే విషయంలోగాని, గ్రామాలలోని ఆస్పత్రులలో డాక్టర్లను నియమించే విషయంలోగాని ప్రభుత్వం ఏమీ చెయ్యడం లేదని ఆయన విమర్శించారు. గ్రామాలలో పని చెయ్యడానికి డాక్టర్లు రావడం లేదు. ఈ లోపం పరిష్కారానికాగాను వైద్య విద్యార్థులు శిక్షణ పూర్తి అయి డిగ్రీలు తీసుకునే ముందు కనీసం రెండేండ్లు గ్రామాలలో విధిగా పని చెయ్యాలనే నిబంధనను అమలు జరపమని లక్ష్మణదాసుగారు ప్రభుత్వానికి సూచించారు. ఏజెన్సీ ప్రాంతాలలో వైద్య చికిత్సా సౌకర్యాలు ఎక్కువ చేసి, మగవారిని పెళ్ళులుగా నియమించేపద్ధతిని రద్దుచెయ్యాలని కూడా ఆయన ప్రభుత్వానికి సూచించారు. పాతపట్నం, హిర మండలములలో ఆస్పత్రులు నెలకొల్పమని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

కె. వి. రామేశం (స్వ-చోడవరం) గారు మాట్లాడుతూ వైద్యంలో ఎల్. ఎమ్. పి. కోర్సును తీసివేయడంవల్ల గ్రామాలలో పని చెయ్యడానికి వైద్యులు దొరకడం లేదన్నారు. వైద్యంలో స్వల్పకాల శిక్షణా తరగతులను ఏర్పాటుచేస్తే తగినంతమంది డాక్టర్లు ఇందుకు లభించుతారనీ, తాలూకా ప్రధాన కేంద్రాలలోని ఆస్పత్రులను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలనీ, ప్రధాన కేంద్రాలలోని ఆస్పత్రులలో ప్రకృతి చికిత్సాశాఖలను ఏర్పాటు చెయ్యాలనీ, వైద్యవిద్యార్థులకు ఆ ఆస్పత్రులలో శిక్షణా సౌకర్యాలు ఏర్పాటు చేయ్యాలనికూడా రామేశం గారు సూచించారు.

కె. వి. వేమారెడ్డి (కొండపి) గారు మాట్లాడుతూ గ్రామాలలో వైద్యసౌకర్యాల పరిస్థితి చాలా అసంతృప్తికరంగా ఉన్నదన్నారు. గ్రామాలలో పనిచెయ్యాలనే సంకల్పం డాక్టర్లకు ఉన్నప్పటికీ గ్రామాలలోని ఆస్పత్రులలో పనిచేసే డాక్టర్ల వేతనాలు చాలా తక్కువగా ఉండడంవల్ల డాక్టర్లు గ్రామాలకు వెళ్ళడంలేదు. కనుక వారి వేతనాలను ఎక్కువ చేసి తాలూకా, జిల్లా ప్రధాన కేంద్రాలలోని ఆస్పత్రులకు పుష్కలంగా సప్లయి చేయించి, అడరోగులు ఎక్కువగావుండే ఆస్పత్రులకు అడ డాక్టరును నియమించి కనీసం ఫిర్కాకు ఒకటైనా ప్రకృతి చికిత్సా కేంద్రం ఏర్పాటు చేయించమనిఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

పరిమితి కుటుంబం విధానాన్ని ప్రోత్సహించాలన్నారు.

ఎమ్. కూనిరెడ్డి (క్రమ్యూ-చింతలపూడి) గారు ప్రసంగిస్తూ గ్రామాలన్నింటిలో కనీస వైద్యసౌకర్యాలు ఏర్పాటుచేయడానికి గాను గ్రామాలన్నింటిలో ఔషధాలయాలు ఏర్పాటుచెయ్యాలని సూచించారు.

మదనపల్లిలో మరో వైద్యకళాశాలను నెలకొల్పాలనీ, ఎల్. వి. ఎమ్. కోర్సులను వెంటనే ప్రారంభించాలనీ, ఆస్పత్రులను ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలనీ, గ్రామ ఔషధాలయాలకు సబ్సిడీలను ఎక్కువ చెయ్యాలనీ ఆర్. బి. సుదర్శనవర్మ (కొంకౌర్వేటినగరం) గారు సూచించారు.

వ్యాధినిరోధక పద్ధతులను అభివృద్ధి చెయ్యాలనీ, దేశీయ వైద్య విధానాలనుకూడా ప్రభుత్వప్రోత్సహించాలనీ, ఆస్పత్రులలో రోగులను చెర్చుకునే విషయంలో ప్రమాదస్థితిలో వున్న పేదవారికి ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలనీ కె. వి. రామయ్య చౌదరి (స్వ - ఉదయగిరి) గారు ప్రభుత్వానికి సూచించారు.

జి. అంజనేయులు (క్రమ్యూ-బందరు) గారు మాట్లాడుతూ బందరు ఆస్పత్రిలోని డ

ఆహారధాన్యాల కొనుగోలు

మద్రాసు ఆహారమంత్రి వివరణ

మద్రాసు, మార్చి 18: 1952-ఏప్రిల్ 1 వ తేదీనుంచి 1953 మార్చి 31 వరకు మద్రాసు రాష్ట్రంలో ఈ రాష్ట్రంగా ఆహారధాన్యాలు కొని అమ్మిన మద్రాసు ప్రభుత్వ ఆహారశాఖా మంత్రి సి. సుబ్రహ్మణ్యం గారు శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కొన్న ఆహారధాన్యాలు బియ్యం 94,818 మణుగులు, ధాన్యం 9,88,870 మ., గోధుమ, గోధుమ పిండి 15,30,998, మ. జొన్నలు 1,48,007, మణుగులు. అమ్మిన ఆహారధాన్యాలు బియ్యం 93,98,686, ధాన్యం 11,27,819, మ. గోధుమ, గోధుమ ద్రవ్యాలు 20,94,952 మ. జొన్నలు 47,70,581 మణుగులు. వ్యాపారంలో నష్టంరాలేదనీ, మొత్తం మీద లాభమే కలిగిందనీ మంత్రి చెప్పారు. మంత్రులకు వారి కుటుంబాలకు శాశ్వతి ప్రభుత్వ సౌకర్యాలకే సౌకర్యాలే అనుప్రత్యులలో ఇవ్వబడునని, కాని వారి భోజనపు ఖర్చు వారినుంచి వసూలు చేయబడునని ఆరోగ్యమంత్రి ఎ. బి. పెట్టిగారు మద్రాసు శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. గోవధ నిషేధించడానికి వచ్చిన ప్రతిపాదనలు అన్నవి ఇదివిధంగా చూపుటానికి వీలు లేదనీ, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచి శ్రద్ధతీసుకోగలరని ప్రతిపక్షనాయకులు కొన్ని వైద్య సౌకర్యాలు కల్పించేటట్లు చేస్తున్నామని మంత్రిగారు ఆ సంబంధ ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

భారతదేశం సాధించిన అభివృద్ధి

మాంట్‌బాటెన్‌పతి ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 19: "గత కొలది సంవత్సరాలలో భారతదేశము పొందిన 'అద్భుతాభివృద్ధి' నాకు గర్వకారణమవుతున్నది. అన్ని రంగాలలోనూ భారతప్రజల పురోగమనము కొనసాగుతున్నదని' అని మాంట్‌బాటెన్‌పతి ఈవేళ యిక్కడ ఉద్ఘాటించారు. రెడ్ క్రాస్ సంఘము, సెయింట్ జాన్స్ అంబ్యులెన్సు అథారిటీ ఆఫ్ ఇండియా వార్షికోత్సవం చేసినవిందులో మాంట్‌బాటన్‌పతి మాట్లాడుతూ అన్నది: "అభివృద్ధి జరుగుతున్నదని నేను యెంతమాత్రమూ అశక్తమనిమన్యులు కాదు. భారతప్రజల హృదయపు లోతుల్లో వ్యక్తిగత సర్వకాలాలు ప్రతిస్పందనను అర్థం చేసుకున్నవి. ఇటీవలి కాలంలో ఇక్కడ జరిగిన పరిణామాలు నాకు గర్వకారణమవుతున్నవి. భారతదేశపు విద్య, సాంఘిక సంక్షేమ సమస్యలు భారతదేశపు కార్మికులు మొదలైన వి/ గతి సంవత్సరాలలో భారతదేశం సాధించిన మహాకార్యాలు ప్రపంచపు అపూర్వమైనవి అనుపమానములు.

భారతదేశానికి వచ్చినప్పుడల్లా ఆనందము, ఉత్సాహము కలుగుతుంది. భారతప్రజల హృదయపు లోతుల్లో వ్యక్తిగత సర్వకాలాలు ప్రతిస్పందనను అర్థం చేసుకున్నవి. ఇటీవలి కాలంలో ఇక్కడ జరిగిన పరిణామాలు నాకు గర్వకారణమవుతున్నవి. అన్ని రంగాలలోనూ ప్రజల పురోగమనము కొనసాగుతున్నదని' అన్నారు.

రెడ్ క్రాస్ సంఘపు అధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ మాట్లాడుతూ మాంట్‌బాటన్‌కు స్వాగతం పలుకుతూ ఇలా అన్నది: ప్రతి సంవత్సరము భారతదేశానికి మీ ఆగమనము, భారతదేశ వ్యవహారాలలో మీ శ్రద్ధాసక్తులు మాకు అపరిమిత స్వాంతనకరంగా వున్నాయి. భారతీయుల దృష్టికి అనుగుణంగా కొరియాలో కర్తవ్యమును గౌరవప్రతిష్ఠలతో నిర్వహించిన భారత రెడ్ క్రాస్ సంఘపు సంబంధం వుండడం మాకు మరింత మదాయక మవుతున్నది. ఈ సమావేశపరిధిలో విద్యాశాఖ కార్యదర్శి శ్రీ హుమయూన్ కబీర్, కొంతమంది విదేశీయ రాయబారులు, చాలామంది భారతప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆగాపురంలో కత్తిపోటు దురంతం

మోటారు యూనియన్ అధ్యక్షునిపై దౌర్జన్యం

నిడదవోలు, మార్చి 19: సంస్థాన మోటారు యూనియన్ అధ్యక్షుడు బక్కవారు సింగుగారు ఇవాళ ఉదయం ఆగాపురంలో కత్తిపోట్లకు గురియైనాడు. పోటు పొడిచిన అబ్దుల్ అజీజును పోలీసులు అరెస్టుచేశారు.

తమను కొంపలనుంచి తరుమగోడుతున్నారని ఆగాపురంలోని నడిపెడ జనం నుంచి వచ్చిన ఫిర్యాదును పురస్కరించుకొని సింగుగారు అక్కడికి వెళ్ళారు. అలీ జుగారిని నడిపెల నుంచి తరుమగోడుతుండేవాడనీ, సింగుగారు అతితో మాట్లాడుతూ వాడించవద్దని అజీజు మీదపై కలుగజేసుకొని, రెండుమార్లు పోట్లు పొడిచాడని తెలిసింది.

గోవాడలో పశుప్రదర్శనం

1400 రూ. ల కిమ్మతుగల బహుమతుల ప్రదానం

నెరుకుపల్లి, మార్చి 7: ఏటామాదిరి యీయేడుకూడా శివరాత్రి నాడు గోవాడ బాలకోటేశ్వరస్వామి ఉత్సవాల సందర్భంలో, పశుప్రదర్శన జరుపబడింది ఇప్పటికి ప్రదర్శన 20 యేండ్లుగా జరుపబడుతున్నది. ఈ సంవత్సరం ఎద్దు, ఆవులు, గేదెలు, దూడలు వగైరాలేగాక 60 రకాల కోడిపెట్టలు, పుంజులు, గొర్రెలు ప్రదర్శనములో పాల్గొన్నవి. మొత్తం 1400 రూ. ల కిమ్మతుగల పండ్ల బహుమానములు పంచిపెట్టబడినవి. ప్రథమ బహుమానములు పొందినవారు. ఆవులలో ప్రథమబహుమతి శ్రీ ధూళిపాళ్ళ రామకోటేశ్వరరావు గారికి పెయ్యలలో ప్రథమబహుమతి శ్రీ మందు సరసింహంగారికి.

కోడెలలో ప్రథమ బహుమతులు: శ్రీ పెద్ది సరసరాజు; శ్రీ తుమ్మల సూరయ్య, శ్రీ నార్ల కృష్ణయ్య, శ్రీ దంటురాజు, శ్రీ గోపాలరెడ్డిగారలకు.

బర్రెలలో ప్రథమబహుమతి: శ్రీ పాలడుగు కుచేలరావుగారికి.

గొర్రెలలో ప్రథమబహుమతి: శ్రీ నాగళ్ళ గోపాలరావుగారికి.

ఎడ్లలో ప్రథమ బహుమతి: శ్రీ నాగళ్ళ వీరయ్య, మంతెన వెంకట్రాజుగారికి. వీరి రెండుఎడ్లు ఒకే మాదిరిగా ఉన్నందున రెంటికి సమంగా యోచించి బహుమతి ఇచ్చారు. 2 వ బహుమతి శ్రీ వజ్రాలశిరాములు గారికి. 3 వ బహుమతి: పొములపాటి భుజంగయ్య. జతిమీద ప్రథమ బహుమతి: శ్రీ రెడ్డి బత్తుల కోటిరెడ్డిగారికి యివ్వబడెనవి. కృత్రిమపద్ధతిన ఆవుకు గర్భోత్పత్తి గావించుటకు అంగీకరించినందుకు మునిపల్లెవాస్తవ్యులకి రైతాంగము తిరవున బహుమతిపంపారు.

కొళ్ళలో ప్రథమబహుమతి: శ్రీ పొన్నపల్లి ఉమామహేశ్వరరావు, ఆలపాటి ఆదిజారాయణ, మంతెన వెంకట్రాజు, పావులూరి గోపాలకృష్ణయ్యగారలకు.

ఇంతిగొప్పగా యిదివరకెన్నడూ బహుమతులు పంచిపెట్టలేదు. స్వ వి

భద్రాచలం ఏజెన్సీ పశుప్రదర్శనం

మేలిజాతి పశువులకు బహుమతులు పంపకం

వెంకటాపురం, మార్చి 15: భద్రాచలం ఏజెన్సీ వాలద పశుప్రదర్శనము యిటీవల నూగూరుతాలూకా వెంకటాపురం గ్రామమున తాలూకాఫీసు ఆవరణలో అతివైభవముగా జరుపబడెను. ప్రదర్శనమునకు శ్రీ ఏజెన్సీ స్పెషలు డిస్ట్రిక్టు వెటర్నరీ ఆఫీసరు జనాబ్ డా॥ అబ్దుల్ ఖాదరు సాహెబు బహదూరు వారిచే ప్రారంభోత్సవం జరుపబడెను. ఆపాయింటెంబిరంగసభి భద్రాచలం స్పెషలు అసిస్టెంటు ఏజెంటు శ్రీ డి. యన్. మండపాకగారి అధ్యక్షతన జరుపబడి. వారిచే బహుమతులు పంచిపెటబడినవి. సభికు అన్నిప్రాంతముల రయితులు, పురప్రముఖులు, అధికారి, అనధికార్లు సుమారు 500 మంది హాజరైనారు. ప్రముఖులచే పశువైద్యము, పశుపోషణ మొదలగు సమస్యలమీద ఉపన్యాసములు యివ్వబడెను. కార్యదర్శి శ్రీ పాటంకోటి సత్యనారాయణగారి నివేదికానంతరము అర్థసెజరు శ్రీ ఎ. మహాదేవరెడ్డి (స్థానిక వెటర్నరీ డాక్టరు)గారి వందన సమర్పణముతో సభి జయప్రదముగా ముగించబడెను.

ప్రదర్శనమునకు అన్నిబాపతులు కల్పి మొత్తం 420 పశువులున్నూ, 120 కొట్లున్నూ వచ్చినవి. పశువులలో 28 పెద్ద ఎడ్లజతులున్నూ, 288 చిన్న ఎడ్లకలవు. ఇంతి ఎక్కువ మొత్తముగా, ఎడ్లజతుల ప్రదర్శింపబడుట చాలా అపూర్వము. మేలరకపు పశువులకు కొట్లకు కల్పి మొత్తముమీద రు. 1002/- లు కిమ్మతుచేయు 82 బహుమతులు యివ్వబడెను.

ప్రదర్శనమునకు ప్రభుత్వమువారి పల్లరు 460/- లున్నూ, రయితులపల్లరు 961/- లున్నూ, పరిశీరు 1861/- లు వారి శ్రమలు వసూలుకొబడినవి. శ్రీ రాజా రాఘవరాజు యర్రంరాజు జమీందారుగారు ప్రదర్శనకు వచ్చిన యజమానులకు మిగతావారికి భోజనపు సదుపాయము చేశారు.

మేకగర్భంలో మానవ శిశువు

ప్రకృతి వైచిత్ర్యం

కటక్, మార్చి 19: ఈ వేళ యిక్కడ వధ్యశాలలో వధించబడిన మేక గర్భమునుండి మానవ శిశువును పోలివున్న ఒక శిశువు అవయవములను పోలివున్నవి. చేతులు, కాళ్ళు, మేక అవయవములను పోలివున్నవి. వీటికి గిట్టలున్నవి. ఈ ప్రకృతి వైచిత్రిని చూడడానికి వేలాది ప్రజలు గుంపులు గుంపులుగా వస్తున్నారు.

కడప కర్నూలు కాల్వ కమ్యూనిటీ ప్రాజెక్టు సభ

గ్రామీణులను ఉద్యోగులు అర్థంచేసుకోవాలని వీరబ్రహ్మంగారి విజ్ఞప్తి

కృష్ణంపల్లి, మార్చి 20: "కమ్యూనిటీప్రాజెక్టు ప్రణాళిక యెంతటి ఉత్కృష్టమైనదే అయినప్పటికీ, అది సక్రమంగా అమలుజరిగి సత్ఫలితాలు సమకూరడమన్నది ఉద్యోగులమీద ఆధారపడిఉన్నది. గ్రామీణ జీవితము గురించి తెలిసి, గ్రామసమస్యలను సరిగా అర్థంచేసుకొని శక్తికలవారే గ్రామాభ్యుదయ కార్యక్రమాలను అమలుజరుపుటకు తగినవారు" అని ఆనందాశ్రమ నిర్వాహకులు శ్రీ వి. వీరబ్రహ్మంగారు నేడిక్కడ జరిగిన, కర్నూలు కడపకాల్వప్రాజెక్టు మహాసభకు అధ్యక్షతవహించిన తమ ఉపన్యాసంలో పేర్కొన్నారు.

వారు తమఉపన్యాసంలో యింకా యిలా చెప్పారు: ఆంధ్రరాష్ట్రంలో కమ్యూనిటీ ప్రాజెక్టుక్రింద రెండు ప్రాంతాలు నిర్ణయింపబడినవి. అవి కడప కర్నూలు కాల్వ ప్రాంతం రెండవది తుర్పుగోదావరిజిల్లా పెద్దాపురం ప్రాంతం. ఇవిగాక యీసంవత్సరం ఆంధ్రరాష్ట్రములో యీ ప్రణాళిక క్రింద మరోరెండు ప్రాంతాలు గూడా చేర్చబడునని తెలుస్తున్నది."

"కడపకర్నూలు జిల్లాలో కె. సి. కాలువనీరు పారుదలఅగు 223 గ్రామాలు యీ ప్రణాళిక క్రింద చేర్చబడినవి. వాటిమొత్తం జనాభా 924981 విస్తీర్ణం 1022 ఇందులో చేర్చబడినవి. కడప, ప్రొద్దుటూరు జమ్మలమడుగు, కమలాపురం తాలూకాలు, కర్నూలు జిల్లాలోని శిరివెళ్ళ, నంద్యాల, నందికొట్కూరు కోయిలకుంట్ల తాలూకాలు.

ఈ ప్రాంతంలో 1-10-52 నుండి 31-12-53 వరకు వ్యవసాయం పశుపోషణకు 2796-1-0, మంచినీటి బావులకు 11297 విద్యుతు 630, 14 గ్రామాలలో రోడ్లనిర్మాణం 27792 మొత్తం 42515/-లు ఖర్చు చేయబడినవి. ఈ ప్రణాళిక క్రింద సాధించవలసిన నీటిపారుదల సౌకర్యములు విద్య, వైద్యసదుపాయం, కుటీర పరిశ్రమల అభివృద్ధి వీటి విషయమై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. ఇందుకు అధికార్లలో సేవాదీక్షతఅవసరం. గ్రామస్థులుగూడా తమితమ అవసరాలను, అధికార్లకు తెలిపి వారితో సహకరించి పని చేయాలి.

ఈ ప్రణాళిక అమలు జరగడం ప్రారంభమై అప్పుడే 17 మాసములు గడచినది. ఈ ప్రణాళిక అమలు పరచుటలో, గ్రామాభ్యుదయ ప్రణాళిక వల్ల కల్గిన అనుభవాలను, దాని మూలసూత్రములను పాటించి యున్నచో మరింత ఉత్సాహజనకమైన ఫలితాలు సమకూరి ఉండేవి. గ్రామజీవితాన్ని, గ్రామస్థుల సమస్యలను అర్థం చేసుకొనే శక్తిగల ఉద్యోగులు అవసరం. కార్యనిర్వహణకు గల సామాన్య జ్ఞానముతో సేవాదృక్పథంగలవారిచే గ్రామాభ్యుదయ ప్రణాళికలందు నియమించవలెను. కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రణాళికలో మూలాధార మనదగిన బేసిక్ విద్య ఎస్. ఎస్. ఎల్. సి. వరకూ చదివియుండవలెనను నిబంధన సమర్థనీయంగాదు. తెలుగుభాషాపరిజ్ఞానము చక్కగానున్న గ్రామ సేవకులు ఆ కార్యక్రమం నిర్వహించగలుగుతారు.

బి. సి. కాల్వప్రాంతం అభివృద్ధికి వెంటనే చర్యలు తీసుకొని వ్యవసాయ నీటిపారుదల సౌకర్యములో రైతులకు ఆయిల్ ఇంజనులు అవ్వగా కంతుల పద్ధతి పైనను, బంజర్లు పాడుకు వలయు సౌకర్యములను శీఘ్రగతిలో వివిధవృత్తులవారికి ప్రత్యేక శిక్షణను కల్పించవలెను. గ్రామములలో ఆధునిక పద్ధతిలో గృహముల నిర్మాణ ప్రాథమిక విద్యకును, వయోజన విద్యా గ్రంథాలయాలకు తగు ప్రోత్సాహము కల్గించవలెను" అని అధ్యక్షులు సూచించారు.

కందికల్ బొగడలో ముదిరాజ సభ

హైదరాబాదు, మార్చి 16: ఆర్. శేషయ్యలు ముదిరాజు బి. ఏ, బి. టి. గారి అధ్యక్షతను కందికల్ బొగడలో ఒక బహిరంగసభి జరిగింది.

ప్రధాన కార్యదర్శి కె. నారాయణరావుగారు ఉపన్యసిస్తూ, దేశంలో ముదిరాజ జనులు అన్నిరంగాలలోను వెనుకబడి యున్నందున ఈ జాతిని వెనుకబడినజాతుల శ్రేణిలో గుర్తించునందుకు భారతి, రాష్ట్రప్రభుత్వాలకు ధన్యవాదాలు అర్పించాలనీ, అన్నిరంగాలలోనూ వెనుకబడిన మనం సంఘటితమై పురోభివృద్ధికి పాటుపడవలసి వుందనీ చెప్పారు.

ముదిరాజ జాతిలో ఉన్న చెడు విషయాలను తొలగించి నిస్వార్థంగా సేవచేసి, సంఘోద్ధరణచేసూ, ఆంధ్రజనోదరణ కార్యానికి తోడ్పడాలని అధ్యక్షులు ఉద్బోధించారు.

తర్వాత జి. ఉమ్మయ్యగారు అధ్యక్షులుగానూ, సి. ధములుగారు కార్యదర్శిగానూ నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

లారీ బోల్తా: ఒకరి మరణం

విజయవాడ, మార్చి 17: నిన్న సాయంత్రం విజయవాడ కొత్తబస్టాండు దగ్గిర ఒక లారీ క్రింద పడి విజయవాడ మున్సిపాలిటీలో ఓవర్సీరుగా పనిచేస్తున్న కోలపిన్ను సరసింహారావు అనువతను తలపై ప్రమాదమైన గాయాలతో హాస్పటలులో చేర్పబడారు.

సైకిలుమీద వస్తున్న సరసింహారావు ఎదురుగా వస్తున్న లారీ గుద్దుకొని అతనిమీదుగా పోయిందని తెలుస్తున్నది. సరసింహారావు అసుపత్రిలో రాత్రి 10 గం. మరణించారు.

లారీ డ్రైవరు తుమ్మల వెంకటేశ్వరరావును పోలీసులు అరెస్టుచేసిరిమాండులో నుంచారు.

సబ్ ఇన్‌స్పెక్టరు పి.రన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విజయవాడ రోటరీ క్లబ్బు కార్యవర్గం

విజయవాడ, మార్చి 19: నిన్న జరిగిన రోటరీ క్లబ్బుసభ వేళలో నూతన సంవత్సరానికి విజయవాడ రోటరీ క్లబ్బు అధ్యక్షులుగా శ్రీకొంకి మళ్ళ నాగభూషణంగారు ఎన్నుకోబడ్డారు.

శ్రీ కె. వెంకటేశ్వరన్‌గారు ఉపాధ్యక్షులుగ, ఆర్. వి. రాఘవరావుగారు కార్యదర్శిగ, శ్రీ ఎ. రామశాస్త్రిగారు సహాయ కార్యదర్శిగ శ్రీ యిందులు చింతా సర్వారావు, డా॥ కె. యస్. యన్. రావుగారలు డైరెక్టర్లుగ, శ్రీ వి. కె. రాయ్‌గారు కోశాధికారిగ, శ్రీ పాటిబండ్ల సుందరరావుగారు పర్జంటు ఎట్ ఆర్మ్స్‌గనుఎన్నుకోబడ్డారు. స్వ. వి.

మిగులు ధాన్యం విక్రయానికి అవకాశం

"లెవీ" ధాన్యం ఉత్తర్వు సడలింపు

కర్నూలు, మార్చి 20: ప్రభుత్వానికి ఇవ్వవలసిన లెవీ ధాన్యం పోను మిగతా ధాన్యాన్ని యథేచ్ఛగా రైతులు విక్రయించుకోనడానికి అవకాశం ఇస్తూ ప్రభుత్వం లెవీ ధాన్య సేకరణ ఉత్తరువును సవరించింది. ఇదివరలో ఈ ఉత్తరువులోని 4 వ నిబంధనకు చెరిన ఉప నిబంధన ప్రకారం లెవీ ధాన్యాన్ని ప్రభుత్వం తీసుకునేవరకూ రైతు మిగతా ధాన్యాన్ని అమ్ముకొనడానికి వీలు లేదు. ఈ సవరణ ప్రకారం రైతు ప్రభుత్వానికి తాను ఇవ్వవలసిన లెవీ ధాన్యాన్ని విడిగా వుంచి ఆసంగతి ముందుగా అసిస్టెంటు తాలూకా సప్లయి ఆఫీసరు, తాలూకా సప్లయి ఆఫీసరు లేదా జిల్లా సప్లయి ఆఫీసరుకు వ్రాతపూర్వకంగా తెలియజేసి మిగతా ధాన్యాన్ని విక్రయించుకునే వీలు కలిపించబడింది.

రివెన్యూబోర్డు సభ్యుని వివరణ

మదరాసు, మార్చి 20: "లెవీ పద్ధతిలో ప్రభుత్వానికి ధాన్యంయిస్తేగాని తిమ సరుకును విడుదల చేసుకోటానికి వీల్లేదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిబంధనలు కఠినంగా ఉన్నాయని రైతులు ప్రభుత్వానికి తెలుపుకొన్నందున ఆ నిబంధనలు సడలిస్తూ ప్రభుత్వంవారు ఉత్తరువు చేశారు. ప్రభుత్వానికి యివ్వవలసినటువంటి కోటాను పేరు కేటాయించి సేకరణాధికారులకు తెలియజేసి మిగతా సరుకును విడుదల చేసుకోవచ్చును. యీ కొత్త ఉత్తరువు ప్రకారం" అని రివిన్యూబోర్డు సభ్యులు శ్రీ యం. పి. పాయి ఐ. సి. యస్. గారు యీవాళ ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపారు.

లెవీపద్ధతి తృప్తికరంగా పనిచేస్తోందనీ యింతవరకు లక్షా పదిహేను వేల టన్నులు బియ్యం సేకరించబడిందనీ రోజుకు రెండు వేలటన్నుల బియ్యం రవాణా అవుతున్నదనీ ప్రస్తుత పద్ధతిని సేకరణ జరిగేప్రతుంలో మూడు లక్షల టన్నులు సులభంగా సేకరింపబడగలవని శ్రీ పాయిగారు అన్నారు.

అమెరికాకు విజయవాడ చైర్మన్ ప్రయాణం

విజయవాడ, మార్చి 19: అమెరికా ప్రభుత్వ ఆహ్వానంపై ఈ నెల 14 తేదీ అమెరికా వెళ్లుతున్న విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు డా॥ తెన్నేటి చలపతిరావుగారి గౌరవార్థం నిన్న రాత్రి శ్రీ బచ్చు వెంకటేశ్వర్లుగారు ఒక విందుచేశారు.

పట్టణంలోని ప్రముఖులు చాలమంది విందులో పాల్గొని శ్రీ చలపతిరావుగారికి తమశుభాకాంక్షలను తెలియజేశారు. స్వ. వి.

లండన్‌లో తిరిగి బంగారం మార్కెట్టు

15 ఏళ్ళ అనంతరం రేపటినుంచీ ప్రారంభం

లండన్, మార్చి 19: లండన్ బంగారపు మార్కెట్టును రేపు సోమవారం నుంచి తిరిగి ప్రారంభిస్తారు. దీన్ని యుద్ధంనచ్చినప్పుడు 1939 లో మూసివేశారు.

ఈ విషయాన్ని ప్రకటిస్తూ, బ్రిటిషు ఖజానాశాఖవారు అంతర్జాతీయంగా స్టెర్లింగు వాడకాన్ని మరింత విస్తృతం చేయడానికిగూడా తాము సంకల్పించుకొనివున్నట్లు వ్యక్తం చేశారు.

యుద్ధానికిపూర్వం లండన్ బంగారపు మార్కెట్టు ప్రపంచంలో వి అన్ని బంగారపు మార్కెట్లకన్నా పెద్దదిగా వుండేది. ఇప్పుడు తిరిగి ఇది పూర్వంలాగా పనిచేయగల్గితే, బ్రిటన్‌కు మంచిలాభం చేకూరిడమేకాక, దేశంలోకి విదేశాలనుంచి స్టెర్లింగు ద్రవ్యం ఇతోధికంగా వచ్చి చేరుతుంది.

ఈ మార్కెట్టులో బంగారపుకేరం అంతా స్టెర్లింగులో జరుగుతుంది. ఏ దేశమైనా ఇచ్చట బంగారం అమ్మవచ్చు. ఈ దేశం అని, ఆదేశం అని భేదం ఏమీ వుండదు. పోతే స్టెర్లింగు ప్రాంతంలో వారికి ఇక్కడ బంగారాన్నికొనే అవకాశం వుండదు. స్టెర్లింగు ప్రాంతేతరమైన దేశాలను, ఆ ప్రాంతేతరులైన జనాన్ని మాత్రమే అట్లు కొనుక్కోనిస్తారు. ఈ కొనుక్కొనేవారు స్టెర్లింగు ద్రవ్యాన్ని చెల్లించాలి. అందుకుగాను ఇట్టివారికి స్టెర్లింగును డాలర్లకుగాని, బంగారానికిగాని అమ్ముతారు. కెనడాగాని, అమెరికాగాని అయితే, తమవద్దవున్న స్టెర్లింగు ద్రవ్యాన్ని పెట్టి కొనుక్కోవాలి.

దీనితో పాటు బ్రిటిష్ ఖజానాశాఖ ఇంకో ప్రకటనగూడా చేస్తూ స్టెర్లింగు ప్రాంతం, డాలర్ ప్రాంతం, కాని ప్రాంతంలో వున్న అన్నిరకాల స్టెర్లింగు ద్రవ్యాన్నిగూడా దలామణీ ద్రవ్యంగా బ్యాంకుఆఫ్ ఇంగ్లండు గుర్తించదలచుకున్నట్లు అందుకుగాను ఈ బ్యాంకు తీసుకోవలసిన అవలంబించనున్నట్లు విశదం చేసింది. ఈవిధంగా ప్రకారం స్టెర్లింగు, డాలర్ ప్రాంతాలకు అవలవున్న అంతా తమవద్దవున్న స్టెర్లింగు ద్రవ్యాన్ని ఎందుకుపడితే అందుకు వాడుకోవచ్చు. పెట్టుబడి కాతాను కావలిస్తే పెట్టుపడిఖాతాను కరెంటుఖాతాను కావలిసే కరెంటుఖాతాను గూడా వాడుకోవచ్చు. ఈఏర్పాట్లు ఇరాన్, టర్కీ, హంగరీ దేశాలకుమాత్రం పట్టవు. అట్లాగే "బార్టర్" ఖాతాలకు పట్టవు. అదీకాక "ట్రాన్స్‌ఫరబుల్" ఖాతాలకు, అమెరికా, కెనడా ఖాతాలకు మధ్య ఇప్పుడువున్నట్లు ముందుకూడా అవరోధం ఉంటుంది.

ఈఏర్పాట్లవల్ల బ్రిటను యొక్క ఎగుమతి వ్యాపారానికి మంచి ఉద్దీపనం కలుగుతుందని ఎంతబడుతున్నది. జపాను, బెజిల్ వంటి స్టెర్లింగు ద్రవ్యం హానీహోనీగా వున్న దేశాలకు ఇప్పుడు ఇది బాగా లభ్యమయ్యే అవకాశంగూడా ఇందువల్ల ఏర్పడుతున్నది. ఈ దేశాలు ఇప్పుడు విదేశంలో స్టెర్లింగుద్రవ్యం లభ్యం అయితే, ఆదేశంలోకొనుక్కోవచ్చు.

ఈఏర్పాట్లవల్ల అదనంగా స్టెర్లింగు ద్రవ్యం ఉత్పన్నం అవుతుందన్న భయం ఏమీలేదని బ్యాంకు ఆఫ్ ఇంగ్లండు ఉద్యోగులు అంటున్నారు. పైగా ఇందువల్ల స్టెర్లింగుకు బలం చేకూరుతుందని ఈక్రింది కారణాలను అందుకు చూపిస్తున్నారు. (1) బహువిధాలుగా స్టెర్లింగును వాడుకునే విసులబాట్లు ఇందువల్లఏర్పడుతున్నాయి. (2) కొంతి స్టెర్లింగు బంగారపు మార్కెట్టులో బిగిసిపోతుంది. (3) ఈ ఏర్పాట్లవల్ల స్టెర్లింగుద్రవ్యంలో అందరికి విశ్వాసం పూర్వంకన్నా ఎక్కువగా కుదురుతుంది.

దీన్‌బీన్‌ఫూపట్ట వీట్మిన్‌ల ఉధృతం

ఇండోచైనా యుద్ధగమనం

సైగాన్, మార్చి 19: దీన్‌బీన్‌ఫూ విమానాశ్రయానికి మైలు దూరంలో మాత్రమేఉన్న బాంకేవ్ స్థావరాన్ని తిరుబలాలు వశపరచుకున్నవనీ, దీన్‌బీన్‌ఫూ పోరాటంలో చివరిఘట్టం ప్రవేశించిందనీ వీట్మిన్ రేడియో నేడు ప్రకటించింది. బాంకేవ్ ఆక్రమణ, అంతకుముందు హోయాం, కోకావల ఆక్రమణతో దీన్‌బీన్‌ఫూ ఉత్తర రక్షణ శ్రేణి యావత్తూ భగ్నమైందని వీట్మిన్ రేడియో వివరించింది.

"బాంకేవ్ స్థావరంలో ఉన్న ఫ్రెంచి కీలుబొమ్మలు పిట్నాం సైనికులు మార్చి 17 వ తేదీన బలాలకు లొంగిపోయినవి. పిట్నాం సైనికులు ఫ్రెంచి అధికారులమీద తిరగబడి, తెల్లజండా ఎత్తి లొంగిపోయినవి. వారని వీట్మిన్ బలాలు ఆదరించి, వారు ఇచ్చిన పళ్ళిటానికి తోడ్పడ్డవి. స్థావరాన్ని తిరిగి ఆక్రమించుకు వెందుకు ఫ్రెంచి పటాలం 6 టాంకులతో సహా దాడి జరిపింది కానీ, వీట్మిన్ బలాలు దానిని తరిమివేసినవి. "అని వీట్మిన్ రేడియో వివరించింది.

తమ విమానాలు తెరిపిలేకుండా వీట్మిన్ బలాలమీద బాంబులు కురిపిస్తున్నవనీ చాలా వీట్మిన్ ఫిరంగులు దక్కుతిన్నవనీ, అమెరికన్ హెలికాప్టర్లు గాయపడ్డ ఫ్రెంచి సైనికులను దీన్‌బీన్‌ఫూనుంచి ఖాళీ చేస్తున్నవనీ ఫ్రెంచి అధికారులు ప్రకటించారు. దురాన్ని ముట్టడిస్తున్న 80 వేలమంది వీట్మిన్‌లలో పదివేలమంది చచ్చిపోయి ఉంటారని ఫ్రెంచి అధికారులు అంచనా వేస్తున్నారు.

అయితే ఫ్రెంచి సామ్రాజ్యకూడా చాలా ఎక్కువగానే ఉన్నవని ఫ్రెంచి యుద్ధ మంత్రి దస్సియ్యా పారిస్‌లో విడుదలించారు.

"సి" పార్టు రాష్ట్రాలలోగూడా ఇట్టి వ్యవస్థలను ఏర్పాటు చెయ్యడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఈరాష్ట్రాలలో కొన్నింటిని, ఈవ్యవస్థలకు సంబంధించినంతవరకు ప్రక్కరాష్ట్రాలతో కలిసి పనిచేయవలసిందిగా కేంద్రం ఆదేశిస్తున్నది. ఇందుకోసం ప్రస్తుతంవున్న పైనాన్స్ కార్పొరేషన్‌ల చట్టాన్నిగూడా సవరించాలని ఆలోచిస్తున్నది.

పరిశ్రమలకు సహాయం

కేంద్ర ఆర్థికశాఖ సమీక్ష

న్యూఢిల్లీ, మార్చి 19: దేశంలో ప్రైవేటు పరిశ్రమలకు సహాయం చేయడంలో 1953-54 లో ప్రభుత్వం ఎటువంటి పద్ధతులను అనుసరించివున్నది, వివరిస్తూ కేంద్ర ఆర్థికశాఖవారు పార్లమెంటుకు ఒక నమీక్షను అందజేశారు.

ఈ సమీక్షలో వివరించివున్న ప్రకారం ప్రభుత్వం ఎక్స్‌పైజుపన్నులను సంస్కరించడం ద్వారాను, ఇతర మైన సహాయ కార్యక్రమాలను అమలుజరపడం ద్వారాను, ఈ పరిశ్రమలకు సహాయం చేస్తున్నట్లు వ్యక్తం అవుతున్నది.

ఈసంవత్సరంలో ఇండియా ప్రభుత్వం తేయాకుమీద, సన్న వస్త్రాలమీద ఎక్సైజు పన్నులను తగ్గించింది. ఖాదీ పరిశ్రమకు, చేనేత పరిశ్రమకు అనేక విధాలుగా సహాయం చేసింది. రాష్ట్రాలలో ఆర్థిక సహాయ వ్యవస్థలను నెలకొల్పించి, ఈపరిశ్రమలకు తోడుపడింది. కిరణాస్తులకు ఇతోధికంగా అప్పులు అవ్వి ఇచ్చి బాగా తోడ్పడింది.

ఇవన్నీగాక ప్రభుత్వం ఈ సంవత్సరంలో శ్రీ ఏ. డి. ప్రొఫ్ అధ్యక్షుడుగా ఒక సంఘాన్ని నియమించి, ప్రైవేటు పరిశ్రమలకు ఏయే విధంగా సహాయం చేయడం సాధ్యమో పరిశీలన చేయించింది. ఈసంఘంవారి నివేదిక ఇంకా తియారుకాలేదు.

జనపదాల అభివృద్ధిని పురస్కరించుకొని, రిజర్వుబ్యాంకువారు పూర్వం కన్నా అప్పులు అవ్వి యిచ్చేందుకు వీలుగా ఒక కాసనాన్ని చేసింది. ఈ విషయంలో ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి యింపీరియల్ బ్యాంకువారు గూడా ఆమోదించారు. కేంద్ర ప్రభుత్వం ఆ బ్యాంకువారితో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

పోతే ఇక ఈ సంవత్సరంలో ప్రభుత్వం 98 కోట్ల 90 లక్షల కొత్త పెట్టుబడులకు అనుమతించింది. దాదాపు 6333 పెట్టుబడి దరఖాస్తులను ఆమోదించింది. ఇందులో 81 కోట్ల 40 లక్షలు దేశీయమైన పెట్టుబడి. 17 కోట్ల 50 లక్షలు విదేశీయమైన పెట్టుబడి. దేశీయమైన పెట్టుబడిలో 71 కోట్ల 40 లక్షలు కొత్త పరిశ్రమ స్థాపనకు సంబంధించిన పెట్టుబడిగా వుండి. మిగిలిన 10 కోట్లు తిదితరం మాయి ంది. దేశీయమైన పెట్టుబళ్ళు అనుమతింపు నిమిత్తం వచ్చిన 282 దరఖాస్తుల్లోను 124 పరిశ్రమల స్థాపనకు సంబంధించినవి, 108 తిదితరమైనవి. విదేశీ పెట్టుబడుల గురించి 101 దరఖాస్తులు అనుమతింపబడినాయి.

రాష్ట్రాలలో స్థాపింపబడనున్న టెన్నీ రాష్ట్ర ఆర్థిక సహాయ వ్యవస్థలకు సహాయ

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ ఫాల్గున బ॥ విదియ
1954 సం॥ మార్చి 21 ఆదివారం
ఆ॥ విదియ రా 10-58 హస్త ఉ 6-40
వర్జ్యం క 8-39 ల 5-27 కు
బ॥ తదియ మార్చి 22 సోమవారం
ఫా॥ తదియ రా 1-20 చిత్ర 9-37
వర్జ్యం క 8-54 ల 5-42 కు

ఆంధ్రపత్రిక

ఒడలెరయని యొవరించిన పరవర
యప్రియమగ పర మనంబున కగు దా
పొరులకు పనిపేయుటకి పరాయణము
పరమదర్శి పరమం పెన్-(సుమతీశతకము)

శ్రీ విజయ సం॥ ఫాల్గున బ॥ విదియ
ఆదివారం

రాష్ట్రపతి ఉద్బోధ

"ఆంధ్రరాష్ట్రం భారత దేశానికి ఆదర్శ ప్రాయం కావాలి. ఇతరులు మిమ్మలను కటువుగా విమర్శించడానికి అవకాశ మియవద్దు. ఆంధ్రదేశములో అనంతమైన సహజ సౌందర్యమున్నది. ఆంధ్ర ప్రజలు ఉత్తమ స్వభావోపేతులు, సద్గుణ సంపన్నులు. కనుక ఆంధ్రరాష్ట్రం మిగతా రాష్ట్రాల స్థాయికి రావడమే గాక, వాటన్నింటికి అగ్రగామి ఎందుకు కాజాలదు?" రాష్ట్రపతి రాజకుమారి అన్న ఈ మాటలు విని ఉప్పొంగని ఆంధ్ర హృదయం వుండదు. రాజకుమారి ప్రశంసలకు గర్వపడని ఆంధ్రుడు వుండడు. కాని "ప్రప్రథమంగా ఏయే పనులు చేయవలసివుంటుందో వాటికే ప్రాధాన్యం ఇవ్వాలి వివాదాలకు తావులేని రాజకీయాలను అనుసరించాలి" అన్న రాష్ట్రపతి విజ్ఞప్తిని మనసా, వాచా, కర్మణా అనుసరించడానికి ఆంధ్ర నాయకులలో, ఆంధ్ర రాజకీయవేత్తలలో ఎందరు సిద్ధంగా వున్నారంటే ఎవ్వరూ చెప్పలేరు.

వివాదాలకు ప్రాధాన్యమివ్వడంవల్ల రాష్ట్రనిర్మాణం మూడు సంవత్సరాలు వాయిదాపడింది. రాష్ట్రావతరణ అనంతరం రాజధాని వివాదాలవల్ల రాజకీయపక్షాల మధ్య వైషమ్యాలు, వివిధప్రాంతాల మధ్య స్పర్థలు పెరిగినవి. రాష్ట్ర సత్వర, సర్వతోముఖ అభివృద్ధికి అత్యావసరమైన ఐకమత్యం అలభ్యమైంది. ఇప్పటికి వివాదగ్రస్త రాజకీయాలలో వున్న ఆసక్తి నిర్మాణ కార్యక్రమాల్లో కన్పించడం లేదు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతిచర్యా వివాదాలనే ప్రోత్సహిస్తున్నది. ప్రతి పక్షంవారు ప్రతివిషయంమీదా ప్రభుత్వంతో వివాదపడడంలోనే విశేషఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. రాష్ట్ర సంపాదనలో ఉత్పన్నమైన విభేదాలు వివాదాలు రాష్ట్రావతరణతో సమసిపోవలసింది. రాష్ట్రం ఏర్పడి ఆరుమాసాలైంది. అయినా స్వార్థులు, వైషమ్యాలు వివాదాలు అంతరించలేదు. ఇందుకుముఖ్యకారణం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రనాయకత్వాన్ని వహింపలేకపోవడమే.

ప్రతివిషయంలోనూ ప్రభుత్వం సావధానంగా, శ్రద్ధగా, దూరదృష్టితో పూర్వాపరాలను సాకల్యంగా విచారించి ఒక సముచితనిర్ణయానికి వచ్చి ఆ నిర్ణయానికి ప్రజామోదాన్ని పొందడానికి ప్రయత్నించవలసి యుండెను. కాని రాష్ట్ర ప్రభుత్వం ఏ విషయంలోనూ ఈవిధానాన్ని అనుసరించలేదు. రాజధాని విషయంలో నేమి, హైకోర్టు విషయంలో నేమి, శ్రీ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తు విషయంలో నేమి, మద్రాసులోని ఆంధ్రప్రభుత్వ కార్యాలయాల తరలింపు విషయంలో నేమి, తుదకు మద్యపాననిషేధం, ప్రాథమికవిద్యావిధానాల విషయంలో నేమి ప్రభుత్వం ఒక ఖచ్చితమైన నిర్ణయానికి రాలేక, ఏదోవొక నిర్ణయం చేసి, లేక అనలు నిర్ణయం చేయక సమస్యలను మాత్రం ప్రతిపాదించి, అనవసరమైన వివాదాలనుప్రోత్సహిస్తున్నది. ఈ పరిస్థితికికారణం మంత్రివర్గం ఏకపక్షమంత్రివర్గం కాకపోవడమే. రాష్ట్రనాయకత్వం ప్రభుత్వపక్షం వరం కావడానికి బదులు ప్రతిపక్షంవరం కావడానికి కూడా ఇదేకారణం.

ముఖ్యమంత్రి ప్రకాశంపంతులు గారు ఏరాజకీయపక్షానికి చెందనివారవడంవల్ల వారు ఏవిషయాన్నయినా రాజకీయ సిద్ధాంతాలదృష్ట్యాగాక వారి వ్యక్తిగత అభిప్రాయాల దృష్ట్యా పరిశీలిందడం జరుగుతున్నది. మంత్రివర్గంలో కాంగ్రెస్ పక్షంవారే మెజారిటీలో వున్నప్పటికి వారుఅసెంబ్లీలో సంఖ్యాబలం లేనివారైనందున తమపార్టీ సిద్ధాంతాలవిషయంలో పట్టుదల చూపలేకుండా వున్నారు. ఆర్థికమంత్రి విశ్వనాథంగారు ప్రజా సోషలిస్టు పార్టీని వదలివేశారేగాని, ప్రత్యేకసిద్ధాంతాలు, సూత్రాలు ఆధారంగా మరొకపార్టీని ఏర్పరచుకొని అపార్టీ నాయకుడుగా వ్యవహరించుట లేదు. వారుకూడా ప్రతివిషయం మీదా వారి స్వకీయాభిప్రాయాలనుబట్టే ఒకనిర్ణయానికి రావడం జరుగుతున్నది. వీటన్నింటివల్లా ప్రభుత్వవిధానాలకు ఒకశాస్త్రీయ ప్రాతిపదిక, ఒకసిద్ధాంత ఆధారం లేకుండా పోతున్నది. అందువల్లనే మనకు వివాదగ్రస్త రాజకీయాలు పెరిగిపోయినవి.

ఈపరిస్థితిని అంతమొందించి ఆంధ్రులందరూ నిర్మాణాత్మకమైన కార్యక్రమంలో నిమగ్నమై, ఆంధ్రరాష్ట్రాన్ని యితర రాష్ట్రాలకు అగ్రగామిగా ఎదలి పెట్టడానికి సమష్టికృషిని సాగించాలంటే రాష్ట్రపతి రాజకుమారి విజ్ఞప్తిని పాటించి వివాదాలకు తావులేని రాజకీయాలను అనుసరించకతప్పదు.

రాష్ట్రపతి, హృదయపూర్వకంగా, ఆంధ్రుల అభివృద్ధిని, సౌభాగ్యాన్ని, శ్రేయస్సును గాఢంగా వాంఛించి చేసిన ఈ విజ్ఞప్తిని ఆంధ్రలోని అన్ని పక్షాలవారూ పాలించగలరని ఆశిస్తున్నాము. ఆంధ్రమంత్రివర్గం, ఆంధ్రప్రభుత్వం ఏకపక్షంగా, ఏక దృక్పథంతో వ్యవహరింప కలిగిన నాడు రాష్ట్రరాజకీయాలనుంచి వివాదాలను తొలగించి వేయడం సాధ్యమౌతుంది. ప్రకాశంపంతులుగారికి, విశ్వనాథంగారికి నెహ్రూయందు పూర్వంకంటే ఇప్పుడు ఎక్కువ విశ్వాసమున్నది. వారు కాంగ్రెసును వదలి వెళ్లినప్పటి పరిస్థితులు పూర్తిగా మారిపోయినవి. నేడు ప్రదేశకాంగ్రెసుసంఘం ముఖ్యమంత్రి ప్రకాశంపంతులుగారి మంత్రివర్గాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నది. మంత్రివర్గంతో సంఘర్షణకు దిగాలనే ఆలోచనే కాంగ్రెస్ సంఘానికి, కాంగ్రెస్ నాయకత్వానికి లేదు. కనుక ప్రకాశంపంతులుగారికి ప్రదేశకాంగ్రెసు సంఘంతోగాని, కాంగ్రెస్ నాయకత్వంతోగాని పేచీ పడేందుకు అవకాశం లేదు; ఆస్కారం లేదు.

ఈపరిస్థితులలోవారున్నూ, వారిలో అపందలమైన విశ్వాసంగల విశ్వనాథ ప్రభృతులున్నూ రాజకుమారి హితవును పాలించి కాంగ్రెసులో చేరడం అత్యంతవాంఛనీయం. వారు వర్తమానాన్ని గురించి గాక, రాష్ట్రభవిష్యత్తును గురించి విచారించుకోవలసిన సమయంవచ్చింది. నేటిమంత్రివర్గాన్ని సుస్థిరంగా వుండడమే ఎవరికీ లక్ష్యంకారాదు. రాష్ట్రంలో ఎన్నటికైనా సుస్థిరమైన ప్రజాస్వామిక మంత్రివర్గం ఏర్పడి, ఆంధ్రరాష్ట్రం, ఆదర్శప్రజాస్వామిక రాష్ట్రంగా వర్ధిల్లడానికి అనుకూలమైన, అవసరమైన పరిస్థితులనుకల్పించవలసియున్నది. వీటిన్నిగుర్తించి ప్రకాశంపంతులుగారు, వారి అనుయాయులు, తమభూత, వర్తమాన విభేదాలను సమీక్షించుకొని, భవిష్య ద్విధానాన్ని నిర్ణయించుకోవలసియున్నది. వారు గతానికిగాక భవిష్యత్తుకు ప్రాధాన్యమిచ్చిన, తప్పకి రాజకుమారి విజ్ఞప్తిని పాలింపకిల్దురు.

అఖిల భారత సంస్కృత కథానికల పోటీ

మొత్తం 150 కథల్లో 5 కథలకు బహుమతులు

న్యూఢిల్లీ, మార్చి 18: జాగపూరు సంస్కృతి భవితవ్యం వారి ప్రోత్సాహంతో హిందూస్తాన్ పెయ్యి పత్రిక కథల శాఖ వారు నడిపించే సంస్కృత కథల పోటీలో 5 కథలకు నేడు బహుమానాలు ప్రకటింపబడినాయి.

అఖిల భారతంగా నడుపబడిన ఈ సంస్కృత కథల పోటీకి 150 కథలు దాకా వచ్చాయి. మద్రాసు నుంచి 18, తిరుగొచ్చి నుంచి 18, ఆంధ్ర నుంచి 2, హైదరాబాదు నుంచి 1 వచ్చాయి. బొంబాయి రాష్ట్రం నుంచి 26 కథలు వచ్చాయి. యు. పి. నుంచి 20, పంజాబు ఢిల్లీల నుంచి 14, మధ్య ప్రదేశ్ నుంచి 12, రాజస్థాన్ నుంచి 11, ఒరిస్సానుంచి 10, బెంగాల్ నుంచి 5, మధ్య భారత నుంచి 4. బీహార్ నుంచి 2, కాశ్మీర్ నుంచి 1 వచ్చాయి.

ఈ కథలను పరీక్షచేసి బహుమతి కథలను నిర్ణయించడానికి శ్రీ ఎం. పతంజలిశాస్త్రి, ఎం॥ ఏ॥ మహోపాధ్యాయ మింగ్షీ, సంస్కృతి భవితవ్యం సంపాదకుడు శ్రీ ఎస్. వి. పద్మేకర్‌లు వ్యాయ మూర్తులుగా పనిచేశారు. వీరి పరీక్షను అనుసరించి, శ్రీ పురుషోత్తం దాభిల్ వ్రాసిన "ఆచార్యస్యవ్యతిక్రమ" శ్రీ మహాదేవ్ శాస్త్రి జోషి వ్రాసిన "పర్జన్యకుంచిక" శ్రీ వైద్యనాథాచార్య శర్మ వ్రాసిన "భాగ్యచక్రం" శిరోమణి శ్రీ పిచ్చుమణి అయ్యంగార్ వ్రాసిన కిమభింపతిత" శ్రీ వై. జి. గర్దే వ్రాసిన "కృపణస్య దిత్ససంధూతా" అన్న కథలకు బహుమానాలు వచ్చాయి. ఈ కథలకు వరుసగా మొదటి బహుమానం, రెండో బహుమానం, మూడో బహుమానం, నాల్గో బహుమానం, ఐదో బహుమానం, మొత్తం పెయ్యి రూపాయలు పంచి ఇచ్చారు. మొదటి కథకు 500 బహుమానం ఇచ్చారు. ఆదిలో మొదటి మూడుగా వచ్చిన కథలకు మాత్రమే బహుమానాలు ఇవ్వాలని సంకల్పించుకున్నారుగాని, న్యాయమూర్తులు అట్లా నిర్ణయించడం వల్లర్ కథలకు ఇచ్చారు.

ఈ కథల్లో ప్రథమ బహుమానం పొందిన కథను న్యూయార్కు హెరాల్డ్ ట్రిబ్యూను పడుపుతున్న ప్రపంచ కథానిక పోటీకి పంపిస్తారు.

భారత సంస్కృతి: పాశ్చాత్య సంస్కృతి

బెంగుళూరులో విశ్వనాథ సత్యనారాయణగారి ఉద్బోధ

బెంగుళూరు, మార్చి 18: స్థానిక ఆంధ్ర సారస్వత విజ్ఞానసంఘ భవనంలో గత శుక్రవారంనాడు సెంట్రల్ కాలేజి ప్రధానాధ్యాపకులు విశ్వనాథ సత్యనారాయణగారు ఉపన్యసించారు.

సత్యనారాయణగారు తమ ఉపన్యాసంలో పాశ్చాత్య సంస్కృతిని, సనాతనమైన భారతదేశ సంస్కృతిని పరామర్శిస్తూ, అధునాతనపద్ధతులలో భారతీయులు పాశ్చాత్య నాగరకతను అవలంబించడంవల్ల ఏర్పడిన నష్టాలను విమర్శించారు. 'సాహిత్య' పదవ్యుత్పత్తిని, అందలి గుప్తభావాన్ని సమగ్రంగా ఉగ్గడించారు. మనుచరిత్రలో కొన్ని పద్యాల భావాలను విపులంగా చెప్పినారు. తెనుగు చక్కగా అలవడాలంటే ప్రతిమానవుడూ రామరాజభూషణుని మనుచరిత్ర చదివితీరాలన్నారు. వేదాలు, పురాణాలు, కావ్యాలు మానవజీవితి ఏకరూపానికి ఏ విధంగా దోహదమిస్తున్నదీ పోదాహరణంగా వివరించారు.

సైనిక శిక్షణ

ఢిల్లీ వర్గాల వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18: ప్రాంతీయ సేన విషయంలో ప్రభుత్వం నిర్బంధాలు అమలు జరపనిశ్చయించటం ఇవుడేదో అవాంతరం వచ్చినందు వల్లగానీ, లేక జనశేభద్రతకు ప్రమాదం ఘటిల్లినందు వల్లగానీకాదనీ, స్థిరంగా వుండేసైన్యానికి సంబంధించిన ఖర్చు సాధ్యమైనంతతక్కువగా వుండేటట్లు చేసి, ప్రాంతీయ సేనను పెంచి, బలపరచాలన్న విధానాన్ను నడిపించేనని అధికారవర్గాల వారన్నారు.

ఈవిషయమై రక్షణ శాఖకూ రాష్ట్రప్రభుత్వాలకూ ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయి. రాష్ట్రప్రభుత్వాలు సర్వసాధారణంగా ఈ ప్రతిపాదనకు అమోదం తెలిపాయి.

రాష్ట్రప్రభుత్వోద్యోగులు కూడా ఈ నిర్బంధశిక్షణ పొందవలసివుంటుందనీ, 20-40 ఏండ్ల మధ్యవారం దరికీ ఈ శిక్షణ ఇవ్వనీ ప్రజాసభలో రక్షణశాఖ మంత్రి అన్నారు.

అనంతరం ప్రధాని ఈవిషయమై ప్రసంగిస్తూ ప్రాంతీయ సేనలకీ, సైనిక శిక్షణా దళంలోనూ పల్లెలవారూ, బస్తీలవారూ విరివిగా చేరటానికి పథకాలు ప్రోత్సహమివ్వటమే ప్రభుత్వప్రస్తుత విధానమనీ, ఇటువంటి ఈ రెండింటిలో నూతనశిక్షణ కొంచెం తక్కువవుండే [illegible] దళాలు ఏర్పాటు చేయనిచ్చినట్లనీ, ఇప్పుడు వాటిని ఏర్పాటుచేయబోతున్నామనీ అన్నారు.

కొల్లేరు, ఉప్పుటేరు చేపల పరిశ్రమ

సాలీనా 5 లక్షల రాబడి: వ్యవసాయ మంత్రి వివరణ

కర్నూలు, మార్చి 19: "కొల్లేరు సరస్సు ఉప్పుటేరులలో చేపలద్వారా పల్లెకొరిలకు సాలీనా 5 లక్షలు ఆదాయం వస్తుంది. అందులో ప్రభుత్వానికి పన్నులరూపంలో 19 వేల 154 రూపాయలు చెల్లిస్తారు" అని వ్యవసాయ మంత్రి పి. తిమ్మారెడ్డి గారు ఇవాళ శాసనసభలో తెలియజేశారు.

వలల పన్నును గురించి ప్రభుత్వానికి యెట్టి బిజ్జపులు రాలేదనీ, వ్యవసాయ, చేపల పరిశ్రమ డైరెక్టరుకు రెండు రాయబార వర్గాలవారు విజ్ఞపులు అందజేశారని వార్త పడిందని మంత్రి అన్నారు.

కొల్లేరు, ఉప్పుటేరులలో చేపల పట్టే పరికరాలమీద పాలుకు ఒక అణానుంచి 15 రూపాయల వరకూ లైసెన్సు రుసుం వసూలుచేసే పద్ధతి ఉన్నదనీ, స్థానిక పల్లెకారీలను సంప్రదించినమీదటనే ఈ లైసెన్సు రుసుములు విధింపు జరిగిందనీ, పాలీ వాలకులు రూపాయలు ఆదాయం వస్తే, ప్రభుత్వానికి 19 వేల 1 వందల 54 రూపాయలు మాత్రమే పన్నుల రూపంలో చెల్లిస్తున్నారనీ మంత్రి వివరించారు.

శ్రీకాకుళం జిల్లాలోని ఉప్పాలంలో వలలు సముద్రతీరాన వేసుకోటానికి 'భూమి అద్దె'ను రెవిన్యూ అధికారులు వసూలు చేస్తున్నారన్నారు.

ప్రస్తుత ఆర్థిక దుస్థితిలో పన్నును ప్రభుత్వం తీసేస్తుందా అని సి. వి. కేశవరావు గారు ప్రశ్నించగా, ప్రభుత్వం కొన్ని పన్నులు వసూలుచేయక తప్పదనీ, ఒక్కొక్కరినుంచి పన్నులు వసూలును విరమిస్తే, యీ దేశంలో ఎవరూ పన్ను చెల్లించక్కర లేదని మంత్రి అన్నారు.

ఋతువులనుబట్టి వలలు మారుతూ ఉంటారనీ, ఒకే వలమీద పన్నును ప్రభుత్వం వేస్తుందా అన్న నరసింహరాజుగారి ప్రశ్నకు సమాధానంగా మంత్రి ప్రభుత్వం ఆ విషయం ఆలోచిస్తుందన్నారు.

పల్లెకారీలకు పన్ను వేయటం కన్నా, చేపలను తినేవారికి పన్ను వేయటం సబబుకాదా అన్న కోటయ్యగారి ప్రశ్నకు సమాధానమిస్తూ మత్స్యాలను తినేవారు పన్నులకు లోనవుతున్నారు.

శ్రీ సిద్దన్నగౌడ్: ఇతర బృత్తులవారు ఉపయోగించే పరికరాలమీద కూడా పన్నువేస్తే, ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందా? (నవ్వు).

సహకారశాఖ పద్దుకు అసెంబ్లీ ఆమోదం

కర్నూలు, మార్చి 19: కృష్ణా సహకార కేంద్రబ్యాంకు, తెనాలి బ్యాంకులలోనూ కొన్నిలోపాలు ఉన్నట్లు సభ్యులు పేర్కొన్నారనీ, ఆ పనయమై దర్యాప్తుచేసి నివేదిక పంపమని రిజిస్ట్రార్‌కు తెలియజేశామనీ, నివేదిక రాగానే అవసరమైన చర్య తీసుకుంటామనీ, శిల్పకారి శ్రామికుల మెమోరాండంను రిజిస్ట్రార్ పరిశీలనకు పంపామనీ, ఏజెన్సీ ప్రాంతాలలో మరికొన్ని స్టోర్సు షెడ్యూల్డు జాతుల ఉపయోగార్థం ప్రభుత్వం ప్రారంభించి దిలచిందనీ మంత్రి డి. సంజీవయ్యగారు శాసనసభలో సహకార పద్దుమీద చర్చకు సమాధానమిస్తూ తెలియజేశారు. ఈ డిమాండును అసెంబ్లీ ఈవేళ ఆమోదించింది.

(సహకార పద్దుమీద చర్చ అందినంతవరకు నిన్నటి ప్రచురించాం మిగతాచర్చ వివరాలను ఈరోజున ప్రచురిస్తున్నాము.)

సహకార సంఘాలను గురించి ప్రస్తావిస్తూ స్వపరిపాలనాధికారంగల వ్యవస్థలు గనుక సభ్యుల నిర్ణయాల ప్రకారం సంఘాలు పనిచేయవలసి ఉంటుందనీ, ఏదైనా స్వతంత్రి శాసనం చేస్తే, వాటి ప్రతిపత్తికి భంగం కలగవచ్చనీ మంత్రి అన్నారు.

పాలా వెంకట సుబ్బయ్యగారు మంచి సూచనలు చేశారనీ, వాటిని ప్రభుత్వం పరిశీలిస్తుందనీ, చిత్తూరుకేంద్రానికి ఆయన స్కీమును అందజేస్తే ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.

రాయదుర్గం, కల్యాణదుర్గాలనుకలిపి ఒక భూమి తనఖాబ్యాంకును రాయదుర్గంలో ప్రారంభించాలని జి. వాగభూషణంగారు సూచించారు.

గుంటూరుజిల్లా సహకార కేంద్ర బ్యాంకు వ్యవహారాల దర్యాప్తుకు ఒక ప్రత్యేకాధికారిని నియమించమని కె. సుబ్బారాయుడుగారు అన్నారు.

గృహనిర్మాణాల సహకార సంఘాలలో బీదతరగతులవారికి ప్రాతినిధ్యం కలిగించాలని బల్లు సుబ్బారెడ్డిగారు పేర్కొన్నారు.

పాఠశాలలో, కళాశాలలో సహకార పాఠ్యభాగాన్ని ప్రవేశపెట్టాలనీ, బీద వసతిగృహాలను సహకార పద్ధతిని ప్రారంభించమనీ పాలా వెంకటసుబ్బయ్యగారు సూచించారు.

ఉత్పత్తి వినియోగదార్ల సహకార సంఘాలు ఎలా పనిచేస్తున్నదీ ప్రభుత్వం దర్యాప్తు చెయ్యాలనీ, కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు వ్యవహారాలను పరిశీలించాలని సుంకాబత్తులఅంజనేయులుగారన్నారు.

సంఘాలలో అందరూ చేరే అవకాశం కలిగించాలని సిద్దన్న గౌడ్ అన్నారు.

సహకార సంఘాల కార్యనిర్వాహక వర్గంవారికి ఎక్కువ అధికారాలను ఇవ్వాలని శివశంకరరెడ్డి గారన్నారు.

గృహనిర్మాణ సహకార సంఘాలలో ధరావతులు చెల్లించే నిబంధనను సడలించాలని జి. సూర్యనారాయణగారన్నారు.

సహకార శాఖనంతా సంస్కరించాలని కె. వరదాచారిగారు సూచించారు.

కొండజాతుల సహాయార్థం ఏజెన్సీ ప్రాంతంలో సహకార సంఘాలను ప్రారంభించాలని కునిశెట్టి వెంకట నారాయణదొరగారు కోరారు.

నెల్లూరు మదరాసుల మధ్య ట్రంకు టెలిఫోన్ సౌకర్యం

కర్నూలు, మార్చి 19: ఈనెల 17 వ తేదీ నుంచి నెల్లూరు-మదరాసుల మధ్య రెండవ ట్రంకు టెలిఫోన్ లైను ఏర్పాటు చేయబడిందని ఆంధ్ర తంతి తపాలాశాఖ డైరెక్టరు ఒక ప్రకటన చేశారు. ఈ ఏర్పాటు ఫలితంగా ఇప్పటికంటే త్వరగా ట్రంకు టెలిఫోన్‌ద్వారా సమాచారాలు పంపించడానికి వీలవుతుంది.

దక్షిణ సరిహద్దులో పరిస్థితులు

అధికారుల సమాలోచన

కర్నూలు, మార్చి 19: ఆంధ్రరాష్ట్ర దక్షిణ సరిహద్దులోని పరిస్థితులనుగురించి చర్చించడానికిగాను ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సరిహద్దు సమస్యల పరిశీలనకు నియమించబడిన ప్రత్యేకోద్యోగి ఈవేళ ఇక్కడ సమావేశమైనారు.

ప్రత్యేకోద్యోగికి సమర్పించడానికిగాను తెడిప్రాంతంలో సరిహద్దుల వివరాలు పేర్కొనడంలోగల కొన్ని ఇబ్బందులను ఆ ప్రాంతపు సరిహద్దు సంఘం అధ్యక్షుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, సరిహద్దుల ప్రత్యేకోద్యోగికి వివరించారు.

ఈ సరిహద్దుల సంఘాలకు సహాయపడడానికి, ముఖ్యంగా వివరాలు సేకరించడానికి, సరిహద్దు సంఘాల కార్యకలాపాలను సమన్వయం చెయ్యడానికి ప్రభుత్వం మరికొందరు ఉద్యోగులను నియమించనున్నదని తెలుస్తున్నది. శ్రీకాకుళం ప్రాంతానికి సరిహద్దు సంఘాలను నియమించే సందర్భంలో ప్రత్యేకోద్యోగి బసవరాజుగారు ఈవేళ ఒక సమావేశం ఏర్పాటుచేస్తున్నారు.

పార్వతీపురం కమిటీ, సోంపేట కమిటీ అనే రెండు కమిటీలను శ్రీకాకుళంజిల్లాకు ఏర్పాటు చేయనున్నారని తెలుస్తున్నది.

స్వామి సీతారాంకు శ్రీమాలంకర్ విజ్ఞప్తి

పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదనివార్త

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, మార్చి 19: స్వామి సీతారాం పరిస్థితి క్షీణంగా పరిణమించి చాలా ఆందోళన కలిగిస్తున్నట్లు ఇక్కడికి చేరిన తాజా వర్తమానంబట్టి తెలుస్తున్నది. మధ్యాహ్నం 1 గం॥ నుంచి 5 గంటలవరకూ ఎక్కిళ్లవల్ల విపరీతంగా హైరాన పడ్డారు.

స్వామీజీచే ప్రాయోపవేశం విరమింపచేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నవి. ఆచార్య భవ్నాలీ త్వరలో వినయాశ్రమం వస్తున్నారు.

భారతీ యూనియన్ ప్రజాప్రతినిధిసభ స్పీకరు శ్రీ మావలంకర్ గారు ప్రాయోపవేశం విరమించవలసిందిగా యివాళ స్వామి సీతారాంకు తంతి ద్వారా విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞప్తిలో యిలా ఉన్నది.

"మీ ప్రాయోపవేశం నాకు చాలా ఆందోళన కలిగిస్తున్నది. అనేక కారణాలవల్ల, మీరు యీ ప్రాయోపవేశం విరమించవలసిందిగా హృదయపూర్వకంగా కోరుతున్నాను. ఆంధ్రరాష్ట్రం కొత్తగా యేర్పడిన రాష్ట్రం. అది ఆర్థికంగా సుస్థిరమవడానికితోడ్పడాలి. రెండవ కారణం రాజ్యాంగచట్టం 47 వ సెక్షన్‌లో మద్యనిషేధం గురించిస్పష్టంగా ఉన్నది. ప్రభుత్వం ఆ సెక్షన్‌ను అమలు జరుపుటకు శక్తి వంచనలేకుండా ప్రయత్నిస్తుందనిమనం విశ్వసించాలి. మూడవ కారణం మీ ప్రాయోపవేశంవల్ల, అధికారులకు చికాకు యిబ్బంది కలుగవచ్చు."

"ఈ కారణాల సంగతిఎలాఉన్నా అసలు ప్రాయోపవేశం, బలవంతం చేసే ప్రయోగం. అందువల్ల అది ఒకరకమైన హింసయే. స్వామీ సీతారాం ప్రాయోపవేశం ఆత్మ పరిశుద్ధితకుగాదు. మద్యనిషేధాన్ని అమలులో ఉంచాలని. అందువల్ల ప్రాయోపవేశం కొనసాగించటపమనుచితంగాదు. ఆంధ్రరాష్ట్రం మీ కృషివల్ల ప్రభవించిన శిశువు. ఈశిశువును పెంచి పెద్దదానిని చేయుటలో మీ పై ప్రత్యేకమైన బాధ్యత లున్నవి" అని శ్రీ మావలంకర్ హెచ్చరించారు.

గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

నిన్నటిదినము నేను మరికొందరు మిత్రులతో కలిసి, కళారోదీషా నిమగ్నులయిన శ్రీ స్వామి సీతారాంగారిని దర్శించాము. భిక్షాంచియాన్న స్వామీజీ అతికష్టముపై మమ్ము గుర్తించగలిగారు, దీక్ష విరమణకు వారిని కోరుటకయినను మేము చెప్పవచ్చినవారు వివశగలిగినస్థితిలో లేనట్లు కన్పించినారు. వారికి ఉపచర్య జరుపుచున్న, శ్రీ చెరి చలపతిగారితో వారచే దీక్ష విరమింపచేయుటకు సర్వప్రయత్నములు చేయవలసినదిగా కోప్పితిమి కాని ప్రభుత్వమునుండి ఎట్టి హామీని పొందకుండా, అట్టివలహాలిచ్చుట తమకును ధర్మముగా తోచుటలేదని. చలపతిగారన్నారు. దురదృష్ట వశాత్తు ఆంధ్ర అసెంబ్లీలో కాంగ్రెస్‌పక్షం కావలసినంత మెజారిటీ రాకపోవటమే సైతిక బలవత్తరప్రభుత్వపక్షమునుండి చేయూతి రాకపోవటము. యిట్టి పెద్దలను, ప్రభుత్వం చేజేతులు పొగొట్టుకొనటము సంభవించుచున్నది. కాంగ్రెస్ లెజిస్లేచరుపార్టీ, రాష్ట్రకాంగ్రెస్ సంఘము ఈ విషయమై, న్యాయమూ, ధర్మమూ, అయిన తీవ విస్పష్టప్రకటనను చేసియున్నది.

కాంగ్రెస్ అధిష్ఠానవర్గ సమావేశం

మద్రాసు, మార్చి 20: అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గం ఏప్రిల్ 4-5 తేదీల్లో భారత కాంగ్రెసు అధ్యక్షులు పండిత జవహర్ లాల్ నెహ్రూగారి బసలో జరుగుతుంది. తమిళ కాంగ్రెసు అధ్యక్షులు కె. కామరాజ నాడార్ గారిని సమావేశానికి రావలసిందిగా ఆహ్వానించారు. నాడారుగారు మలయా పర్యటనమనుంచి మార్చి 24 కు మద్రాసు వస్తారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు పౌరసన్మానం

మదరాసు మేయరు శ్రీ బి. పరమేశ్వరన్ గారు మార్చి 22 వ తేదీన పిఫుల్స్ పార్కు వందు పబ్లిక్ లైబ్రరీ గార్డెన్‌లో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గారికి పౌరసన్మాన మొసగెదరు.

ఉయ్యూరు చెరుకు ఇనస్పెక్టర్

కర్నూలు, మార్చి 19: కాకినాడ అసిస్టెంటు మార్కెటింగు అధికారి వి. సూర్యనారాయణగారిని బాపట్ల వ్యవసాయకళాశాల లెక్చరర్ గా నియమించారు. ఎమ్. పరసింహంగారిని అక్కడే అగ్రికల్చరల్ ఫామ్" నూపరింటెండెంటుగా నియమించారు.

సి. హనుమంతరావుగారిని ఉయ్యూరు చెరుకు ఇనస్పెక్టర్ గా వేశారు.

ట్రాఫిక్ శాఖ ఏర్పాటు

కర్నూలు, మార్చి 18: రాజధాని నగరంలో ప్రత్యేక ట్రాఫిక్ శాఖను నిర్మించటానికి ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందుకుగాను అదనంగా ఒక సార్జంటును, 2 హెడ్ కానిస్టేబులనూ, 25మంది కానిస్టేబులనూ అదనముగా నియమిస్తారు.

పార్లమెంటు సభ్యులకు జీతం: భత్యం

లాబీవర్గాల భావన

న్యూఢిల్లీ, మార్చి 18: ఇకముందు పార్లమెంటు సభ్యులకు జీతంగా నెలకు 400 రూపాయలు, అలవెన్సుగా రోజుకు 15 రూపాయలు, రెండు రెండవ తరగతి, ఒక మూడవ తరగతి యాత్ర ద్వారతో కాంపిమెంటరీ రైల్వే పాసులు లభిస్తవని లాబీలలో అనుకుంటున్నారు. ఢిల్లీలో తమకు వసతి కల్పించాలనని పార్లమెంటు సభ్యులు కోరుతున్నకోర్కె అంగీకరించబడే అవకాశంలేదు. సభ్యులకు ముట్టే నెలజీతానికి, అలవెన్సుకు రాబడి పన్ను వుండదు.

ఇప్పుడు సభ్యులకు రోజుకు 40 రూపాయలు అలవెన్సు తమ నివాస స్థానమునుంచి ఢిల్లీకి 1-3/5 మొదటి తరగతి ఛార్జి లభిస్తున్నది వారి అలవెన్సుపై రాబడిపన్ను లేదు.

ఇంగ్లండులో పార్లమెంటు సభ్యులకు జీతాలు హెచ్చించే సూచనలు, పింఛనులు యిచ్చే సూచనలు విచారణలో వున్నాయి.

భారతి పార్లమెంటు సమావేశము సంవత్సరంలో ఆరునెల్లు జరుగుతుందని ఊహిస్తే యిప్పుడు వారికి సంవత్సరానికి 7320 రూపాయల అలవెన్సు ముట్టుతూ వుండగా, ఇకముందు సంవత్సరానికి 7540 రూపాయలు ముట్టుతవి. మూడు కాంపిమెంటరీ పాసులు యిచ్చే సూచన విమర్శలకు గురికావచ్చు. (స్వ. వి.)

టిబెట్ నేపాల్ సంధి

ఖాట్మండూ, మార్చి 18: నేపాల్‌తో టిబెట్ పూర్వం చేసుకున్న సంధి హక్కులను ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా నేపాల్ ప్రభుత్వం తిరిగి పరిశీలిస్తుందని నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ దిలీరామన్ రెగ్మీ ఇవాళ పత్రికావిలేఖరులతో అన్నారు.

(ఈ సంధి ఇరుదేశాలకు 1857 లో జరిగింది)

1951 లో చైనా టిబెట్ ఆక్రమించుకున్న తరువాత టిబెట్ విదేశ వ్యవహారాలను చైనా నిర్వహిస్తున్నందువల్ల, పూర్వం చేసుకున్న సంధి హక్కులను ఇప్పుడు తిరిగి పరిశీలించడానికి నేపాల్ ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన వివరించారు.

టిబెట్ ప్రభుత్వం అరెస్టుచేసిన ఇద్దరు నేపాలీ ఖైదీలపైనా విచారణ జరపడానికి, 1857 స

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1954 సం॥ మార్చినెల 21-వ తేదీ, ఆదివారము

పెద్దకథ

కరగిపోయిన కలలు

— శ్రీ వీరుభొట్ల సత్యనారాయణ మూర్తి —

2

[గతవారం తరువాయి]

ఐదున్నరమాసాలు నీతిమీద నావలా నాగరత్నం జీవితం తేలిగా గడిచి పోయింది. కాని అవదున్నర మాసాల అనంతరం ఆమె జీవితంపై పైశాచిక దాడితో దురదృష్ట జీవితి గ్రహణం బట్టసాగింది.

టెన్నిస్‌లోగాని క్రికెట్‌లోగాని ఈడు తీసికలేరని అనిపించుకున్న మా మళయాళీ స్నేహితుడు నాదమునిని సైతం ఉపయోగించి పారికే కోటేశ్వర్రావు జనితిలో మృత్యేభియంకరతీయంగా చోటు చేసుకుంది. ఖర్గపూరులో పనిచేస్తూన్న అతిని అన్నగారు చదువు మాన్పించి తీసికెళ్లిపోయారు అతిన్ని. తిర్వాతి రెండు నెలలు ఆమె ముఖంలో ఉత్సాహం కనిపించలేదు. చైతన్యం చచ్చిన నిర్జీవమైన చూపులతో కుండెని చీల్చేసే విషాద ప్రతిమలా ఆమె కనిపించ సాగింది. ఆమెతో మాట్లాడ్డం ఆరోజుల్లో.

వాపికి తనానికి నేనే నిందించుకున్నాను.

కోటేశ్వర్రావు వెళ్లిపోయాక నా రూమ్ బావురుమంటూన్నట్లు నాకు కనిపించసాగింది. చలపతి నేనేం చెయ్యాలనో ఆగదిలోంచి వెళ్లి పోయ్యాడు.

ఓరోజున లెక్చరింగ్ టైములో మళ్లీ నాగరత్నానికి ఓపార్సిల్ వొచ్చింది. ఇంటర్వల్‌లో ఏప్పుడు తుందెమో అనే ఆతిథ్ ప్రతివాడు కిళ్లల్లో కట్లుపెట్టి చూడ్డం మొదలెట్టాడు. కాని ఆమెదాన్ని విప్పలేదు ఏమిటని ప్రశ్నిద్దామనుకున్నా, నేను ఆలోచకకు యాపం యివ్వలేక పోయాను.

అందరూ అభిలషించినట్లు ఆమె దాన్ని విప్పలేదు. చలపతి మాత్రం పనిగట్టుకుని ఆ డాళ్ళ పెయింటింగ్ రూమ్ దగ్గిరికెళ్లి ఇళలడే పాలి పోయిన ముఖంతో అంతర్ముఖుడ్ని చూస్తూన్న కిటికీ తలుగోడ్డాడు. చేతిలో ఏదో ప్రేరామ చంద్రమూర్తిగారు రాలేదు. ఆపళ్ళి కొంచెం లేటయింది. ఆకౌన్ప సమయం వ్యర్థంగా పోవ్వని ఘనులు ఏడురుగా నిరమ బుడిపెట్టు నిడిని కలుగు చెప్పుకుంటోన్నమణి, లోబ్రాడైమండ్, (నాగరత్నానికి ఆ ఏడు పేరుపెట్టి క్రూరుపైనపంతో పాన్ని అందుమూలంగా నా పోదురులు పొండ్ బాళు) స్వర్గరసుమారి అని పిలిచి చేష్టలతో ఇకిలింపులతో పకిలింపులు ఇంకా యితిరహోవిభాధి చేష్టల్తో ఆమెను బాధించారు.

ఆ అపహాస్యం పన్ను తీవ్రంగా బాధిస్తోంటే నిస్సహాయ దృక్కులను మాత్రం వాసల్లటు, శూన్య నేత్రాలు ప్రసరిస్తోన్నవి. ఆపార్టిల్‌లో వున్న వొస్తువును గురించి తెలుసుకోవాలనే బలీయమైన ఆ కౌంక్ష నా హృదయంలో కూడా రేకెత్తింది.

యింత రూమ్‌లో కూచుని ఏదో కొన్ని చెత్తి పుస్తకాలు పజేసుకుంటే కిటికీ చువ్వల్లోంచి అళగా చూస్తున్నాను. మనస్సులో లెక్క లేనన్ని అలోచనలు పొముల్లా పెనవేసుకుని గాలుల్లా పరుగులు పెడుతున్నాయి. నేనేం చేశానో చిన్నారావ్ రూమ్‌లోకి వెళ్లిపోయాడు చెలపతి?... నా హృదయంలో అర్థ భాగంగాయుంటే కోటేశ్వర్రావ్ బాగానే గదిలోని ప్రతి వొస్తువు దుఃఖిస్తున్నట్లే కనిపించింది.

పక్కరూముల్లో ఉండే శివానందమూర్తీ నాదమునీ, చిన్నారావూ చెలపతీ రూకొసువాడే అయిన శ్రీనివాసరావు గదిఉండే వీధిలోకి మారితారట. అవిషయం చెంగిలా మనస్సు బాధపడ్డాయి.

ఒక్క పారం లే ఒక్కసారి కాబోలు కోటేశ్వర్రావు ఖర్గపూరు వచేక నాగరత్నం నాగదిలోకి వొచ్చింది. ఆకళేనించీ చలపతి నా గదిలో ఉండడం మానివేశాడు. పక్క గదిలో కెళ్లిపోయాడు.

పలిపేసేసినట్టు ఆగదిలోని, జనమంతా నామీద విషంకక్కి చూపుల్తో భీకరంగాచూస్తూ గుటలు మూరారు. నాజీవితంలో నాళికు నేనేం చెయ్యరాని అపకృతి చేశానో తెలిక నా దురదృష్టాన్ని లిట్టుకుని యిధారితి గా బతుకుని ఈడ్చిదిస్తున్నా.

ఇలా ఆలోచనల్లో పడున్నప్పుడు అనూన్య శ్రద్ధతిని ఆతితో చీల్చుకు వొస్తూన్న వొక అస్పష్ట స్వరం దీనంగా లేపింది. అకస్మాత్తుగా నిద్రలోంచి లేచినట్టు కళ్లనులుముకుని తిలు ప్రతీశాను.

నాగరత్నం యాంత్రికంగా నా పక్కకి ఒత్తింది. అవస్థ తేలబోయి చూశాను. అపె చైతన్యం వచ్చినట్టు లాకుర్చీలో శరీరాన్నితో నింది. ఆమె ముఖం పాలిపోయింది. ముఖంలో పుత్సాహం, తెలిపీ చిలిపి తనమూ అంతర్హితం అయాయి. ఆమె ముఖం మీద నిరాశ, గూడుకట్టుకుందని గమనించాను.

ఆ పాలిపోయి, తెల్లటి వేదనాభరంతో బరువెక్కిన రెప్పలకింద నీడలుచూస్తో "మణీరాలేదే" అన్నాను కొంచెం జంకుతూనే.

ఆమెపాడిగా సగంవిచారం మిశ్రితమైన కిబురిహితమైన నవ్వునవ్వింది. ఆనవ్వులో నెలనించి ఆమె బతుకులోని ప్రతి పేకనులో ఊట బావిలో ఊరే నీటిలా, కుప్పలుగా పోగైన నిరాశా నిస్పృహలు ఊహా మాత్రంగా కనిపించినవి.

కొన్నిక్షణాలు మా యిద్దరి మధ్య మౌనం వేళ్లాడింది. తిరువాతి నాగరత్నం "నావేపైనా చూడ్డం మానేశారా" అంది బలవంతంగా మొహం మీదికి నవ్వు తెచ్చుకుని

"నుండెలేక"

దెయ్యాన్నా?"

"మటూ దెయ్యాలు ఘారాలేస్తోన్న ప్రదేశం భియంకరం కాదూ?" ప్రత్యుత్తరంలోని భావం గ్రహించి "పెద్దలు గోడలెక్కడం తెయని భయమా" అంది స్వరాన్ని కొంచెం హెచ్చించి

"ఈవధవలు చెయ్యగలిగేదంతేగా"

"కోటేశ్వర్రావ్ ఎలా వీరి చేతికి అటబడుతువై గోడలెక్కాడో చూశారా"

ఆమె రెండుక్షణాలు చీర చెరగు నోట్లో పెట్టుకుని నిశ్శబ్దంగా దుఃఖించింది. "జీవితపవనదిలో తృప్తిగా నవ్వుతూ కుభాకాంక్షలతో పంపిన ఈ గాజులజతి చూశారా."

ఆమె చేతులోని రెండు గాజులు బంగారు తీగెల్లా మెరిసిపోయాయి. ఆ వెలుగులో నవ్వుతోన్న కోటేశ్వర్రావు అమాయకపు పెదవులు కనిపించినట్టయ్యాయి.

"ఇవేనీకూ కోటేశ్వర్రావుకూ గల తెంపలేని పరస్పరాత్మీయతు విశదాన్ని బంధాన్ని సూచించే పాత్రలు" కొంచెం వొణుకుతోన్న స్వరంతో అన్నాను.

"ఇవా కోటేశ్వర్రావుని చూసే యోగం మనకులేదనుకుంటాగా?"

అంగీకారసూచకంగా ఆమె తల ఆడించింది.

"రెండుకోణాల్లో స్వర్గం లో..." తిరువాతి మాటని దుఃఖం మింగేసింది.

ఐదునిముషాలు బరువుగా గడిచాయి నెమ్మదిగా కళ్లెత్తి నావైపు చూసింది. ఆకళ్లల్లో నవ్వులేదు. విచారమేఘాలు ఆవరిస్తున్నాయి. ఆముఖంలో నిరాశ శాశ్వత ఆవాసం ఏర్పరుచుకుంది.

ఇంతలో "ఫస్" మని చప్పుడు చేస్తూ పక్క గదిలోకి తుఫానులా ప్రవేశించాడు శివానందమూర్తి, నీడలా పక్కనే చిన్నారావు. శకునిలా నాదమునీ.

నాగరత్నం నుదిటిమీద చిరుచెమటపట్టింది. "ఇంటికి వెళ్లాలేమో, చాలా సేపైంది" గుసగుసగా అన్నాను.

అవునన్నట్టు తలూపి నిశ్శబ్దంగా చీకట్లోకి మెరుపులా పారిపోయింది నాగరత్నం.

* * *

ఆ మెఘజాలు కదిపింది.

అవ్యక్తి కళ్లతో నే ఛాయామాత్రంగా నవ్వుతూ "ఆ దరిద్రుడు భాస్కర్రావుతో నీకు స్నేహం ఏమిటి?" అన్నాడు ముఖంలో గర్వాన్నీ, ధీరునీ కనబరుస్తో

"నోరుముయ్యండి" ఆమె పెదవులు ఉరిమాయి.

అలలను చూస్తూన్న నాకు ఆమాటలు వినిపించాయి. చిన్నారావుతో నాగరత్నం మాటాడుతోంది. నాదమునీ పక్కనే వున్నాడు.

నా ఆత్మగోడు నాకు తెలీకండానే ధిక్కారంపొంది. నా మొహం వాలిపోయింది. శరీరం కంపించింది. నా కళ్లని నేనే నమ్మలేకపోయాను: మనస్సులో కమ్మేస్తూన్న అనుమానపు ఆవరికను నాహృదయం ఛేదించలేక పోతున్నది.

"నువ్వు ఎస్ అను" అరిచాడు నాదమునీ సిగరెట్ పీలుస్తో భుజాలు ఆళగా ఎగరేస్తో తృప్తిగా ఆ మెకళ్లల్లోకి చూస్తూ "ఊ అనూ" అన్నాడు మృదువుగా ప్రశాంతంగా చిన్నారావ్.

దిక్కులన్నీ కళ్లకు నూన్న చక్కటి చీకటి పన్ను మింగేసాం పడమే కాకుండా నానాళి నాళాన్ని వేయి చేతుల్తో పిసికేస్తూన్న టయింది. ధియాలు, సంకేహాలు, నిరాశలు మూకవుమ్మడిగా మెదడులో విప్లవసంఘర్షణ చేలరగజేశాయి.

ఎలా తీసికళ్లాయో నా కాళ్లు నా కూడా వడిపించుకోలాయి.

* * *

ఇదంతా చిన్నారావ్ వేసిన పథకం కుట్రపన్ని ఇలాగే పడిన నాగరత్నం మళ్లీ ఏరి జిస్టర్డ్ పార్సిల్ వొచ్చింది. ఈ మూడునెల్లలో జరిగిన కొత్తసంగతి ఒకటుంది.

"విజయాలక్ష్మి" అనే ఓ మేడలో నాతో సహా నాదమునీ చిన్నారావూ ఉంటూన్నారు. పక్కగదిలో శివానందమూర్తీ, చలపతీ, శ్రీనివాసులూ వున్నారు.

3

మేవతి అన్నపూర్ణమ్మకి ప్రాణం మీదికి వొచ్చిందని తిమ్మడు రాసిన టెలిగ్రాం అందుకుని ఉన్నపళంగానే వెళ్లేరాను. రెండురోజుల్లో ఆమెకు జబ్బు నిమ్మళించింది. తిరిగి ఇంటికి నేను వొచ్చేసరికి చిన్నారావు నన్ను "గాజుల సంగతి తెలీదూ" అని అధికారపూర్వకంగా ప్రశ్నించడమూ నేను దానికి తెగ్గటుగానే ప్రత్యుత్తరం యివ్వడం జరిగేయి.

చాలా కౌలంగా ఆమె అంటే నాక్కూడా అనురాగం వుందని గ్రహించిన చిన్నారావు నేను ఆమెని వాంఛిస్తోఅలా పార్సిల్ పంపానే ఆధారంలేని అపనమ్మకం పట్టుకు వేళ్లాడుతో నామీద కోపం కుమ్మరించాడు. అంతేగాని భుజాలూ భుజాలూ కలుపుకుని వొకరినొకడు వొరుసుకుంటూ నడిచిన బాల్యనా మిత్రిబృందంమీద కనీసం హృదయపు అట్టడుగునైనా అతనికి అనుమానం పొటమరించలేదు.

నెలనించి శివానందమూర్తీ చలపతుల సాహచర్యం ఒడిలిపోతూ నాదమునీ చిన్నారావుల స్నేహిత్యం అభివృద్ధి చెందుతో ంది. నా మీద ఆవాడు ఉరిమిన చిన్నారావుకీ నాకూగల స్నేహిత్యం స్టేషన్ బాటన రైలుకీ స్టేషన్‌కీ మధ్యగల దూరంగా విడిపోయింది.

మా యిద్దరికీ మధ్య గంభీరమైన అగాధం ఏర్పడ్డది.

ఆ గదివిడిచిపోవాలనుకున్నాను. కాని ఎందుకో అక్కడే వుండిపొయ్యాను. చిన్నారావూ, నాదమునీ ఒంటరిగా గుసగుసలాడుకుంటూన్నప్పుడు నల్లని భయం నన్నావరించేది.

కోపంతో వడెక్కి అరుణిమ దాల్చిన కళ్ళతో వాళ్లిద్దరు నిర్వికారంగా నిరీక్షిస్తూ నిస్పృహయంగా దూసివాణ్ణి కోటేశ్వర్రావ్ లేప్పుడు ఆవేళ నాగరత్నం మా రూమ్‌కి వచ్చి ఎప్పుడు ఆవలట విశాలమైన మెరిసే కళ్లు దూసేవారికి హృదయం ఏవో తీయని భావాలచే పులకాంకురధరితమైనది తియ్యని నవ్వునవ్వే ఆమ్మదు వైన గుండ్రని ముఖం వాలో తీరని వాంఛలను వెన్నుతట్టిలేపింది. ఆ కోరికల తీవ్రతతో ప్రభావం నాపై కొంతి కాలం ఉంది.

కాని కోటేశ్వర్రావ్ ఈ పాడు జీవితంనుంచి నిష్క్రమించాక నా బతుకు మలుపు తిరిగిపోయింది. నాగరత్నం జీవితంతో నా జీవితానికిగల పరస్పర సంబంధం మధ్య ఇన్నాళ్లనించీ వుండే వాంఛ పుటుక్కున తెగిపోయింది. పరిపంపత్సరాల క్రితం నెలలో పెళ్లిచేద్దాం అనుకుంటూండగా నవ్వుతూ నే ఈ లోకానికి దూరం అయిన చెల్లాయి కొమారక్షి ప్రతిబింబం నాగరత్నంలో ప్రస్ఫుటంగా నా మనసికి నేత్రాలముందు గోచరించింది.

నాదమునీ ఎంతో మంచివాడుగా కనబడినా, అతిని దొంగకళ్లలో కోరికంతా ఇటుకు నాగరత్నం కళ్లల్లోకి గుచ్చిగుచ్చి చూశేవాడు. అతిని మనస్సులో నీడల్లో మెదిలే కోరికలున్నాయని అతిని చూపులు సూచించేవి. కాని ఎవరిపై అతిను తిన మనస్సును లగ్నం చేస్తున్నాడనో నేను అనవసరంగా పండెహించక కదలని నిశ్చయానికి వొచ్చాను. నాగరత్నం దర్శనమే నాదమునిని వొక ఉన్మాద సుఖావస్థలోకి లాక్కు వెళ్ళేది.

ఈ పంగతి ఎప్పుడూ గ్రహించనిది చిన్నారావు మనస్తత్వాన్ని చూస్తే జాలేసేది. స్నేహితుణ్ణి దేవునితో సమానంగా నమ్మే సుస్వభావం వొక్కటే చిన్నారావులో వుంది. అదే అతినిలోని ఒక్క బలహీనత... అంచేతే ఆవేళ బీచివొడువు వాదమునీ నాగరత్నంనైపు చూసిన చూపులోని దాహాన్ని గ్రహించాను.

కోటేశ్వర్రావూ నేనూ నాగరత్నం మా గదిలోకి వొంటరిగా వొచ్చినప్పుడు జాగుణి గురించి ప్రశ్నించేవాళ్ళం. బాధారణంగా నాగరత్నం మా గదిలోకి వొంటరిగా వొచ్చేది కాదు. ఆమె వెంటే నీడలా నాగమణి వుండేది. శరీరాలు వేరయినా ఒకే హృదయంతో నేను కోటేశ్వర్రావూ ఎలా మెలిగేమో అలానే నాగమణి నాగరత్నం ప్రగాఢ స్నేహంతో మెలిగేవాళ్లు.

కోటేశ్వర్రావు జీవితంలోని చరమాంక సంలగ్నాంతరం చిన్నారావుతో నాగరత్నం పరిచయవాంఛి ప్రస్తావనానంతరం మణి వంరు కోగాని నాగరత్నాన్ని ఏవగించుకోవారంభించింది.

కుటుంబ విషయికంగా నాగరత్నం బలహీనమైన ఆర్థికోపద్రవగల కుటుంబంలోని పిల్లు. చన్నతనంలో నే మాతృమూర్తి అనుగతి ప్రేమపుర్వకుండు బవాన్నగాని, తండ్రి అస్వస్థ హృదయంలో నిరుపించడంగాని అనుభవించలేదు. విద్యాధికురాలైన పెద అమ్మగారి కొత్తపంగతి ఒకటుంది.

"విజయాలక్ష్మి" అనే ఓ మేడలో నాతో సహా నాదమునీ చిన్నారావూ ఉంటూన్నారు. పక్కగదిలో శివానందమూర్తీ, చలపతీ, శ్రీనివాసులూ వున్నారు.

3

మేవతి అన్నపూర్ణమ్మకి ప్రాణం మీదికి వొచ్చిందని తిమ్మడు రాసిన టెలిగ్రాం అందుకుని ఉన్నపళంగానే వెళ్లేరాను. రెండురోజుల్లో ఆమెకు జబ్బు నిమ్మళించింది. తిరిగి ఇంటికి నేను వొచ్చేసరికి చిన్నారావు నన్ను "గాజుల సంగతి తెలీదూ" అని అధికారపూర్వకంగా ప్రశ్నించడమూ నేను దానికి తెగ్గటుగానే ప్రత్యుత్తరం యివ్వడం జరిగేయి.

చాలా కౌలంగా ఆమె అంటే నాక్కూడా అనురాగం వుందని గ్రహించిన చిన్నారావు నేను ఆమెని వాంఛిస్తోఅలా పార్సిల్ పంపానే ఆధారంలేని అపనమ్మకం పట్టుకు వేళ్లాడుతో నామీద కోపం కుమ్మరించాడు. అంతేగాని భుజాలూ భుజాలూ కలుపుకుని వొకరినొకడు వొరుసుకుంటూ నడిచిన బాల్యనా మిత్రిబృందంమీద కనీసం హృదయపు అట్టడుగునైనా అతనికి అనుమానం పొటమరించలేదు.

నెలనించి శివానందమూర్తీ చలపతుల సాహచర్యం ఒడిలిపోతూ నాదమునీ చిన్నారావుల స్నేహిత్యం అభివృద్ధి చెందుతో ంది. నా మీద ఆవాడు ఉరిమిన చిన్నారావుకీ నాకూగల స్నేహిత్యం స్టేషన్ బాటన రైలుకీ స్టేషన్‌కీ మధ్యగల దూరంగా విడిపోయింది.

మా యిద్దరికీ మధ్య గంభీరమైన అగాధం ఏర్పడ్డది.

ఆ గదివిడిచిపోవాలనుకున్నాను. కాని ఎందుకో అక్కడే వుండిపొయ్యాను. చిన్నారావూ, నాదమునీ ఒంటరిగా గుసగుసలాడుకుంటూన్నప్పుడు నల్లని భయం నన్నావరించేది.

కోపంతో వడెక్కి అరుణిమ దాల్చిన కళ్ళతో వాళ్లిద్దరు నిర్వికారంగా నిరీక్షిస్తూ నిస్పృహయంగా దూసివాణ్ణి కోటేశ్వర్రావ్ లేప్పుడు ఆవేళ నాగరత్నం మా రూమ్‌కి వచ్చి ఎప్పుడు ఆవలట విశాలమైన మెరిసే కళ్లు దూసేవారికి హృదయం ఏవో తీయని భావాలచే పులకాంకురధరితమైనది తియ్యని నవ్వునవ్వే ఆమ్మదు వైన గుండ్రని ముఖం వాలో తీరని వాంఛలను వెన్నుతట్టిలేపింది. ఆ కోరికల తీవ్రతతో ప్రభావం నాపై కొంతి కాలం ఉంది.

కాని కోటేశ్వర్రావ్ ఈ పాడు జీవితంనుంచి నిష్క్రమించాక నా బతుకు మలుపు తిరిగిపోయింది. నాగరత్నం జీవితంతో నా జీవితానికిగల పరస్పర సంబంధం మధ్య ఇన్నాళ్లనించీ వుండే వాంఛ పుటుక్కున తెగిపోయింది. పరిపంపత్సరాల క్రితం నెలలో పెళ్లిచేద్దాం అనుకుంటూండగా నవ్వుతూ నే ఈ లోకానికి దూరం అయిన చెల్లాయి కొమారక్షి ప్రతిబింబం నాగరత్నంలో ప్రస్ఫుటంగా నా మనసికి నేత్రాలముందు గోచరించింది.

నాదమునీ ఎంతో మంచివాడుగా కనబడినా, అతిని దొంగకళ్లలో కోరికంతా ఇటుకు నాగరత్నం కళ్లల్లోకి గుచ్చిగుచ్చి చూశేవాడు. అతిని మనస్సులో నీడల్లో మెదిలే కోరికలున్నాయని అతిని చూపులు సూచించేవి. కాని ఎవరిపై అతిను తిన మనస్సును లగ్నం చేస్తున్నాడనో నేను అనవసరంగా పండెహించక కదలని నిశ్చయానికి వొచ్చాను. నాగరత్నం దర్శనమే నాదమునిని వొక ఉన్మాద సుఖావస్థలోకి లాక్కు వెళ్ళేది.

ఈ పంగతి ఎప్పుడూ గ్రహించనిది చిన్నారావు మనస్తత్వాన్ని చూస్తే జాలేసేది. స్నేహితుణ్ణి దేవునితో సమానంగా నమ్మే సుస్వభావం వొక్కటే చిన్నారావులో వుంది. అదే అతినిలోని ఒక్క బలహీనత... అంచేతే ఆవేళ బీచివొడువు వాదమునీ నాగరత్నంనైపు చూసిన చూపులోని దాహాన్ని గ్రహించాను.

కోటేశ్వర్రావూ నేనూ నాగరత్నం మా గదిలోకి వొంటరిగా వొచ్చినప్పుడు జాగుణి గురించి ప్రశ్నించేవాళ్ళం. బాధారణంగా నాగరత్నం మా గదిలోకి వొంటరిగా వొచ్చేది కాదు. ఆమె వెంటే నీడలా నాగమణి వుండేది. శరీరాలు వేరయినా ఒకే హృదయంతో నేను కోటేశ్వర్రావూ ఎలా మెలిగేమో అలానే నాగమణి నాగరత్నం ప్రగాఢ స్నేహంతో మెలిగేవాళ్లు.

కోటేశ్వర్రావు జీవితంలోని చరమాంక సంలగ్నాంతరం చిన్నారావుతో నాగరత్నం పరిచయవాంఛి ప్రస్తావనానంతరం మణి వంరు కోగాని నాగరత్నాన్ని ఏవగించుకోవారంభించింది.

కుటుంబ విషయికంగా నాగరత్నం బలహీనమైన ఆర్థికోపద్రవగల కుటుంబంలోని పిల్లు. చన్నతనంలో నే మాతృమూర్తి అనుగతి ప్రేమపుర్వకుండు బవాన్నగాని, తండ్రి అస్వస్థ హృదయంలో నిరుపించడంగాని అనుభవించలేదు. విద్యాధికురాలైన పెద అమ్మగారి

(6-వ పేజీ చూడుడు)

సీరియల్ ★ రచన:- ఫిరోజ్‌చంద్

పంజాబ్ కేసరి

—15— లాలా లజపతిరాయ్

1905 వివరి భాగంలో (కాశీ కాంగ్రెస్) కాంగ్రెస్‌లో ఛాయామాత్రంగా పొడనూపిన తీవ్రవాద ధోరణి 1906 లో మరింత విస్పష్ట రూపాన్ని దాల్చింది. ఇటు విప్లవ ధోరణి యెంతగా విజృంభించిందో అటుప్రభుత్వ వర్గాలలో అంతే మేరకూ దమన నీతిని ప్రయోగించాలనే కక్ష పెరిగింది.

పంజాబులో లెఫ్టినెంటు గవర్నర్ సర్ ఇబెట్‌సన్ ప్రవేశపెట్టిన 'వ్యవసాయక లాసనాలతో' కల్లోలం బయలు దేరింది. ఈవ్యవహారాన్నంతా విమర్శిస్తూ లజపతిరాయ్ పంజాబీలో వ్యాసాలువ్రాస్తూ వుండేవారు ఈ ప్రజోద్యమాన్ని లజపతిరాయ్ జాగ్రతగా పరిశీలించుతున్నా, తాను మాత్రం, స్వయంగా ఎట్టి ప్రధాన భూమికనూ వహించలేదు. ఈ ఉద్యమాన్ని నడుపుతున్న ప్రధానవ్యక్తి, 'భారతమాత' సంఘానికి చెందిన శ్రీ అజిత్ సింగ్ గారు. ఆ సంవత్సరం పంజాబులో జరిగిన ప్రధాన సంఘటనలు లాహోరు దొమ్మీకేసు, పిండీ న్యాయవాదుల అరెస్టూ దానిఫలితంగా వచ్చిన ప్రజల తిరుగుబాటు, 'పంజాబీ' పత్రికకేసు, గోఖలేగారి పంజాబు పర్యటన, ల్యాల్‌పూర్‌లో అజిత్ సింగ్ ఏర్పాటుచేసిన బహిరంగ సభ, ఆసభలో లజపతిరాయ్ ప్రసంగం, వాటన్నిటిని పూర్తిగా వివరించటానికి అవకాశంవుండదు గనుక వదలివేస్తున్నాం. కాని ఒకటి మాత్రం మనం గుర్తుంచుకోవలసి వుంది. 'పంజాబీ' పత్రికపై విధించిన శిక్షలతోనూ, పిండీకేసు వ్యవహారంతోనూ, ప్రభుత్వం దమననీతి విధానాన్ని అనుసరించ బోతున్నదనే విషయం విస్పష్టమైనాయింది.

ఈచిలిపితనాని కంతకూ కారకుడైన అసలువ్యక్తి, యింకా స్వేచ్ఛగా తిరుగుతునే వున్నాడు; ఇంకా యెంతో కాలం అలా అటలు సాగవు. గోప్పబిటిషుఅధికారిబ కాయన (ప్రధాన న్యాయస్థానంరిజిస్ట్రారు) ప్రసిద్ధ న్యాయవాది శ్రీ బావర్ గారితో అన్నారు. ఆయన కేర్కొన్న చిలిపి వాడు మన లజపతిరాయ్ గారే.

ఇతిరత్రా అభిజ్ఞవర్గాలనుంచి కూడా ఇలాంటి వరుసూనాలు కొన్ని అందుతూనే వుండేవి. ముఖ్యంగా ల్యాల్‌పూర్ ప్రసంగాన్ని అధికార వర్గాలు జాగ్రత్తగా పరిశీలన చేస్తున్నట్లు తెలిసింది.

అధికార వర్గాలకు అతి సన్నిహితుడైన ఒకవ్యక్తిద్వారా యింతకంటే రూఢియైన వార్తకూడా తెలిసింది. 'నా మ్ ధారీ సిక్కు సంఘ' వ్యవస్థాపకుడైన 'భాయిరామ్‌సింగ్' గారికి ఎట్టిప్రమాదం తటస్థించకూ డదేప్రమాదం లజపతిరాయ్‌కి రానున్నట్లు తెలిసింది. 1872 లో భాయిరామ్‌సింగ్ అనుయాయులను 50 మందిని కాల్చివేసి, ఆయన్ను విచారణలేకుండా, 1818 రెగ్యులేషన్ 5 చట్టంక్రింద, బర్మాకుదేశాంతరం పంపించివేశారు. అనంతరం ఆయన సంగతి యేమయిందో యెవరికీ తెలీదు.

* * *

మే 9 వ తేదీ, లజపతిరాయ్ తన ఆఫీసుగదిలో కూర్చుని వ్రాసుకుంటున్నారు. లాలామన్సారాజ్ లోపలికి వచ్చి, ఆయన్ను, ఒక తోటబిందుకు రావలసిందిగా పిలిచారు. తినకు పనివున్నదనీ అలాంటిబిందు ఖనోదాలలో కొలక్షేపం చేయగల మనస్థితిలో లేననీ చెప్పి ఆయన్ను పంపివేశాడు, తోడుకు వచ్చినవిని పనివుండి బండి కూడా నిద్దం చేసుకుని బయలు దేరబోతున్నాడు. ఇంతలో నౌకరు లోపలికి వచ్చి 'తిమలోపం రావలో యిద్దరు వ్యక్తులు వాకిట్లోవున్నారు' అని చెప్పాడు. లజపతిరాయ్ బయటికి వచ్చేసరికి అవార్కులీ పోలీసుఖాళాకి చెందిన ఇన్‌స్పెక్టర్ గంగారామ్, వగిరి పోలీసుఖాళకు చెందిన రహీమత్ ఉల్లా ఇద్దరూ, వారిల్లో కనుపించారు. ఇద్దరూ బ్రేడెబ్బులో వున్నారు. 'కమిషనర్ గారూ, డిప్యూటీకమిషనర్ గారూ, అవసరంగా మీతో మాట్లాడాలని ఎదురుచూస్తున్నారు. దయచేస్తారా' అని అడిగారు.

లాహోరు కమిషనర్ నాయకులను దినదినం పిలిపించుతూవుండటం శాంతిరక్షణ విషయంలో తొడ్డుపడలేనిదిగా వారిని అభ్యర్థించుతూ వుండటం మామూలుగా జరుగుతో ంది. అలాంటి పనో కాబోలునని లజపతిరాయ్ అనుకున్నారు.

'కోర్టులో పనుండి వెడుతున్నాను. కమిషనర్ గారిని తిరువాతి వచ్చి కలుసుకుంటా మని వాళ్లతో అన్నారు. 'కమిషనర్ గారు మీకోసం కూడా వేచివున్నారు. ఎంతో సత్వరమైనదట. మీరు వెళ్లకపోతే మీ ఇష్టం. మేమేమీ చేయలేము' అని వాళ్లు సమాధానం చెప్పారు.

వాళ్లతోందరచాసి లజపతిరాయ్‌కి దీకరించాడు.

ఆదే చట్టాన్ని పురస్కరించుకొని భాయీ రామ్‌సింగ్‌కు విస్థితిని కలిగించారో అదేస్థితిని లజపతిరాయ్‌కికూడా కల్గించటానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఇక లేలవలిందల్లా 'నాంధారీ' గురువును పంపివటు బర్మాకు పంపుతారా మరెక్కడయినా పంపుతారా అన్నదే.

* * *

లజపతిరాయ్‌ని యిలా దేశాంతరం పంపించివేయాలనే నిర్ణయం జరగగల వాతావరణ మేనిటో కొంచెం పరిశీలించుతాం. 1857 విప్లవంనాటి భీతి భారతిజిలేంలోని ఆంగ్లో యిండియన్ పౌరులను పీడకలలా పట్టుకుంది. 1907 వచ్చేవరికి జిలేంలో రాజకీయ చైతన్యం ప్రబలుతూ వుండటంతో ఈ పీడకల వారిని మరింత కలవరపెట్టడం జరిగింది. 1857 మాదిరుగానే సైనికులూ, జనమూ కూడా కలిసి తిరుగుబాటు చేస్తారనీ, కల్లోలం జరుగుతుందనీ కంగారుపడటం ప్రారంభించారు.

లాహోరు ఆంగ్లో యిండియన్ దినపత్రిక రాజకీయాలతో కోర్యంపెట్టుకుని చదువుకొన్నవాళ్లే ఎంతోమంది కొరడాలతో కొట్టాలని వ్రాసింది. తూరకం వ్రాతలుచూసి ఆంగ్లేయులలో పెద్దమనుషులనయినవారికి కూడా చాలా చిరాకు కలిగింది. ఆంగ్లో యిండియన్ పత్రిక ధోరణిని ఖండించుతూ సి. ఎఫ్. ఆండ్రూస్ ఒక బహిరంగలేఖ వ్రాశాడు. అప్పటి ఆయన థిల్లీ సెయింట్ స్టీఫెన్ కాలేజిలో ప్రొఫెసర్ గా చేరి యెంతోకాలం కాలేదు కూడా. అనంతరం లాహోర్ దినపత్రికలో విఛాయిస్‌కూడా అలాగే అన్యమతిని ప్రకటించాడు. ఇల్లాంటివాళ్లే కాదు. లార్డ్ మింటోకూడా వైట్‌హాలుకు పంపిన తివఅంతిరంగిక వర్తమానాలలో ఈ పత్రిక వాతిలు 'సిగ్గుపడదగినంత చవుకబారు ధోరణిలోవున్నాయని వ్రాశాడు. కాని ఆ పేరుమీద శిక్షించటానికి పంజాబు ప్రభుత్వం అంగీకరించలేదు.

అగ్రహార రైతుల దుస్థితి

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య

శ్రీ మానికొండ సత్యనారాయణ శాస్త్రిగారు 14-3-54 తేదిగల ఆంధ్రపత్రికలో యీనాందారుల దుస్థితిని గురించి వ్రాసియున్నారు. యీనాందారులకు కౌంపెన్‌సేషన్ యిచ్చి యీనాంలనురద్దుచేయటమే వారి సలహా. యీ సలహాతో అందరూ యేకీభవించుచున్నారు. యిట్టి సలహా నే రైతుల తరఫునకూడా కొన్ని సంవత్సరములనుండి యివ్వబడుచున్నదా మన ప్రభుత్వము పాటించుట లేదు. శ్రీ సత్యనారాయణగారి వ్యాసమును పరికించి నచో రైతే హింసకుడని యీనాందారు పీడితుడని చిత్రించియున్నారు. యిది సత్యదూరము. స్వయముగా సేద్యముచేసికొనుచున్న యీనాందారులను గురించి యెవరికీ తగవులేదు. వారి భూములు వారి హక్కులు యే కొనసముద్వారా పోలేదు. సర్వాగ్రహారములను గురించి హెచ్చు వివాదములేర్పడినవి. సర్వాగ్రహారముల ఆయకట్టును పరిశీలించినచో ఆయకట్టును అంతినూ యీనాందారులు సేద్యము చేయుట లేదని స్పష్టపడగలదు. యీనాందారులు సాధారణముగా విద్యావంతులు, ఉద్యోగులు యిట్టివారు ఆయా గ్రామముల సేద్యముజోలికి యెన్నడు నూ పోయియుండలేదు. అగ్రహారం గ్రామములలో వారు యుండుటకూడా అరుదే: వారి సన్నదులను పరికించినచో సన్నదులు యిచ్చునాటికే ఆయా గ్రామభూములలో రైతులు సేద్యము చేయుచున్నట్లు కన్పించును. అందువల్లనే పిస్తువసూలు చేసుకొను హక్కును మాత్రమే రాజులు, జమీందారులు ప్రభుత్వమువారివల్ల అగ్రహారీకులకు యివ్వబడియున్నవి. శిస్తువసూలు చేసుకొనే హక్కుగలవాడు ఆటివారి హక్కునే యివ్వగలరు కాని, వారికి లేనిహక్కు యివ్వలేరుకదా. సన్నదులలో కూడా శిస్తు వసూలు చేసుకొనమనే అదిలో వ్రాయబడియుండును. అయితే అగ్రహారీకులు యీనాంకమీషన్ సమయంలో తిమ సన్నదులు తిరులబడిపోయినవనే సాకుతో రైతులతోనూ రైతుల హక్కులతోనూ నిమిత్తంలేకుండా తిమ సేటు మెంటులద్వారా భూములయందు హక్కు కూడా తిమకే కలదని, లేనిహక్కులను పంపాదించియున్నారు. ఒక వేళ కొన్ని సన్నదులలో భూమునూ హక్కు కూడా అగ్రహారీకులకే యివ్వబడినదని వ్రాయబడినమాట అవి చెల్లదగినవి కావు. రైతులేని గ్రామంలేదు. రైతులేని సేద్యపు భూమి లేదు. రైతు సేద్యపు భూమి, చేరుగలగ్రామం ఉ

పిచ్చి

వైద్యశాస్త్రమునకు గొప్ప సమస్య
సహజప్రకృతిలో మనుష్యుడు లేకుండుటే

పిచ్చి

* ఉడుపులు ధరించుటలోను, ప్రవర్తనలోను కొత్తదనము
* అయోమయపు చూపులు
* చింత, వ్యాకులము
* మతిమాంద్యము
* అస్వస్థవు తీర్మానములు
* స్వాధీనము తప్పియుండుట
* భ్రమ, పరధ్యానము, కలవరపాటు.

పిచ్చియొక్క లక్షణములు
ప్రపంచ ప్రఖ్యాత ఔషధమును సేవించి పైలక్షణాలను మొదటిలోనేతుడిచివేయండి.

నవరత్నకల్ప

రత్నాలు, రవలు, ముత్యాలు ఇంకా ముత్తింతో మిశ్రమి విలువగల రాళ్లతో తయారైనది

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్యవాచస్పతి కనిపెట్టినది, సేవింపుడు.

ఉచిత లిటరేచరుకు వ్రాయండి.

The Manager, NAVRATNA KALPA PHARMACY. Jullundur City. (India)
Grams: "Navratna" Phone: 401

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

(స్థాపితము : 1923)
ప్రధాన కార్యాలయం: మచిలీపట్టణం.

సీజను డిపాజిట్లు

మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీలయందును సీజను డిపాజిట్లు 30-6-54 తేదీకా గుజుస్తు యగునట్లు ఈ దిగువ నుదహరించిన వడ్డీ రేట్లకు 3 మాసముల పరిమితికి తీసుకోబడును.

1. రు. 1,000/-లు, ఆపైమొత్తములకు నూటికి పంకరు రు. 3 చొ॥న
2. రు. 5,000/-లు ఆపైమొత్తములకు నూటికి పంకరు రు. 3-4-0 చొ॥న
3. రు. 10,000/-లు ఆపైమొత్తములకు నూటికి పంకరు రు. 3-8-0 చొ॥న

ఏలేశ్వరరావు రామచంద్రమూర్తి,
ఎం. ఏ., బి. ఏ. ఐ. ఐ. బి.,
జనరల్ మేనేజరు.



గర్భాశయ వ్యాధుల పోగొట్టుటకు
* థెరాశోక
నరములు పటుత్వమునకు
* థెరాప్లెక్స్
(విటమిన్-బి-కాంప్లెక్సు)
ఏజంట్లు కావలెను. నాంపిల్సు, లిటరేచరు కోరిన పంపబడును.
థెరాప్యూటిక్ లేబరేటరీస్
కలకత్తా-4.



35 రో॥ సరిపోవు బే॥ మధుమేహ రోగులు, పక్షవాతపు బాధితులు: జ్యోతి మెడికల్ హాల్, విజయవాడ
గుడివాడ హనుమంతరావు, తెనాలి.
వర్మదాత మెడికల్ స్టోర్సు, గుంటూరు.



నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, తుంట్లి నపుంసకము హరించి బలము, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించును వర్షపాదము-20 తు॥ దస్తు రు. 3-4-0 పోస్టేజి 15 అ. పి. ఎ. ఏ. కంపెని, "ఆయుర్వేదవనమాజల" కొరిదేపి, నెల్లూరు జిల్లా.

కరగిపోయిన కలలు

(5-వ పేజీ తరువాయి)

4

ఏడాదితర్వాత రైల్లో మోరోజున ప్రయాణం చేస్తున్నాను. చుట్టూచీకటి మూటివితాలు ఎలాగూరాయో? నా దమ్ముని జాగరత్తన్ని ప్రేమిస్తున్నానని వంచించి ఆమెను ఓరోజున ఎక్కడో బలాత్కరించబోతే ఆమె నూక్కులు మానింది. తర్వాతి ఆమెజాడే నాకు తెలీదు.

ఉద్యోగంనిమిత్తం నాస్నేహితుడు వాసిన వుత్తరాన్ని పురస్కరించుకొని నేను ఖర్గపూరు వెడితే కోశేశ్వరావు అన్నే నాకు కనబర్చేడు.

జాగమణి హైకోర్టు ప్లీడర్ని పెళ్లి చేసుకుని మద్రాసులో ఉంటోందిట.

నాదమునికి మళియాళీదేశం వెళిపోయినట్టూఅక్కడఅతనుఓమళియాళీ కన్యను పెళిచేసుకొన్నట్టూ మొన్న ఇళ్లస్ట్రేటెడ్ వీక్లీవల్ల తెలీంది.

చిన్నారావు సంగతి తెలీదు. అతనికి వివాహం అయిందో లేదో అసలే తెలీదు.

శివానందమూర్తి త్రినివాస రావూ చెలపతీ ఎక్కడో ఉద్యోగాలు చేసుకుంటున్నారట. కోశేశ్వరావు జాగరత్తగా చిన్నారావులపేర్లు ఎలాగోడల పైకెక్కించి వాళ్లు తృప్తిపడ్డారో వాళ్ళ అంతరాంతరాల్లో మెదిలేఊహాలఅర్థమేమిటో ఆ వ్యక్తుల విచిత్రమనస్తత్వమేమిటో నాకు ఈనాటికీ బోధపడదు.

ఇంతవరకూ కొడిగడుతోన్న దీపంలావున్న ఆ గుడ్డెలుటు కాంతిలో మా కంపార్టుమెంట్ లోని వ్యక్తుల్ని పరిశీలనగా చూశాను.

ముఖం కిటికీలోంచి ఇటుతిప్పాను.

ఇంతలో స్టేషన్లో రైలాగింది. మా పెట్టెలోకి ఒక దంపతుల జంట ఎక్కింది.

"ఐస్ క్రీం బావుంచా" నవ్వుతూ అడిగాడావ్యక్తి.

"ఏం ఎందుకు బావులేదూ?"

"నీ మెళ్ళో ఇంకో నెక్లేస్ ఉంటే బావుండును" రైలు పాగిపోతోంటే అన్నాడతను.

క్రమంగ వారెప్పుడు బరువెక్కుతున్నాయి.

అరగంట తర్వాతి వాకు మెళుకువ వచ్చింది. కళ్లిచిప్పి చూశాను,

ఆ దంపతులా మూల సిగ్గుపడికొవిలించుకుపడుకున్నారు.

ఆ కంపార్ట్ మెంట్ లో ఓ ముసలాడున్నాడు. అతనుదగ్గిపోస్తున్నాడు. పక్కనే ఇరవై మూడేళ్ళ ప్రాయం గల యువతి అతనికి వుపచారం చేస్తోంది.

ఆమె కళ్లల్లో విచారమేఘాలు తిరుగుతున్నవి.

చూపులునిర్జీవంగాఉన్నై, మొహం పాలిపోయింది. ఆ ప్రకృతివ్యక్తి పట్ల ఆమె ప్రవర్తన చూస్తే అతని భార్య అని గ్రహించొచ్చు.

కొంచెంసేపు ఆమెనూనించాను.

పది నిమిషాల అనంతరం ధనమని చెర్ మీంచి ఓచిన్ని పెట్టెనా నుదురు మీద పడింది. రక్తంకాల్వలు కట్టింది.

"ఏమిటి వాగరత్నం" అన్నాడు వృద్ధుడు ఆతురతని కనబరిచే కళ్ళు తిప్పతో.

గభాలున ఆమె ఓచిన్ని గుడ్డపేలికచింపి మరచెంబులోని నీళ్లల్లో ముంచి నాతలకు కట్టింది. పెట్టెలో వాళ్ళు అయ్యో పాపం అన్నారు. ఆ దంపతులు భూలోకంలోకి వచ్చారు. అతిను నాకు పానుభూతిని తెలియ జేశాడు.

ఆ పెట్టె నాగరత్నంది కాబట్టి ఆమె ఆ అరగంటా నాయూలా నెమ్మోకింత దెబ్బ తగిలిందని విడ్చింది.

గిర్రున నాకు కళ్లింట నీళ్లుకురిసినై దెబ్బబల్లే ఏడ్చానుకుందామె.

దగాల్సిన నేపథ్యంలో దిగాను ఆమె కునమస్కరించి.

ఆమె భోరున ఏడ్చింది.

అవ్యక్తులు ఇద్దరూ సైకిలిషా ఎక్కి వెళ్లిపోయ్యారు. అతని హాండ్ బాగ్ మీద "చిన్నారావ్" అని మాత్రం ఉంది.

నేపథ్యం విడిచి రైలు విచార భారం తోకుంటుకుంటూ మెల్లిగా సాగిపోయింది.

నుదుటమీద చెరగని చుడ్రనివేసి నాగరత్నం మాత్రం మళ్లీ నా జీవితంలో కనబడకుండా ఎక్కడికి వెళ్ళిపోయిందో నాకు తెలీదు.

మళ్లీ స్నేహితుల్ని కలుసుకోలేదు. వాళ్ళు కనబడ్డేరు. ఈ చీలిన జీవితాల్ని చూసి నేను మాత్రం జీవితాన్ని పంచుకునే వ్యక్తివల్ల కలిగే సుఖానికి దూరమై లోకపు అపహాస్యపు బాణాలకు గురైయ్యాను.

"వాగరత్నం" అనే మధురాతి మధురమైన పదం అర్థం చూసినప్పుడల్లా స్మృతికి వస్తూంటుంది!!!



ఆచరణయోగ్యముకాని మాతృ విద్యావిధానం

శ్రీ ఎ. యస్. ఆర్. ఆంజనేయ శర్మ

గాంధిగారి ఆత్మీయులైన శ్రీ మాక్ చిక్రవర్తుల రాజగోపాలచారిగారి చే ప్రవేశపెట్టబడిన యీ నూతన విద్యా విధానము. భావి భారతపౌరులుగా తియారు చేయవలసిన బాలురను ఎందుకు కొఱగాని వారుగాను, పోమరిపోతులుగాను తియారు చేస్తుందని చెప్పుటకు ఈ క్రింది విషయములు పొందుపరుస్తున్నాను.

విద్యా విధానము

ఈ విధానమును తియారుచేయుటలో దీనికి మూలకారకుడైన ఉపాధ్యాయుని సలహా పొంది యుండలేదు. దీనిని నిర్మించుటలో ప్రభుత్వము పూర్తిగా తనకు తెలియకుండా అనేక పొరపాట్లు చేసింది.

దీనిని అమలు పరుచుటలో ప్రభుత్వమునకు గల ముఖ్య ఉద్దేశ్యము

(1) అనాదిగా కొన్ని తరముల నుండి విద్యార్థులలో కొనవచ్చుచున్న సోమరితనమును పారద్రోలి, కాయకష్టము నందు అతనికి అభిరుచి కల్పించి, తద్వారా అతిడు తన తెల్లిదండ్రులకు వారు చేయుచున్న వృత్తిలో తగిన సహాయము చేయుట.

పై ఉద్దేశ్యము నెరవేరుటకుగాను విద్యార్థి ఒక పూట బడిలో పాఠములు నభ్యసించుట, రెండవపూట తెల్లిదండ్రులకు వృత్తిలో సహాయము చేయుటకుగాను పిల్లవానిని పనిలో పెట్టుట అని ప్రభుత్వము నిర్ణయించింది.

అయితే అది నెరవేరగలదా? లేదా?

అని మనము దీర్ఘంగా యోచిద్దాం.

దేశ జనాభాలో దాదాపు 17% చదువుకొనిన వారు.

ఇప్పుడు చదువుచున్న బాలురలో ఎంత మంది తెల్లిదండ్రులు ఏ వృత్తి విద్యలో పేర్పుగణించినారు? ఈ బాలుడు వారికి ఏ విధంగా సహాయము చేయగలడు?

దీని సమాధానం ప్రభుత్వం స్పష్టంగా యిచ్చి యుండలేదు.

మామూలుగా ఆంధ్రలో 5వ యేడు ప్రవేశించగానే "అక్షరాభ్యాసము" చేయిస్తాం. వాడు సక్రమముగా ఉదివితే 10, 11 సం॥ల వయస్సుకు 5వ తరగతిలో ఉత్తీర్ణుడౌతాడు.

యింతే లేత వయస్సులో ఉన్న బాలుడు చేయగల సహాయము ఏమియు లేదు. అయినా మన దేశంలో కుటీర పరిశ్రమలు బాలుడు కూడ సహాయపడగలిగినంతి అభివృద్ధిలో లేవు.

బాలుని మనస్తత్వము

5-11 వయస్సు బాలుడు శిశు మనస్తత్వ శాస్త్ర రీత్యా "బాల్యదశ"లోనివాడు. కంఠస్థమునకు తగిన దశ శారీరక అభివృద్ధి మందిగిల్లుతుంది. ప్రతి చిన్న పనిని ఆటద్వారా చేయాలనే అభిలాష బాలుని మనస్సులో యుంటుంది కానిఅది ఎక్కువసేపు అనగా మంచి దిక్షితో చేస్తే 45 లేక 60 ని.ల కాలము కంటే ఎక్కువ నిలవదు. కనిపించిన ప్రతి దానిని పరీక్ష చేయాలనే ఆతుర్తా కొద్దీ లింత్రిచేయుచున్న ఏ గొడ్డలియో, ఏసుత్తో, ఏ నాగలి ఏ కొడవిమోకో ఎత్తిన తిన వేసుకొనటమో, లేక దానిని పాడు చేయటమా జరుగుతుంది కాని మరేమి జరుగదు. అదిగాక ఇంటివద్ద పిల్లవాడు చేయుచున్నగోల భరించలేక బడివద్ద వదలి, పనిపాటలు చేసుకొని హాయ తల్లిదండ్రులు నూటికి 80 మంది పల్లెలలో ఉన్నారు. అయితే ప్రభుత్వము పల్లెలలోని బాలురు తల్లిదండ్రులకు ఏ సహాయము చేయుటలేదా? అని ప్రశ్నించవచ్చు? చెప్తారు-గొడ్డు కాచుకొని వచ్చుట, వాటిని కడుగుట, వాటికి నీరు పెట్టుట మొదలగు పనులు చేస్తారు. యీ పనులకొరకు ప్రభుత్వం ఒంటి బ్రాటమాత్రమే బడిపెట్టవలసిన అవసరం ఎంతమాత్రం లేదు.

పైగా బాలుడు సాధారణంగా అటలు ఆడుటకుగాను "ఆదివారం"ను ఎదురుచూస్తాడు. అటువంటివాడు ఒక పూటసెలవు ప్రతినిత్యం దొరకగానే ఎందుకు పనికిరాని, సోమరిపోతుగాను, ఏ పనియు నియమితరూపంగాను, నియమితకాలంలోను లేనందువలన, తెల్లిదండ్రులు బిడ్డ తాము చేయుచున్న పనిని చెసిన పరికరములు పొగొట్టునని దగ్గరకు చేరనీయనందున, వాడికి ఏమితో చక గిల్లి కజ్జాలు పెట్టుకొంటాడు. అంతేగాని పిల్లవాడు ఒక వృత్తి నేర్చుకుంటాడ నటం సర్వాబద్ధం. అసలు వృత్తి నేర్చుకొనుటకు తగిన వయస్సే కాదు.

వృత్తి - విద్య - చదువు

మానవునిలో యిమిడియున్న అంతర్లీనమైనటువంటి శక్తులను బహిర్గతము చేయునది విద్య ఉద్దేశ్యపూర్వకముగా యిచ్చు శిక్షణ విద్య. ఏదో ఒక రకంగా, ఆకతాయితనంగా బాలుడు చేసేపని వృత్తికాదు - విద్య అంతకంటేకాదు. వృత్తి, ఉద్యోగము - జీవనాధారముకొరకు చేసేపని. అయితే చదువు అవుతుందా? అసలే కాదు. కాకపోతే "తలిదండ్రులకు గోల అవుతుంది. బాధకలిగించేపని అవుతుంది.

బాలుడు ఏవృత్తిగాని, ఏ విద్యగా గుర్తించి నేను వ్రాస్తున్నా— నిశ్చయించుకొన్నప్పుడు, చదువు నేర్చుకొనకపోయిన యెడల అతనివృత్తిగాని, విద్యగాని ఎక్కువగా రాణింపదు.

చదువు అనగా ధారాళముగా చదువుట వ్రాయుట, నిత్యజీవితములో తగిన లెక్కలను గణించుకొన గలిగియుండుట, మనసులోని అభిప్రాయమును స్పష్టముగా, ఇతరులకు అర్థమగునట్లు వ్రాతిపూర్వకముగా గాని, నోటిపూర్వకముగాగాని ప్రకటింప గలిగియుండుట.

"చదువు ప్రమాణము"

కొంతమంది చే "విద్యాప్రమాణము" అనినిర్వచింపబడిన ఈ చదువు ప్రమాణము ఇప్పుడు చాల హీన స్థితిలో యున్నది.

1939 సిలబసు - 1942 సిలబసు - యీ మధ్య కొత్తగా ప్రచురింపబడిన సిలబసుకు ఎంత తేడా ఉందో విజ్ఞులందరికి తెలిసినదే.

39 సిల బసుప్రకారం 2వ తరగతిలో చెప్పే ఉక్తలేఖనము ఇప్పటి 2వ పారం విద్యార్థులుగూడా వ్రాయలేరంటే అతిశయోక్తికాదు.

ఇంకోటి - ఈ మధ్య పత్రికలలో ప్రచురింపబడిన మరోసంగతి; బి. ఎ. విద్యార్థిచేకరుతోన్నవ్రాయవలసినసమాధానములో 'Teached' (Taught) కు బదులు వ్రాసినవాడని సర్వీస్ కమిషన్ నివేదికలో ప్రకటించింది. ఇంతవరకు వచ్చింది మన 'విద్యా (ప్రమాణం' అనే చదువు ప్రమాణం. ఒంటిపూట బడులే పేరేపే అసలు చదువు అనేది పూర్తిగాకొంతికాలము వరకు నామరూపాలు లేకుండా పోవటం తప్పక సంభవించగల అవకాశం చాల ఎక్కువగా కన్పిస్తున్నది.

ఏ నాడైతే 5వ తరగతి విద్యార్థి భారతిములాటి గ్రంథమును ధారాళముగా చదువగలుగుతాడో అనాడే "చదువు ప్రమాణము" అభివృద్ధియై తద్వారా విద్యా ప్రమాణం వృద్ధి అవుతుంది.

అయితే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిచే చేయించవలసిన కాయకష్టమును మరోచోట వివరిస్తా.

గాంధి-బేసిక్ విద్యపై ఆయన అభిప్రాయం

గాంధి ఆశయం ప్రకారం 7వ వయస్సులో విద్యార్థిని స్కూలులో జేర్చుకోవాలి. బేసిక్ విద్యావిధానమును వివరించుట ఇచట అప్రస్తుతం. పూర్తి బేసిక్ విద్యావిధానం ప్రకారం నడుపబడుతున్న స్కూలు ఒక్కటి లేదు అలా ఉంటే—

ఏ స్కూలులో ఏ విద్యార్థి-మచ్చుకు ఒక్కడైనాసరే— మొదటి నుండి చివరకు—అనగా మొదటివర్గమునుండి 8వ వర్గము వరకు చదివి పూర్తి బేసిక్ విద్యావిధానం ప్రకారం తియారైన విద్యార్థి ఉన్నాడా? అలా ఉన్న విద్యార్థిని ప్రభుత్వమును చూపించమనుకో ఇన్ని సంవత్సరముల నుండి అమలు జరుపుచున్నారు గదా! ఏం లాభం.

అలా తియారైన విద్యార్థి ఇంగ్లీషులో తప్ప మిగిలిన అన్ని విషయములలో S. S. L. C. విద్యార్థికి సమానమైనపి జ్ఞానము గలవాడుగా ఉండాలి. పైగా నూలు కనీసం చరఖా మీద ½ గంటకు 160 పోగులు, లేక్లే 80 పోగులు తీయగలిగి యుండాలి. అతని వయస్సు 16 సం॥ లు మించరాదు.

పైగా ప్రభుత్వము బేసిక్ విద్యప్రకారం 8 వర్గము వ్యాసైన వాడిని iv Form లో జేర్చుకొన వచ్చునని సర్క్యులర్ పంపినట్లు తెలిసింది.

గాంధి సూచించిన విద్యను అమలు పరచదలిస్తే మహాత్ముడు చెప్పిన పరిస్థితులు కల్పించాలి. ఆ పరిస్థితులు కల్పించాలంటే ప్రభుత్వము ధనవ్యయమునకు వెనుకాడరాదు.

ప్రస్తుత ప్రణాళిక

పూర్తిగా లోప భూయిష్ఠముగా నున్నది. "బెజవాడ" అంటే బెండకాయ లాగా మార్కెట్టులో దొరుకుతుందని అనుకునే బాలునికి "కెనడా గోధుమ పంట"ను గురించి చెప్పాలా? చాల బాగుండికదూ! ఇదీ మన విద్యా విధానం.

బ్రైనింగు పాఠశాలలో నేర్చుకొన్న బోధనాపద్ధతిప్రకారం బోధించవలసిన ప్రస్తుత ప్రణాళికను పూర్తి చేయలేము. అందులో 20మంది బాలురకు బోధించుట-దానిలో ½ వంతుగూడ సరిగా బోధించలేము. అయితే ప్రస్తుత పాఠశాలలు ఎటు పూర్తి చేయుచున్నవని "బట్టీపైడ్" పద్ధతి ప్రకారం పూర్తి చేస్తున్నారు. తన రాష్ట్ర భూగోళము తెలియని వాడికి ప్రపంచ భూగోళం అనవసరం దీనిని విప్లవీకరిస్తే 12 శాఖల గ్రంథం వ్రాయవచ్చు. మచ్చుతునకలు ఉదహరించాను. ప్రణాళికను పూర్తిగా, ఉపాధ్యాయులతో కూడిన కమిటీని నియమించి, మార్చి వేయాలి. తప్పని పరిగా చేయవలసిన ముఖ్య పనులలో ఇదొకటి.

ఇప్పటి బాలునికి కాయకష్టం-చదువు

ప్రాథమిక పాఠశాలలో బాలుని మీ ఆలోచనల ప్రకారం నడుచుకొనవందువల్లా ఎంతో విచారించడం జరుగుతుంది. విద్యార్థులకు అనుకూల కాలం పరీక్షల్లో నెగ్గుతారు. వారాంతంలో స్వల్పబద్ధకం అజాగ్రత్త.

వృషభం (కృత్తిక, 2,3,4 పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో రవి బుధ శుక్రశనులు అనుకూలురు. మీకు గ్రహబలం బాగా యున్నందువల్ల శుభకార్యాల పట్టయున్న ఆందోళనలు తగ్గుతవి. వ్యాపార వృత్తుల్లో విజయం కలుగుతుంది. మీ ఆశయాలను ఫలవంతం చేసికొను అవకాశాలు కలుగుతవి. అన్ని వైపులా సహకారం కలుగుతుంది. వారాంతంలో కుజాష్టమరాశి ప్రవేశం కొంత గమనించడంచుచిది. అనేక వ్యవహారాల్లో బుద్ధిబలం విని యోగించవలసివస్తుంది. వారాంతంలో సెన్సేషనల్ కేసులూ లాటరీల్లో విజయం.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర పునర్వసు 1 2 3 పాదాలు)

ఈ వారంలో రవి-26 వరకు కుజుడూ అనుకూలురు. ప్రస్తుతం ఏ విధంగానూ లాభించని రాశిమీది. విధిని నిందించడం పొరపాటు. ఒకప్పుడు మీ బుద్ధి బలానికీ - చాకచక్యానికి గర్వించిన రోజులున్నవి. దానికి పరిహారంచూపే రోజులివి. ఆరోగ్యం కూడా సరిగా యుండదు. మిత్రుల సహకారంలో కాలం సరళంగా గడిచిపోతుంది. ఉద్యోగ వృత్తులను శ్రద్ధతో నే జరుపకలుగుతారు. స్పెక్యులేషన్-భారీగా పెట్టుబడులుఆపండి. వారాంతంలో ప్రయాణం - శుభకార్యాలపై ఖర్చులూ.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో బుధ-గురు-శుక్రులూ 27 నుండి కుజుడూ అనుకూలురు. మీ జీవితంలో మంచి చెడు మార్పులు అనేక రూపాలతో తెలుగుతూయుంటవి. స్థిరమైన మనస్సుకలిగి గుణపాఠములను నేర్చుకోవలసిన సమయం ఇది. స్వల్పశ్రమతో పెద్దలాభం పొందగలమను ఆశలు కలుగుతవి. వాటిని వదలండి. ప్రస్తుతం గ్రహబలం మీకు సహకరించదు. వారాంతంలో వ్యాపారవృత్తుల్లో లాభంకలుగుతుంది. విద్యార్థులకు యోగకాలం. పరీక్షల్లో నెగ్గుతారు.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో శుక్రుడూ-శనీ అనుకూలురు. మీలో గొప్పతనం మీకు తెలియదు ఏ స్థితిలోనైనా ఇతరుల బాధలను చూడలేరు. సహకరించడం మీ నైజగుణం. ప్రస్తుతంలో మీలోని కొన్ని అలవాట్లను సవరించుకోవడం మంచిది.

అందువల్ల మీకూ, మీ సంఘానికి ఎంతో మేలు చేస్తారు. ఆర్థికపరిస్థితులు గత వారంలోలాగే యుంటవి. ఆప్తులవద్దనుండి శుభవార్తలు వస్తవి ఆరోగ్యం నిలకడగా యుంటుంది.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో బుధ-గురు-శుక్రులూ 26 వరకు కుజుడూ అనుకూలురు. పరిస్థితులు ఇంచుమించు గత వారంలోలాగే యుంటవి. వ్యాపారవృత్తుల్లో సమితం కలుగుతుంది. గతివారంలో పలుమారు, అగపడుతూయుండిన మనోవికారాలు తొలగిపోతవి. అందువల్ల ఎంతో భారం తగ్గినట్లుంటుంది. ఆప్తుల వద్దనుండీ బంధువులవద్దనుండీ శుభవర్తమానాలు వస్తవి ఆరోగ్యం నిలకడగా యుంటుంది. విద్యార్థులకు యోగకాలం. మిత్రులసంఖ్య పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో శుక్రుడూ (ఉచ్చుడైనందున) 27 నుండి కుజుడూ అనుకూలురు. వారాంతంలో కుజబలవంతుడౌతాడు. ఇంతవరకూ పెనుక బడుతూయున్న శుభకార్య ప్రయత్నాలూ, ఆనకి సంబంధించిన కోర్టు వ్యవహారాలూ అనుకూలమార్గంలోనికి రాగలవు. ఆరోగ్యం క్రమిణా బాగుపడుతుంది. ప్రయాణాలు కలుగుతాయి. గతి మాసాల్లో ఆగిపోయిన వృత్తిసంబంధమైన కార్యక్రమం ముగించ కలుగుతారు. వారాంతంలో మిత్రులవల్ల క్రమసంతోషాలు కలుగుతవి.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, పాదాలు)

ఈ వారంలో రవి గురు శుక్రులూ 26 వరకు కుజుడు అనుకూలురు. మీ కోరికలు సఫలం అయ్యేకాలం ఇది. అవకాశాలు జారవిడిస్తే మరల రావని గ్రహించి త్వరపడవలసి యుంటుంది. ఆస్తి అభివృద్ధి ప్రయత్నాలుకూడా సుముఖంగా యుంటవి. వారాంతంలో వ్యయంలో కుజ ప్రవేశం కొంత అనౌచిత్యానికి అజాగ్రతలకూ దారి తీయవచ్చు. ఆరోగ్యం గత వారంలోకన్న మేలుగా యుంటుంది. వారాంతంలో సంఘంలో అకారణ కలహాలు కలుగుతవి.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో కుజ, శుక్రులు అనుకూలురు. ముఖ్య గ్రహబలం అనుకూలం కొదనియే చెప్పవచ్చు. ఆర్థిక సమస్యలు చాలావరకు తీరుతవి. కొనిజవాబు చెప్పవలసినవారు ఇంకా యుంటారు. ఆగిపోయిన కార్యక్రమం వెనుకబడుతూనే యుంటుంది. ఉద్యోగ వృత్తుల్లో శ్రద్ధ వహించక తప్పదు. అందువల్ల కొంత విసుగు కలుగుతుంది. వీలైనంతవరకూ మీ మనస్సును కలవరపరచే ఆలోచనలకు అవకాశం ఇవ్వవద్దు. వారాంతంలో ప్రయాణం జరుపవచ్చు.

మీనం (పూర్వాభాద్ర 4 పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో శుక్రుడూ 27 నుండి కుజుడూ అనుకూలురు. క్రిందటి కన్నా ఈ వారంలో పరిస్థితులు ప్రోత్సాహకరంగా యుంటవి. గురు శుక్రుల పరివర్తనయోగం అనుకోని విధంగా శుభ పుణ్య కార్యాలపట్ల బంధువులతో మాటలు మార్చుకొనడం కూడా జరుగుతుంది. ప్రయాణాల ఆవశ్యకత ఎక్కువగా యుంటుంది. సఫలంగా జరిగేవి చాల కొద్ది ఆరోగ్యం గత వారంలాగే యుంటుంది. వారాంతంలో మిత్రులతో లాభసాటి వ్యాపారాలూ - వ్యవహారాలూ జరుపుతారు.

అగ్రహారరైతుల దుస్థితి

(5-వ పేజీ తరువాయి)

అగ్రహారీకులు యీ రైతులను తరిమివేయుచున్నారంటే, రాజకీయవాయకులు వారికి అండగా వున్నారంటే ఇంతకన్న ఘోరము యీప్రజాస్వామ్యపురాజులలో మరింకొకటి లేదు.

1950 సంవత్సరానికి పూర్వం అగ్రహారీకుల స్వాధీనంలో యెంతభూమి వున్నదో యిప్పుడు యెంత భూమి వున్నదో విచారించిన ఘోర అన్యాయము యెవరికి సంభవించినది యెవరు పీడింపబడినది తెలియగలదు. లక్షలాది యకరముల భూమిని అగ్రహారీకులు స్వాధీనము చేసుకున్నారు. వేలకొలది రైతుకుటుంబములను తమ భూముల నుంచి తొలగించి వారి పాట్లకొట్టినాడు.

మద్రాసు ఎస్టేటు ల్యాండు అక్టు సెక్షన్ 8 (2) డి లో ఉపయోగింపబడిన లొపభూయిష్టమైన పదముల ద్వారా పుట్టబడినతీర్పులవలన రైతులు భూములనుండి తొలగింపబడుతూ వుంటే ప్రజాస్వామిక ప్రభుత్వాలు కూడా యింతవరకు అట్టిదానిని అరికట్టుటకు ప్రయత్నించలేదు. దానికై చేయుచున్న ఆందోళనను నిర్లక్ష్యము చేయుచున్నారు. రోజురోజుకూ రైతులు భూములనుండి వెరగుచున్నారు. యెన్నడునూ భూమిలోలికి పోని, యెన్నడునూ భూమితో నిమిత్తంలేని, ఎన్నడూ భూమి స్వాధీనంతో నిమిత్తంలేని అగ్రహారీకుల స్వాధీనంలో యిటీవల లక్షలకొలది యకరములభూమి చేరిపోయినది. ఏ విధంగా స్వాధీనం పొందినలేనివారో అటుపొందుట న్యాయమేనా అని విచారించిన వాడుడు లేడు. దీర్ఘముగ విచారించిన జమీందారీరైతుకన్న, అగ్రహారీరైతే దురదృష్టవంతుడు. జమీందారీ గ్రామాదులలో శాశ్వతి జీరాయితీహక్కులు ఎప్పుడో ఏర్పడినవి. అగ్రహార గ్రామాదులలోని రైతులు తమకు యెప్పుడో యేర్పడిన శాశ్వతి జీరాయితీ హక్కును కోల్పోవుచున్నారు. కోట్లకొలది ధనమును వ్యాజ్యమునకై వెచ్చించుచున్నారు. రైతులు జమీందారులకు శిస్తును గురించి వివాదములు ఏర్పడినవి. రైతుకూ, అగ్రహారీకునకూ భూమియందు హక్కును గురించి వివాదము యేర్పడినది. యీవివాదం యెప్పుడు నివారింపబడునో చెప్పలేము. పాఠకులు పీడించెడివాడెవడో, పీడింపబడువాడెవడో గ్రహింతురుగాక.

వెంకట రత్నంగారి ఉపవాస విరమణ

కొత్తగూడెం, మార్చి 19: పదిరోజులకిందట ఆమరణ ప్రాయోపవేశదీక్షపట్టిన స్థానిక ప్రజాసోషలిస్టు నాయకుడు వి. వెంకటరత్నంగారు నిన్న మధ్యాహ్నం శేషరసంగా ఉపవాస విరమణ చేశారు. (స్వ. వి.)

మద్రాసు, హైకోర్టు ఆఫ్ జూడికేచర్ లో

ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్డిక్షన్
సి. పి. నెం. 50 ఆఫ్ 1954

1913, ఇండియన్ కంపెనీల అనుబంధం vii విషయంలోను ఆంధ్రా సేవింగ్స్ ట్రస్ట్ మరియు చిట్ ఫండ్ లిమిటెడ్, విజయవాడ విషయములోను,

పిటిషనర్లు: పండూరి వీరభద్రరాయశర్మ పాకయాజి, మరి అరుగురు.

రెస్పాండెంటు: (1) ఆంధ్ర సేవనల్ ట్రస్ & చిట్ ఫండ్ లిమిటెడ్; (2) శ్రీ పి. మాత్యూస్; (3) శ్రీమతి పి. కె. ఏ. అమ్మాళ్; (4) శ్రీ బి. వెంకటేశన్; (5) శ్రీ పాడూరి సూర్యనారాయణ; (6) శ్రీ యాల్వూరి వెంకటశివరామయ్యచౌదరి; (7) శ్రీ పరిమి పిచ్చయ్యనాయుడు; (8) శ్రీ కంభంపాటి అక్కాజిరావు; (9) శ్రీ శివలెంక వాసేశ్వరరావు; (10) శ్రీ చిరావూరి కామేశ్వరరావు; (11) శ్రీ కందర్ల అప్పారావునాయుడు; (12) శ్రీ గొరిపాటి వెంకటశివరామచంద్రప్రసాద్ చౌదరి; (13) శ్రీ అయ్యంకి వెంకట కృష్ణమూర్తి పురుఫ్ తొండవ కృష్ణ; (14) శ్రీ హెచ్. టి. వాసుదేవరావు; (15) శ్రీ పి. లక్ష్మణరావు; (16) డాక్టర్ పి. రామకృష్ణరావు.

1913 సం॥ ఇండియన్ కంపెనీల చట్టపు 162 మరియు

గ్రంథసమీక్ష

రాజకీయ తీర్మానం :-భారత కమ్యూనిస్టు పార్టీ మూడవ మహాసభలో అంగీకరించిన తీర్మానం: వెల 0-4-0 విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ.

కాలుట్ల చెన్నకేశవస్వామి మహాత్మ్యము: గ్రంథకర్త: ధరణి రామచంద్రరావు: కర్నూలు, వెల 0-4-0

ఆంధ్రరాష్ట్ర పిద్ది-కర్నూలు చరిత్ర (బుర్రకథ) రచన శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి. ఆంధ్ర ద్విసహస్రాబ్ది ఆరంభం నుంచి రాష్ట్రావతరణవరకూ గలగాథ. వెల 0-4-0 ప్రాప్తిస్థానం. రచయిత: 4 మునియప్పిళ్లవీధి: కోవెలేశ్వరం పేట మద్రాసు 2:

అనుకేశ్వర క్షేత్ర మహిమ: రచన నందనవనం సుబ్బారావు అనుకేశ్వర స్వామి దివ్యస్థాన కార్యనిర్వాహణకర్త అమరావతి వెల 0-12-0

శ్రీ మదాంధ్ర భగవద్గీత -(పద్యములు, రచన: శ్రీ కుంటముక్కల: వెంకట జానకిరామశర్మ, జగద్గురు శంకరాచార్యులవారి భాష్యమును దృష్టియందుంచుకొని, కొండొకచో సంక్షేపించి ఆంధ్రీకరింపబడినది. వెల: 1-8-0; ప్రాప్తిస్థానము; రచయిత: పెనుదుగులాడు, పలివేలుపోస్టు, పయాలెనాలి.

గాంధీనీతి శతకం (పద్య రచన: శ్రీ ఎర్లేటి కృష్ణారావు: ప్రకాశకులు రాష్ట్రోత్థాన జ్యోతి సాహితీసమితి టిటాఘర్.

1954 లో గాంధిజీ (గేయరచన) రచన: శ్రీ మాధవపురి వెంకట రత్నకవి: ప్రచురణ: ప్రజాసాహిత్య కళాకేంద్రం, విజయవాడ 1 వెల 0-4-0

రాజరాజేశ్వర శతకం: రచన: శ్రీ చింతలపాటి నరసింహ దీక్షితకవి, శ్రీ భా. సంస్కృతి కళాశాల పొన్నూరు. కవికి ఉదాత్తమైన భావనవుంది, ముద్దుకు:

"చిద్వనువ జీవయాత్ర గావించు శివుని,
గౌరి వరియించుగతి రసోదార సుకవి మణుల పందల నిజ్ఞాన కణములేరి కొనుచు జీవించు నవనరించిన దికవితి;

ఆంధ్రరాష్ట్ర విజయము: పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానం: 142 పద్యములు (గ్రంథం: రచన: శ్రీమల పాక రామ సూర్యనారాయణ మూర్తి, పీర్ల బావరం, ప. గో. జిల్లా, వెల 0-6-0

శ్రీ తుణుము కీశ్వర క్షేత్ర మహాత్మ్యము: దండికము: రచయిత: శ్రీ కాచిభొట్ల సీతారామయ్య; ప్రాప్తిస్థానం: పొన్కా బిర్రెయ్య, స్టూప్ ఏజంట్, తుణికీశ్వరం.

బంధుస్వరావళి: రచన: శ్రీమాన్ [illegible] సుబ్బరాయ చక్రవర్తి వెంకట నారాయణ భార్యలు. కావ్యరచనలో బంధకవిత్వం పుష్పాలై, సర్వత్రా బంధస్వరావళి ప్రకాశిస్తారు. విద్వాంసులు తమ పాండిత్యమును ప్రకటించుకొనుటకు లేదా ఆంధ్ర రచనల మధ్యమించుట కావ్యరచనలో కద్దు. కాని రచయిత: 'ప్రతిభావంతులైన కవులెల్లరు వివిధ బంధములను రచించి లోకవిఖ్యాతి బడసి యుండిరి' అని ప్రాసియున్నారు. బంధకవిత్వమువ్రాసి లోకవిఖ్యాతిగడించిన కవులెవరో మనకు తెలియదు. బంధకవిత మల్లిన మాత్రమున ఏకవి ప్రతిభావంతుడుగా గుర్తింపబడడు. పైపెచ్చు బంధరచనకావ్య సౌందర్యనిర్మాణమునకు ప్రతిబంధకమని గుర్తెరిగి అధునికులు విసర్జించిన విషయమైయున్నది. అటువంటి స్వరకల్పనయందు ఇట్టి బంధరచనను ప్రవేశపెట్టుట యోగ్యమైన విషయమా కాదో, ఈశ్వరావళిని గానము చేసి చూచిన గాని తేలదు. వెల 3-0-0. ప్రాప్తిస్థానం: శ్రీమాన్ [illegible] చక్రవర్తి, శ్రీనివాసనిలయం బ్రాడిపేట, గుంటూరు.

పద్మావతీరాగవతి (తిమాల: రచన: శ్రీమాన్ తిరుమలరాజాన్ చక్రవర్తి వెంకటపారాయణాచార్యులు. వీరలాగడ శ్రీనివాసుని పరయగ 'శతి రాగరత్నమాలిక' యను కృతులను రచించియున్నారు. ఇప్పుడిమ్మవారి పేర ఈనవతిత్రిమాలికను పరిచించినారు. ధీకిరిపురీతిములైన సంగీత రచనలు. వెల 3-0-0. ప్రాప్తిస్థానం: శ్రీమాన్ శ్రీనివాస చక్రవర్తి: శ్రీనివాసనిలయం, బ్రాడిపేట, గుంటూరు 2

శైవతిత్వప్రకాశిక: ఆధ్యాత్మిక మాసపత్రిక: సంపాదకులు: శ్రీ పం. శివభిక్షాధ్యులు: ప్రాప్తిస్థానం: సంపాదకులు, 21/219 బస్ స్టాండు వద్ద. బకింగ్ హాంపేట, విజయవాడ-2 వెల రు. 0-4-0.

కాశీయాత్ర: రచన: శ్రీమత్ సభాపతి స్వాములవారు ప్రచురణ: శ్రీ కుమార కుద్రదావిడ గ్రంథ ప్రచురణాలయం చిదంబరం వెల 1-4-0.

హృదయవాణి: (కథల సంపుటి) రచన: శ్రీ జి. రామకృష్ణరావు, ఈ సంపుటిలో ప్రకృతి తీర్పు, అనూల్యమైన వస్తువు, ముద్దు మురదలు, నుదిటిరాత, నిరాశే అసలు అయిదు కథలున్నాయి.

సవరణ

గత ఆదివారం పారస్వతాలు బంధంలో ప్రకటింపబడిన 'ఆంధ్ర జిల్లాలలోని అడ్డపు పరిశ్రమ' అన్న వ్యాసం శ్రీ పతిరాజు గోవిందరాజుగారి రచన కాదు. ఆవ్యాసం శ్రీ కొ. ఎ. బుషి పత్యనారాయణగారు వ్రాసినది వారికి కలుగ మనవింపప్రార్థన.

—సంపాదకుడు.

ప్రజాస్వామిక విధానంలో సుపరిపాలనకు అంగరక్షలు

రాజునకు ప్రజ శరీరము
రాజు ప్రజకునాత్మ గానరాజుం
ప్రజయున్
రాజోత్తము! యన్యోన్య వి
రాజితులై యుండవలయు
రక్షార్పణలన్.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి
[ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షులు]

అని ఆంధ్ర మహాభారతము నుడువుచున్నది, అది కేవలము ద్వాపర యుగమునకేగాక కలియుగమునకునూ అనువర్తిల్లుచున్నది. పాలకులు ప్రజా హితైషులై, న్యాయము విడనాడక పాలింపనపుడే ప్రజలకును, దేశమునకును శ్రేయము కలుగును. సుపరిపాలన దేశ ఆంతరంగిక శక్తికిని, అభ్యుదయమునకును అత్యంత ఆవశ్యకమై యున్నది. పాలకులు ధర్మచింతలును విడనాడి అధికారమునకు వచ్చి, స్వార్థమునను ప్రజల సంక్షేమమును విస్మరించిన దేశ వినాశమునకు సారంగములను నిర్మించినవారౌదురు. ఇది పంక్రమము గతముగ పట్టాభిషిక్తులైన రాజుల యెడలనూ, ప్రజాస్వామ్య సూత్రముల ననుసరించి ఎన్నికల విధానమున అధికారమునకు వచ్చు మంత్రుల యెడలనూ సుస్థిర ప్రవచనమగుచున్నది. రాజులు దైవాంశ సంభూతులనుట మాటకొని, రాజులు అక్రమ కార్యములను చేయజాలరను మాట కొని, రాజకీయ నైతికత్వము, ఆత్మ గౌరవము గల ఏ ప్రజలునూ అంగీకరింపజాలరు. దేశ సంరక్షణకై, ప్రజల క్షేమమునకై పాలకులు అవసరమగుచున్నారు. ప్రజల కొరకు పాలకులుగాని, పాలకులకొరకు కాదు ప్రజలు,

నిరంకుశాధికారమునకు లోబడి వ్రగ్గి, చితికిపోయిన ప్రజలు ప్రజాస్వామ్యమున తమ విశ్వాసమును ప్రకటించి పాలకులను బాధ్యులనుతలను కొనించుకొనుచున్నారు. ప్రజాస్వామ్యము సక్రమముగ సాగిన నిరంకుశాధికారమునకుగాని, ఒక్క వ్యక్తి ఉన్మత్త ఆదేశమునకుగాని తావులేదు. ప్రజాస్వామ్యము సంగీకరించు దేశములలో పూర్వము వలె రాజులు లేరు. ఉన్నచో మంత్రుల పలహాలకమగుణ్యముగ ప్రవర్తించువారే. అనగా అధికారమంతియు ప్రజల విశ్వాసమును చూరగొన్న ప్రజానాయకుల హస్తములలోనే కలదు. కాని అధికారమునకు వచ్చువారందరూ ప్రజల విశ్వాసమును పొందినవారే అయినచూ, బాధ్యులగువారే అయ్యునూ, ధర్మచింతనతోనూ, లేక చిత్తము ననుసరించియే లేక ప్రజల క్షేమము పరమసీయే పరిపాలింపగలరని ఎవరు హామీ ఇవ్వగలరు? అధికారమునకు రాగానే తన పూర్వచరిత్రను మరచి ఒక నిర్మాణంశం మైన లక్ష్యముతో ప్రజలను దృష్టియందుంచుకొని పాలన సాగించగలరని ఎందరు అనుకొనవచ్చును? తాను పదవి యందున్న కాలము శాశ్వతమనుకొని తాను చెసినదంతియూ ప్రజలకు క్షేమమని తలచి ఎందరెందరు చరిత్రలో ప్రజలను హింసించి యుండలేదు?

ఎవ్వరో కొమ్ముకోధాదుల జయించిన యేకొలది మహానుభావులూ తప్ప ఇతరులు కొంతివరకూ స్వార్థులు. తమ ప్రతాపమును, తమ ప్రతిపను, తమ కీర్తిని, సౌఖ్యమును, తమ అనుయాయుల క్షేమమును కోరుచుండుట అస్వాభావికము కాదు. ఈ స్వార్థ చింతనలను అణచి, అరికట్టుటకు మన పురాణాదులు, శాస్త్రములు, నేటి రాజనీతి శాస్త్రము ప్రయత్నించు చున్నవి. పాలకులను అదుపులో పెటి దుర్నీతి మార్గములలో పోకుండుటకు అన్ని సదుపాయములూ అన్వేషించి పాలకులు ఋజుమార్గమున వ్యవహరించువట్లు చేసికొనుటకు ప్రజలు యత్నించు చున్నారు.

ఒక ప్రజా సముదాయముపై మరియొక వ్యక్తి అధికారమును వహించుటకుగాని వారిపై క్రొత్త పన్నులను విధించుటకుగాని ఆదేశము పేరిట మరియొక దేశముపై యుద్ధము ప్రకటించుటకు గాని, సాగించుటకుగాని ఆ వ్యక్తికి ఎచ్చటనుండి లభించెనో అధికారము? ఇతరులకన్న అతిడు బుద్ధిశాలి యనియా? వివేకవంతుడనియా? లేక ధర్మపరుడనియా? అతనికా యధికారము లభించెను. ఏ విశేష గుణములు లేకున్నను కేవలము మూక బలముచే లేదా బాహుబలము తోరి రూక బలముచే కొందరు అధికారమునకు రావచ్చును. అట్టివారు చేయునదంతియూ ధర్మమనిగాని, ప్రజలకు హితమనిగాని ఎవ్వరునూ చెప్ప జాలరు. వ్యక్తుల మధ్య వచ్చు తగాదాలను పరిష్కరించుటయూ, దేశమునందు కక్షదాపంక్షోభము ఉత్పన్నము కాకుండునట్లు చేసికొనుటయూ, ప్రజల వ్యవసాయ, వ్యాపార వృత్తులకు అనుగుణ్యముగ సౌకర్యములను కల్పించుటయూ, దేశమునందు విద్యలూ, కళలూ, పరిశ్రమలూ అభివృద్ధి రచు కొనుటయూ పాలక ధర్మకర్తవ్యము అయినప్పుడు, కొందరి వ్యక్తులకు కొంతి కపమును, ఆయా మను ఉపయోగపడు కల్పించుచు కొన్ని పార్టు అది అని వార్యమే యగును. అట్టి కష్ట నష్ట సమయములు కొలదిమందికే అయినప్పుడు సుపరిపాలన క్రమమునకు భంగము లేకపోవచ్చును. అది బహుళ సంఖ్యాకుల కైనపుడు దుష్ట పరిపాలనో, నిరంకుశ పరిపాలనో అయి ప్రజలకు ప్రాణసంకటముగ ఏర్పడవచ్చును. సమాజముగ వ్యాప్తుడైన మానవుడు కొన్ని లక్షణములు, కోట్ల ప్రజలపై ఆధిపత్యమును వహించుచు, కొన్ని కోట రూపాయలు వసూలు చేసి, ఖర్చు పెట్టుచుండినపుడు తాను, తన ఆప మండలి తలపెట్టి, నిర్వహించు కార్యక్రమములు పెక్కు మందికి బాధగాను, అయిష్టముగానూ ఉండవచ్చును. అధికారమును పెడదారుల పోనీయక లోక సంగ్రహార్థమే అది వినియోగపడునటులచే యుటకు రాజనీతి శాస్త్రము, ప్రజాస్వామ్యము సహస్ర బాహువులతో ప్రయత్నించుచున్నవి. కాని అక్కడక్కడ ఆ అధికారం ఉన్మత్తతి తన్ని నియమములను దాటి విశృంఖల విహారియగుచున్నది దీనికి హిట్లర్ పరిపాలనే తార్కాణము. ప్రజాస్వామ్య సూత్రములపై అధికారమునకువచ్చి, ఒక పలుకుబడి గల వర్గమును ధ్వంసము చెసి, తమజాతియే సర్వోత్కృష్టమైన జాతియని నినాదము లేపి రాజకీయ కక్షులను నిర్మూలనమొనర్చి ప్రజాస్వామ్యమునకు అపద ఘటిల్లునట్లో నర్పెను.

అధికార ఎక్కువ అధికారముల నభిలషించుచుండును. అంతిరాయముల ద్వేషించి విరోధించుచుండును. తమవంట ఉత్తమనాయకునికి విరోధములను సంకెళ్లను తగిలించుట కూడని పనియనుచుండును. తాను ఎక్కువ అధికారములను కోరుట దేశమునకు హితకరమైనదని తలంచుచుండును. దేశములో పలరిష్టములన్నియూ ఒక్కవారిగా తాను ఎక్కువ శక్తి వంతుడైనపుడు, బహుళ అధికారయుతుడైనపుడు, తొలగిపోగలవని అతనికి మూఢనిశ్చయ మేర్పడును. అధికారము ఒక నిషా - కైపు - కలిగించే సారాయివంటిది. ఎక్కువ అధికారముఎక్కువ కక్షిపును కల్గించును. అప్పుడు ఎక్కువ కఠిన మార్గములు అనుసరించి ప్రజలకు క్రమేణా దూరమగుచుండును. ఈ అధికార కాంక్ష తీర్చుకొనుటకు ఎన్ని మార్గములైన వెదకుచుండును. పలుగురిలో ప్రముఖుడుగా గణింపబడవలెనని ఎందరెందరు ఎంతెంత ద్రవ్యమును వెచ్చించిరో ఎందరు అప్పుల పాలైనారో తమ సుఖములు, భోగములూ త్యజించిరో లెక్క లేదు. పది వేలు ఆదాయము రానిపంచాయతీ బోర్డుకు 30 వేలు వెచ్చించి అధ్యక్షులైనవారిని సత్యము పరిశీలింప తిగినది. దేనినైనా ఒడ్డి, తమగౌరవమును విడనాడి, అక్రమయింపరా నివారి శాక్షియించి ఆత్మీయుల హితబోధ వలనను కూడ వరకుచెయక ఆ పదవిని ఆక్రమించుకొనవలెనని డికోరికలో నిరహస్యమును ఎవరు తెలియజెప్పగలరు? అధికారమునందు ఒక ప్రబల ఆకర్షణగలదు. అధికారమునొందిన పిదప దానిని విడనాడ సంసిద్ధపడుడు. ఏ ఉపాయమునైన దాని నుంచుకొనగోరుచుండును. అందుచే రాజనీతి కుటిలతలు, శౌర్యములతో నిండియుండునది యనుపామెతలో సత్యము లేదని చెప్పజాలము.

అధికార స్వభావమును గుర్తెరిగిన వాడగుటచే రాజులపద్ధతి రాగుల గుణములు ధర్మ ప్రవచనము చేయుచు హద్దులలో పడిపించుచువచ్చిరి. యూరోపులో బాధ్యతకును అట్టి అంతిస్తు కావలయునని నెడి వారు ఒకప్పుడు చాల మందియుండిరి. దానియుద్దేశ్యము విషయాలోలురగు రాజులకు అధ్యాత్మిక సూత్రాధికారులు సుమతి గురువులు ఉపదేశములు, హితములు అవసరమనియే, గాని వారి పలుకుబడి సన్నగిలి వారు నిస్సహాయులైపోయిరి. ఈనాటి పాలకులకు ధర్మోపదేశములు చేయువారు మృగ్యమైరి. ఎన్నికపెట్టెల నిర్మాణము తప్ప గురువుల ఉపదేశము వెదు లాపించెను.

మంచికి కొంతి చెడుగుణము అనునది రించియే యుండును. సౌందర్యము వాంఛనీయమైనదే యైననూ కొన్ని వేళల అవినీతికి దారితీయును. నాట్యము, సంగీతము ఎంతి రమ్యమైనవి విషయ లాలసత్వమునకు దృష్టి మరిల్చుచుండును అన్నిటికి మూలాధారము వేడినోనలనది అగ్నియే, కాల్చి బూడిద చేయునది అగ్నియే. అధికారముకూడ అగ్నివంటిదే దానిని మంచికై వినియోగించవచ్చును. లేక అపారమగు నష్టమునకునూ ఉపయోగించవచ్చును. మంచితోడనే తెలియకపోవచ్చును. చెడు మాత్రము తోడనే బాధించి అందరినోటనూ పడును. అధికారముతో పాటు సదుద్దేశ్యములను, శాంతియూ, సమర్థతయూ సుకర్మదీక్షయూ ఉండవలయును. జనక మహారాజు, శ్రీరామచంద్రులు అదర్శపాలకులు అగుటకు కారణము ఇటి సుగుణ సంపత్తి వారికి ఉండుటబట్టియే. హిరణ్యకశిపుడు మొదలగు వారు స్వాధికారమదమత్తులై ప్రజలను పీడించి దుష్టపరిపాలనకు ద్రృష్టాంతమైరి.

దుష్టపరిపాలన పలు తెరంగులుగ ఉండనోపును. ద్రవ్యాశచే లంచములు పుచ్చుకొని అనుచితములకు ఉత్తరులను ఒప్పుట కావచ్చును, లేక చుట్టములకు, మిత్రులకు సహాయమును చేకూర్చి ఇతరులకు, లేక రాజ్యమునకు నష్టమును చేకూర్చుట, లేక ఏదో ఒక ప్రాంతిమునూద లేక వర్గముమీద, కొందరి వ్యక్తులమీద పగతీర్చుకొనుటకు పరిపాలనను దుర్వినియోగపరచుట, తన క్రింది ఉద్యోగుల అసమర్థతను, అవినీతిని, నిరోధింప లేకపోవుట, ప్రభుత్వపు ద్రవ్యమును, అవసరమగు, లేక నిరుపయోగములగు కార్యములకై వెచ్చించుట, ప్రజలు భరింపలేని పన్నులు విధించుటయూ, లేక పన్నుల వసూలులో కఠిన మార్గములను అనుసరించుటయూ, కూడ దుష్టపాలనకు నిదర్శనము కాగలవు. ఇరుగు పొరుగు రాజులపై అవసరమగు కలహములు పెట్టుకొని యుద్ధములు ప్రకటించుట ప్రజలకు హితము కాజేరదు. పైన పేర్కొనబడిన వానిలో ఏ ఒక్క పైన దుష్పరిపాలనకు నిదర్శనము కాగలదు. ఇవిగాక ప్రజలను బాగుపర్చవలెనను కోరికతో హానికర ఆచారములను మార్చుటకు యత్నించి తమ అభిప్రాయములను ప్రజలందరూ అనుసరించవలయునని శాసనములు చేయుటయు మంచి పరిపాలన కాకపోవచ్చును. ప్రజల హితమును కోరి కాఫీ ఎవరునూ త్రాగకూడదని, లేక సినిమాలకు పోకూడదని, లేక హరిజనులతో పెళ్లి వివాహములు చేసికొనవలయునను ఉత్తరువులు జారీచేసిన ప్రజలకు ఎంతో అసౌకర్యముగ నుండునో మీరే యూహించుకొనవచ్చును. ఇవి అన్నియూ మంచి పనులైననూ ప్రజల వ్యక్తిగత అభిప్రాయములతో, ఆచారములతో జోక్యము కలుగజేసికొనునవిగా ఉన్నందున ప్రజలకు వారిపై రోతి కలుగును. మద్యపానము నిషేధము మంచిదని అంగీకరించియు, వ్యక్తి స్వాతంత్ర్యమునకు భంగమని ఎందరు ప్రతికూల ప్రచారము చేయుటలేదు! రక్షణ నొసంగవలసిన వారికి రక్షణ నివ్వక ఘాతుకులు, దండకార్యులకు శిక్ష విధింపకపోవుటయూ దుష్పరిపాలన కాగలదు. ఇటివానికి తావీయక పరిపాలనను ఉచ్చ అంతిస్తులో పడిపించవలసిన అవసరము ఎంతైననూ కలదు. పాలకులు మంచి చేయుచుండుటయేగాక మంచిచేయుచున్నారని ప్రజలకు కనబడుటయూ అవసరమైయున్నది. తాటిచెట్టుక్రిందిపాలు త్రాగకూడదుగదా! నీతత్త్వము, అనుసరించువిధానము అన్నియూ సమంచితములైన వేనని ప్రజలనుకొనునట్లు వ్యవహరించవలయును. కాని వేళల నదుర్దైశ్యముతో నైననూ, అనుమానప్రదేశములకుపోయి ప్రజల కంటపడి వారినోట వానుట మంచిదికాదు. అధికారులు ఇతరులవలె వ్యవహరించుటకు వీలుండదు. తమకున్న కొన్ని హక్కులను బొగాటుకొనియైన తన ధర్మమును, తన అంతిస్తునూ సంరక్షించుకొనవలసియుండును. తన వ్యక్తిత్వమును కొంతివరకు అణచుకొని పరిపాలనా మర్యాదలను వారు కాపాడుకొనవలయునని వారికి తెగిన గౌరవమును పలుగురిలో వారి అవలును కనపర్చవలసియుండును.

ఇతర దేశరాజ్యాంగచట్టములవలె నే భారతి రాజ్యాంగచట్టములోనూ దుష్పరిపాలనను అరికట్టు అనేక నిబంధనలను చేర్చియున్నారు. శాసనసభలలో చర్చించక ఏచట్టమును జారీ చేయరాదు. పరిపాలనలోని విషయముల గూర్చి శాసనసభలలో ప్రశ్నించుటకూ, చర్చజరుపుటకూ అవకాశములున్నవి. ఒక దారుణనిషయము ఘటిల్లినపుడు వాయిదాతీర్మానము ప్రవేశపెట్టుటకును, లేక Short notice. question వేసి, అవసరమైన అధ్యక్షులు అనుమతితో అర్థగంట చర్చ జరపించుటకునుఅవకాశముగలదు. బడ్జెటు కాలములోనూడ ప్రభుత్వ విధానముల మీదను, ప్రత్యేక ఉత్తరువులమీదను చర్చించుటకు అవకాశమున్నది. శాసనసభలో ఒకవిషయమై ప్రశ్నలు చర్చకు వచ్చునను విషయము పాలకుల మీద ఒక ప్రబలమైన నిరోధక శక్తి Restraining Forceగా నుండగలదు దానికి సరియైన సమాధానము ఇవ్వలేనపుడు వారు చేసినది అక్రమమైనదని అప్పుడే అందరికి తెలియగలదు. శాసనసభ మీద నిత్తిమునీద పరిపాలనను సక్రమపద్ధతులలో నడచునటు చేయుగల సాధనము. నిష్పక్షపాతియైన శాసనసభాధ్యక్షుడు సుపరిపాలనా దురుమను రీతిని నివసించువాడు. రెండవ శాసనసభ Upper Council కూడ దీనికై ఉపకరించగలదని తలంతుడ్డ శింపబడినది. ఒక శాసనసభ త్వరితపడి ఒకచట్టమును కావించినను, లేక పవర్లను అంగీకరించిన, దాని మంచిచెడ్డలను సమీక్ష చేసుకొనుటకు ఈరెండవ శాసనసభ ఉద్దేశింపబడినది. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక స్వత్వములు, రాజ్యాంగచట్టములో పొందుపరచబడియున్నవి. వాటికి అంతరాయముగ శాసన సభలు చట్టమును చేయరాదనియు, పాలకులు ఎట్టి ఉత్తరువులు ఇవ్వరాదనియు దానియుద్దేశ్యము, ప్రజాప్రతినిధులకు గల సంపూర్ణ అధికారమును కొంతవరకు ఇవి తిగ్గించుచున్నవి. వ్యక్తి అధికారమును సంరక్షించుచున్నవి. చట్టమునకు విరుద్ధముగా, లేక చట్టములోని అధికారములను అతిక్రమించి, లేక వ్యక్తికి వ్యత్యాసము చూపి, వ్యక్తికి అనవసరముగా నష్టమును కలుగచేసే పాలన జరుపుచుండిన వాటిని రద్దు చేయుటకు పాలకులకు లోబడని స్వతంత్రత న్యాయాధికారులకు అధికారము గలదు. ఒక కలెక్టరు తప్పు ఉత్తర్వు జారీ చేసిన, ముఖ్యమంత్రి దానిని సమర్థించిన, కోర్టుకు వెళ్లి తనకు నష్టము రాకుండునట్లు చేసుకొనుటకు వ్యక్తికి అధికారము గలదు. ప్రజాస్వామ్యములో స్వతంత్రత న్యాయాధికారము ప్రధానమైన అంగమైనది. న్యాయాధికారులు మంత్రులచే నియమింపబడినను మంత్రులకులోబడినవారు కారు. వారిని తీసివేయుటకు మంత్రులకు అధికారము లేదు. పాలకులు నిరంకుశులుగ కాకుండ చూడవలసిన బాధ్యతి వారిమీద గలదు. కొన్నికొన్ని సంస్థానములలో పాలకులకు లోబడినన్యాయాధికారులు ఉండుటచే దుష్పరిపాలనకు అవకాశము కలుగుచున్నది.

ప్రజాస్వామ్యము జరుగుచున్న చోట్ల ప్రజాభిప్రాయము పరియు పద్ధతులపై వ్యక్తమగుచుండ వలయును. ప్రజలు తమ అభిప్రాయములను నిశితముగ చెప్పలేకున్న ప్రజాభిప్రాయము తాము చేయుదానికెల్ల అనుకూలముగ నున్నదని వారు భ్రమించి పొగలరు. ఇచ్చటనే వారాప్రత్యక్షకల నిర్వహించవలసిన బాధ్యత ఏర్పడుచున్నది. పాలకులు సక్రమమైన మార్గములో పరిపాలన సాగించుటకు పత్రికలు ఎంతైనా ఉపకరించుచున్నవి. వీటన్నింటికీ లోబడని నిరంకుశ పరిపాలన ఏదేండ్లకొకతూరి వచ్చు ఎన్నికలలో తలవంచవలసియుండును. మెజారిటీ గలదని ఒక మంత్రిమండలి ప్రజలకు విరుగింపు కలిగించు శాసనములను చెయించిన, ప్రజలు వారికి గుణపాఠము నెర్పింపగలరు. డెమాక్రసీలో అప్పుడప్పుడు జరుగు ఎన్నికలు అత్యవసరములైయున్నవి. ఉపఎన్నికల ఫలితములైననూ ప్రజల అభిప్రాయ మాదకములుగా పరిగణింపవ బడవలయును. విశ్వాసరాహిత్య తీర్మానము సక్రమ పరిపాలనను ప్రోత్సహించు ఒక సాధనమై యున్నది. ఎప్పటికప్పుడు శాసనసభ విశ్వాసమును పొందిన గాని మంత్రిమండలి నిలవ వీలదు. కాని మన చట్టములో శాసనసభ్యుని దుష్ప్రవర్తనము పరికట్టు మార్గములేదు. అతడు ఎన్ని పార్టీలు మార్చినను, ఎంతి లంచగొండి యైననూ ఐదు సంవత్సరములూ మనవమతినిని సహించి యుండవలసినదే. కొన్ని దేశములలో అట్టి సభ్యులను తీసివేయుటకు కూడ అధికారము కలదు. ప్రజాభిప్రాయమునకు వ్యతిరేకముగా జరుగుచున్న పరిపాలనను అరికట్టుటకు కొందరు సత్యాగ్రహము చేయుటయు, కొందరు ఉపవాస వ్రతములు పూనుటయూ మనము చూచుచునే యున్నాము. అవి సమర్థనీయములైననూ కాకపోయినను అవి ప్రజాదృష్టి వాకర్షించుచున్నవి. అందుచే దుష్పరిపాలన కొంతవరకూ అరికట్టబడుచున్నది. అధికారము ఇంచను వంతేటిది. దానికి పరియైన బ్రేకులు ఉండవలయును. లేకున్న తిలక్రిందుగా పడవచ్చును.

మదరాసు, మార్చి 18: పొండిచేరిలో భారతి కౌన్సిల్ జనరలు ఐన శ్రీ కేవల్ సింగుగారు ఢిల్లీనుండి నిన్న రాత్రి మదరాసు వచ్చారు. శ్రీ సింగ్ గారు రేపు ఉదయం విమానంలో బయల్దేరి ఢిల్లీ వెళ్తారు. అక్కడ వారు సుదీర్ఘ పాటు ఉంటారు.

రేడియో

సోమవారం, మార్చి 22 వ తేదీ

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం. 7-0 తె. వా. 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు (బి) వలె 8-0 అం. వా.

మధ్యాహ్నం 1-0 మద్రాసు (బి) వలె 1-30 మద్రాసు (ఎ) వలె 1-40 హిం. వా. 1-50 తె. వా.

సాయంత్రం 4-0 గానకుధ. 5-30 కె. వం. ద్ర మా. గా. 6-0 సంగీతశిక్షణ 6-15 స్థానిక ప్రకటనలు, వాతావరణం. 6-20 వాద్యబృందము. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-0 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 కల్పలత. 7-45 డాక్టర్ ప్రసంగం. 8-0 జానపదగీతము - హరికథ. 9 అం. వా 9-15 డా. ఎస్. ఎన్. పేని అం. ప్రసంగం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

ఉ 6-56 స్వాగతి 7-0 వాద్యసమ్మేళనం. 7-15 తె. వా. 7-30 ఎ. ఎల్ సుబ్బరాగా 8-0 అం. వా. 8-30 ఎస్. గోపాలకృష్ణన్ వేణువు 1-0 మహిళామండలి 1-30 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 గానమంజరి 2-0 తె. వా. 2-10 మద్రాసు బి వలె.

సా. 4 మద్రాసు బి. వలె. 4-30 పాశ్చాత్యసంగీతం. 5-30 అల మేలు పట్టాభిరామన్ 6 అం. వా 6-15 బి. రాఘవన్, వీణ 7 సందన్ దరిత్రికి రవలు. 7-15 తె. వా. 7-30 మద్రాసు బి వలె 7-45 సంధ్యారాణి 8 మద్రాసు బి వలె 8-30 టి. జ్ఞానాంబాల్ గా. 9 అం. వా. 9-15 మానవీ మనీ కథానిక 9-30 మద్రాసు బి వలె 10-30 ప్రసార పరిసమాప్తి.

మద్రాసు (బి)

ఉ॥ 7 తె. వా. 7-15 ఉదయగానము 7-30 మద్రాసు ఎ వలె.

మధ్యాహ్నం 12 కార్మికుల కార్యక్రమము 12-30 మద్రాసు ఎ వలె 1 గీతమాలిక 1-30 అం. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2 క్లారినెట్ 2-15 వయోలిన్.

సా. 4 పి. కృష్ణన్ గా. 4-30 మద్రాసు ఎ వలె 5-30 మద్రాసు ఎ వలె, 6-15 హాయ్ అంగీతం, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 జంత్రి సమ్మేళనము, 7-45 మళియాళ ప్రసంగం, 8-0 చెల్లం అయ్యంగారు (గా), 8-30 మద్రాసు ఎ వలె, 9-15 నాటిక నేడు (నాటిక), రచన: విశ్వనాథ కవిరాజు, 9-30 టి. ఆర్. బాలసుబ్రహ్మణ్యం (గా), 10-30 ప్రసార పరిసమాప్తి.

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్, 7-0 తె. వా. 7-15 బి. ఆర్. ధనం (గా), 7-45 గీత్ భజన్, 8-0 అం. వా. 8-15 హిం. వా. 8-30 శ్యాం లాల్ దేవి ఖయాల్.

మధ్యాహ్నం 12-30 మధురగాన్, 12-50 మరాటివార్తలు 1 వాద్యసంగీత్ 1-10 భిక్యాంజలి 1-50 తె. వా

సా॥ 5-30 శాస్త్రీయసంగీతం 6 కన్నడమున కార్యక్రమం. 6-30 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ సుభిక్షాదా పరిణయం (బుర్రకథ) 7 తె. వా 7-15 గ్రామసీమ 7-45 క. వా 8 కితాబోంకీ బాతే. 8-15 ఉత్తరాలకు జవాబులు 8-29 గీత్ 8-20 శ్యామలా దేవి ఖయాల్ 9 అం. వా 9-15 ఉర్దూలో వా 9-30 బి. ఆర్. ధనం (గా) 10-30 ప్రసారపరిసమాప్తి.

సబ్ స్టేషన్లలో ట్రాన్స్ ఫార్మర్ శక్తి అభివృద్ధి

కర్నూలు, మార్చి 18: ఏలూరు, నూజివీడు జంక్షన్, మచిలీపట్నం విద్యుచ్ఛక్తి సబ్ స్టేషనులలో ట్రాన్స్ ఫార్మర్ శక్తిని వృద్ధి చేయటానికి 2 లక్షల 72 వేల 1 వంద గ్రాస్ మొత్తానికీ, 1 లక్ష 97 వేల 8 వందల 60 రు నికర మొత్తానికీ సంబంధించిన ఎస్టిమేట్లను ప్రభుత్వం ఆమోదించింది.

లోటస్ క్రాస్ వర్క్సు
ప్రభాత్ టాకీస్ బిల్డింగ్సు, మద్రాసు-1.
పోటీ నెం. 29 కి అఫిషియల్ సొల్యూషన్:
2 1 2 2 2 2 1 1 2 2 1 2 1 2 2 1
మా ఆఫీసుకు విచ్చేసి సొల్యూషను పెలెక్టుచేసిన
అడ్జూడికేషన్ కమిటీ మెంబర్లు:
1. శ్రీ కె. సుబ్రహ్మణ్యం, బి.ఏ., బి. యల్., అడ్వకేటు, అలివర్ రోడ్డు, మైలాపూరు, మద్రాసు-2; 2. డాక్టరు జి. జయసింగ్, యం.బి., బి.యస్., యం. యస్., ఆనరరీ అసిస్టెంటు సర్జను, స్టానీ ఆసుపత్రి, మద్రాసు; 3. శ్రీ యం. యస్. తిమ్మయ్య, ఆర్. బి. విశారద్, ఎడిటర్, ధర్మాకోట మునిసిపల్ కౌన్సిలర్, మైసూరు; 4. డాక్టరు వి. జి. బి. రావు, యల్. యం. బి. (రిజిస్టర్డు). కె. వి. కుప్పం, ఉత్తర ఆర్కాటు జిల్లా; 5. శ్రీ టి. ఆర్. బి. మణి అయ్యర్, హెడ్ మాస్టరు, పి. యల్. యం. కొరైకుడి.
పోటీ నెం. 28 కు బహుమతుల పంపకం.
1-వ

క్రీడారంగం

నేషనల్ హాకీ క్వార్టర్ ఫైనల్సుకు రైల్వేజట్టు

హైదరాబాద్, మార్చి 19: సికందరాబాద్ జింఖానా గ్రౌండ్సులో జరుగుతున్న నేషనల్ హాకీ చాంపియన్‌షిప్ పోటీలలో ఈ వేళ భారతి రైల్వేజట్టు మధ్యప్రదేశ్ జట్టును ఒకేఒక గోలుతో ఓడించి క్వార్టర్ ఫైనల్సులో ప్రవేశించింది. 26 వ క్వార్టర్ ఫైనల్సులో రైల్వేజట్టు బొంబాయితో పోటీ చేస్తుంది.

ఈ వేళ ఆట మంచి పట్టుదలతో సాగింది. మొదటి సగంలో రైల్వేజట్టుది పైచేయిగా ఉండగా, రెండవ సగంలో మధ్యప్రదేశ్ నుంచి పట్టుదలతో ఆడి బరులుతీర్చుకు నేందుకు ప్రయత్నించింది. మొదటి సగం 25 వ నిమిషంలో రైల్వేల లెఫ్ట్‌హాఫ్‌బాక్ రుద్రవేలు పెనాల్టీ బుల్లితో గోలు చేశాడు. రెండవ సగం చివరలో మధ్యప్రదేశ్ కాపెక్ శ్రీనివాస్‌కు పెనాల్టీ బుల్లి అవకాశమే వచ్చింది కాని, అతడు తొందరపాటులో తినబాటును మూడుసార్లు పూర్తిగా ఎదటివాడి బాటును తాకించకుండానే బంతిని కొట్టటంవల్ల ఆ అవకాశం పోయింది.

ఉభయజట్లలోనూ కాపెక్‌లు వాళ్లపదికి తగినటుటను చూపించి వాయకత్వాన్ని సార్థకం చేసుకున్నారు.

భారత రైల్వేలజట్టు: తిక్రూ(గోలు); బాదర్ (లెఫ్ట్‌బాక్), పరీదుల్లా (రైట్‌బాక్); రుద్రవేలు, లెఫ్ట్‌హాఫ్ ప్యారీలాల్ (సెంటర్‌హాఫ్), వేణుగోపాల్ (రైట్‌హాఫ్); దంపక్‌లాల్ (లెఫ్ట్ అవుట్), పి శి (లెఫ్ట్ ఇన్), పిద్దికి (సెంటర్ ఫార్వర్డ్), కిషన్‌లాల్ (రైట్ ఇన్, కాపెన్), మోతీలాల్ (రైట్ అవుట్).

మధ్యప్రదేశ్: జడ్ ఖాన్ (గోలు); వి. శ్రీనివాస్ (కాపెన్), ఎ. రజాక్, ఎం. పి. రాములు, భోలా, ఎస్. గుప్తా; ఎ. రహీం, ఎల్. పీటర్స్, ఆర్. ఎర్మన్, ధర్మపాల్ సింగ్, విశ్వనాథ్.

ఏప్రిల్ 20 నుంచీ త్రిల హాకీ

ఏప్రిల్ 20 వ తేదీనుంచి సికందరాబాద్ జింఖానా గ్రౌండ్సులో నేషనల్ త్రిల హాకీపోటీలు జరుగనున్నట్లు రాష్ట్ర హాకీసంఘ కార్యదర్శి అహమద్ మొహియుద్దీన్ నేడు వెల్లడించారు.

జూలైనెలలో మద్రాసులో జరిగే నేషనల్ ఫుట్‌బాల్ పోటీలు కార్పొరేషన్ స్టేడియంలో జరుగుతవి. క్రికెట్‌పిచ్ పాడైపోకుండా జాగ్రత్త తీసుకోబడుతుంది.

ఇంగ్లీష్ బాడ్మింటన్

లండన్, మార్చి 19: వెడిక్రడ ఆలింగ్టన్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలలో గత సం॥ చాంపియన్ ఇ. బి. చూంగ్ (మలయా) సెమిఫైనల్సులో డెన్మార్క్ ప్రతినిధి పి హోల్మ్‌ను ఓడించాడు (15-5, 15-10) మరొక సెమిఫైనల్సులో కెనడా ప్రతినిధి డి. కె. ఫ్లెమ్ డెన్మార్క్ ప్రతినిధి హమర్‌గార్డ్ హాన్సెన్‌ను ఓడించాడు(15-8,15-5)

త్రిల సింగిల్స్ ఫైనల్సును జూడీ డెలిన్ (అమెరికా), ఐ. ఎల్. కూలే (ఇంగ్లండ్) వచ్చారు.

డబుల్స్ మొదటి రౌండులో భారతి ప్రతినిధులు వందూనాటేకర్, త్రిలోక్ నాథ్ సేట్‌లు ఇంగ్లండ్ ప్రతినిధులయిన జేనిస్, కప్‌స్టేలను ఓడించారు. రెండవ రౌండులో టి సి లౌ (మలయా), ఎన్. బి. రాడ్ ఫర్డ్ (ఇంగ్లండ్)లను ఓడించారు.

జటప్రోల్ కప్ ఫుట్‌బాల్

మద్రాసు కార్పొరేషన్ స్టేడియంలో జరుగుతున్న జటప్రోలుకప్ ఫుట్‌బాల్ పోటీలలో నేడు మినర్వా ఫుట్‌బాల్ క్లబ్ తిలక్-మోతి యంగ్‌సైడెడ్ క్లబ్బును 2 గోలుల తేడాతో ఓడించింది. (3-1). మినర్వాతిరుపున 3 గోలులనూ పద్మనాభన్ చేశాడు. తిలక్ మోతి తిరుపున లెఫ్ట్‌అవుట్ గాంధీ ఒక్క గోలు చేశాడు.

టెన్సింగ్ నార్కెను అమెరికా పోనివ్వలేదట

న్యూయార్క్, మార్చి 19: ఎవరెస్ట్ విజేత టెన్సింగ్ నార్కె న్యూయార్క్ వెళ్లటానికి భారత ప్రభుత్వోద్యోగులు అనుమతి ఇవ్వలేదని న్యూయార్క్ ఎక్స్‌ప్లోరర్స్ క్లబ్ అధ్యక్షుడు డా॥ ఎడ్వర్డ్ వెయర్ నేడిక్కడ ఆరోపించారు. నేటిరాత్రి క్లబ్బు జరుపుతున్న విందుకు టెన్సింగ్ రావలసి వున్నదనీ, దానికి అమెరికా ప్రభుత్వమూ, వాషింగ్టన్‌లోని భారతరాయబార కార్యాలయమూ అంగీకరించివనీ ఆయన అన్నారు.

"టెన్సింగ్ రావటానికి విమాన టికెట్లుకూడా తీసుకోబడ్డది. కాని రెండు రోజులకిందట, ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో పరిశోధనలు సాగిస్తున్న గ్రీకు రాకుమారుడు ప్రిన్స్ పీటర్ దగ్గరనుంచి ఒక టెలిగ్రాం వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వాధికారులు టెన్సింగ్ వెళ్ళేందుకు అనుమతిందలేదని దానివల్ల తెలిసింది. కారణాలు తెలియటంలేదు" అని ఆయన వివరించారు.

డార్జిలింగ్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోనిది.

సినిమా

నగరంలో సినిమాలు

సినిమా సెంట్రల్	పక్కయింటి అమ్మాయి (తెలుగు)
క్రౌన్	అలా మనవాళ్లే ,,
గయిటి	పాకెట్ పయల్ (తమిళం)
శ్రీకృష్ణా, రాజకుమారి, చిత్రా, ఉమా, లక్ష్మి	మనోహర ,,
పారమౌంట్, పయాని, భారత్	కర్ కోయై ,,
పక్, ప్లాజా, ప్రభాత్	రాజీమైడార్లింగ్ ,,
సరస్వతి, మార్డన్‌హోమ్	పణంపడుదుంపాడు ,,
మహారాణి	మోహిని ,,
స్టార్	ఆక్ (హిందీ)
అశోక్	రైల్ కొడిబ్బా ,,
సెలెక్టు	ఫుట్‌పాత్ ,,
వెల్లింగ్టన్	షికస్ ,,
బ్రైట్‌బాక్	అవార్డ్‌లీ ,,
కాసినో	వాసంచమి ,,
మిడ్‌లాండ్	Julius Caeser
ఓడియన్	The veils of Bagdad
న్యూగ్లోబ్	Desert Legion
మురాత్	South of Algiers
రాక్సీ	Return of Corsican brothers
న్యూఎల్ఫిన్‌స్టన్	The Love Lottery

"విస్టావిజన్"

హాలీవుడ్, పారమౌంట్ పిక్చర్సు వారు "విస్టావిజన్" అనే పేరుగల కొత్త సినీమటోగ్రఫీ టెక్నిక్ అమలు చేయబోతున్నారు. ఈ టెక్నిక్‌లో తీయబడిన ఫిలిమును పెద్ద తెరమీదికి, చిన్న తెరమీదికి కూడా ఉపయోగింపవచ్చును. తెర సైజుతో నిమిత్తం లేకుండా, దృశ్యంయొక్క స్పష్టత పోకుండా ప్రదర్శించడం ఈ టెక్నిక్ ప్రత్యేకత. ఈనెల 2 వ తేదీన విస్టావిజన్ ఫిలిముఒకటి చూసిన తరువాత ప్రఖ్యాత నిర్మాత సెసిల్ బి. డెమిల్ తను తీయబోయే "టెన్ కమాండ్‌మెంట్స్" చిత్రం ఈ టెక్నిక్‌లో తీయబోతున్నానని ప్రకటించాడు.

"ఫిల్మ్‌ఫేర్" బహుమతులు

బొంబాయి, మార్చి 20: బొంబాయి సినిమాపత్రిక "ఫిల్మ్ ఫేర్" అధిపతులు రేపు ఇక్కడ మెట్రో థియేటర్లో బహుమతి ప్రదానోత్సవం జరుపనున్నారు. సినిమా రంగంలో ఉత్తములని నిర్ణయింపబడిన వారికి ఈబహుమతు లివ్వబడతాయి. ఉత్తమ నటుడుగా దిలీప్‌కుమార్, ఉత్తమ నటిగా మీనాకుమారి, ఉత్తమ దర్శకుడుగా బిమల్ రాయ్, ఉత్తమ నిర్మాతగా కూడా బిమల్ రాయ్, ఉత్తమ గీతకారుడుగా సాహిర్ ఈ బహుమతులు స్వీకరిస్తారు. ఫిల్మ్‌ఫేర్" పత్రిక పాఠకులు చేసిన ఓటింగు ఫలితంగా ఈఅయిదు ఉత్తమ స్థానాలు నిర్ణయింప బడ్డాయి. బహుమతి ప్రదాన సభకు ఇండియాలో అమెరికన్ రాయబారి జార్జి వి. ఎలెన్ అధ్యక్షత వహిస్తారు.

తిరుపతి పైఫర్ హైస్కూలు ఆటలు

తిరుపతి, మార్చి 19: తిరుపతి పైఫర్ మెమోరియల్ హైస్కూలు వార్షిక ఆటల పోటీలు మార్చి 12,13 తేదీలలో జరిగినవి. 13 వ తేదీ సాయంకాలం శ్రీ ఎన్. ఎం. విలియమ్స్ అధ్యక్షతన జరిగిన సభలో మిసెస్ హెచ్. ఎన్. మేయర్ బహుమతులు పంచిపెట్టారు.

స్వాక్ స్కూల్ చాంపియన్‌షిప్ కప్‌ను 6 వ ఫారం 'ఎ' సెక్షను, శ్రీ వీరాస్వామినాయుడు ఫోర్డ్ కప్‌ను ఆరవ ఫారం 'బి' సెక్షన్ గెలిచినవి. సీనియర్స్‌లో ఆర్. జేసుదాసు 5 ఫా ఇంటర్స్‌లో కె. సుబ్రహ్మణ్యం 4 ఫా జూనియర్స్‌లో జి. రెడ్డప్ప (5 ఫా) చాంపియన్‌షిప్ సాధించారు. స్వ.వి.

'వెస్టిండీస్ టెస్ట్'

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, మార్చి 19: మొన్నటినుంచీ జరుగుతున్న వెస్టిండీస్ ఇంగ్లండ్ 4 వ టెస్టు క్రికెట్ పోటీలో ఈ వేళ లంచి విరామానంతరం కొంతసేపటికి వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 681 పరుగులు చేసి డిక్లేరు చేసింది. ఇంగ్లండు బాటింగు ప్రారంభించి ముగింపు వేళకు ఇంగ్లండు 1 వికెట్ నష్టానికి 180 పరుగులు చేసింది.

మొదటి ఇన్నింగ్స్: వెస్టిండీస్- హోల్డ్ (కాట్ కాంప్టన్, బౌల్ టూమన్) 40, స్టాన్ మెయర్ (కాంప్టన్, కాంప్టన్) 41, వీక్స్ (బెయిలీ,లాక్) 206, వారెల్ (లాక్) 167, వాల్కాట్ (లేకర్ లేకర్), పేరడో (రన్‌అవుట్) 0, ఆట్కిన్సన్ (గ్రేవ్నీ, కాంప్టన్) 74, మక్‌వాట్ (లేకర్) 4, ఫెర్గ్యూసన్ (అవుటు కాలేదు) 8, ఎక్స్‌ట్రాలు 17 మొత్తం 8 వికెట్లకు 681 (డిక్లేర్డ్).

ఆంధ్రవైద్యశాఖ డైరెక్టరు

మద్రాసు, మార్చి 20: ఆంధ్ర రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టరు డా॥ ఎం. వి. రమణమూర్తిగారు నిన్న ఉదయం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

విజయవాడలో ఇంద్రకీలాద్రిపై కనకదుర్గదేవాలయ ప్రదానద్వారంవద్ద ఆలిండియా రేడియో విజయవాడవారు ఏర్పాటుచేసిన ఆరుఐయిదు బాలానంద కార్యక్రమంలో పాల్గొన్న బాలసందోహం.



విశాఖపట్టణంలో ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేదీగారితోపాటు రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారు శిక్షణశాఖ 'మేఖల' ను పర్యవేక్షించినప్పటి చిత్రం.



పరిశ్రమలమంత్రి యన్. వి. వి. సత్యనారాయణగారు చేనేతసప్తాహ సందర్భంగా ఇటీవల ఎమ్మిగనూరుకు వెళ్ళినప్పుడు స్థానిక చేనేత పారిశ్రామిక సహకారసంఘ సభ్యులు స్వాగతమిచ్చినప్పటి దృశ్యం. సంఘాధ్యక్షులు మావాని సోమప్పగారిని, శ్రీ డైరెక్టరు సేపూరి రామక్కగారిని ఇందులో చూడవచ్చు.

ప్రస్తుతం ఈజిప్టును పాలిస్తున్న విప్లవ సంఘం స్థానే జూలై 28 నాటికి ఎన్నుకోబడిన పార్లమెంటు ఏర్పడనున్నట్లు ప్రకటింపబడింది. ప్రస్తుత విప్లవసంఘ నాయకులు కల్నల్ నజీబ్ నసీర్, జనరల్ నజీబ్, డాక్టర్ బాకీ హకీమ్, అలీ సబ్రీ.

మాజీరాజు ఫరూక్, ఆయన ఇటీవలి అడతోడు 'మిస్ [illegible]' [illegible]



కనకదుర్గ కొండపై జరిగిన బాలానంద కార్యక్రమసందర్భంలోని మరొకదృశ్యం

కుమారస్వామి రాజాగారు

మద్రాస్ కార్పొరేషన్ సమ్మానం

మదరాసు, మార్చి 19: మదరాసు కార్పొరేషనువారు నిన్న పాయంత్రం రిప్పన్ భవనంలో ఒరిస్సా గవర్నరు శ్రీ పి. యన్. కుమారస్వామి రాజాగారికి పౌరసన్మాన మొసగినారు.

శ్రీ రాజాగారు రాగానే మేయరు శ్రీ బి. పరమేశ్వరన్ డిప్యుటీ మేయరు శ్రీ టి వేణుగోపాలరావు, కమిషనరు శ్రీ వి. యన్. సుబ్బరాయన్ గార్లు వారికి స్వాగతి మొసగి కాన్సిలు మందిరమునకు తోడ్కొని వెళ్ళారు.

స్వాగత పత్రము ఆంధ్రపు ప్రత్యుత్తరము సంస్కృతంగా ప్రథమ పర్యాయము తమిళ భాషలోనే జరిగాయి

శ్రీ బి. పరమేశ్వరన్ గారు తమిళములో శ్రీ రాజాగారికి స్వాగతపత్రము సమర్పిస్తూ శ్రీ కుమారస్వామిరాజాగారు గవర్నరు పదవినలంకరించడం దక్షిణదేశానికి ముఖ్యంగా తమిళనాడుకు గౌరవమని చెప్పినారు. యింతవరకు చేసిన ప్రజాసేవ ప్రస్తుతించారు.

శ్రీ కుమారస్వామిరాజాగారు తమిళములోనే ప్రత్యుత్తర మొసగుచూ కార్పొరేషనువారు తనకు చూపిన గౌరవమునకు వందనములు తెలిపారు.

గవర్నరు బాధ్యతలను గురించి ప్రస్తావిస్తూ గవర్నరుకు పరిపాలనా బాధ్యతి గాని అధికారం లేదనీ అవన్నీ ముఖ్యమంత్రినే అయియున్నప్పటికీ గవర్నరు రాష్ట్రంలో అన్ని పార్టీల విశ్వాస పాత్రుడుగా నుండుట అవసరమని అన్నారు.

స్థానిక సంస్థలవారు పరిపాలనా నిర్వహణమును బాధ్యతతో నిష్పక్షపాతి బుద్ధితో సాగించాలని కోరారు. పార్టీలు ఉన్నప్పటికీ విభేదాలు మరచియు సర్వజనశ్రేయానికి అందరూ పాటుపడాలని హితవొసగారు.

ఆపైని అల్లర్లకాన్సిలను శ్రీకుమారస్వామిరాజాగారితో పరిచయం గావింపబడిన మీదట జనగణమన గీతంతో కార్యక్రమం ముగిసింది. శ్రీ కుమారస్వామి రాజాగారు నిన్నరాత్రి రాజపాలెం వెళ్లారు.

ఉద్యోగవార్తలు

కర్నూలు, మార్చి 19: విజయవాడ మొదటి అడిషనల్ సబార్డినేట్ జడ్జి శ్రీ వై. సత్యనారాయణ ప్రిన్సిపాల్ సబార్డినేట్ జడ్జిగా పనిచేస్తారు శ్రీ ఎమ్ వెంకటప్ప జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమించబడారు. సత్యనారాయణగారి స్థానే జి. రామయ్య చౌదరిగారిని నియమించారు. జిల్లా మునసబ్ ఏ రాధాకృష్ణన్‌గారు వీరి స్థానంలో నియోగింపబడారు. ఏలూరు అడిషనల్ సబార్డినేట్ జడ్జి సి. శివరావుగారు ప్రిన్సిపాల్ సబార్డినేట్ జడ్జిగా పనిచేస్తారు. టి. కృష్ణమ్మగారు జిల్లా జడ్జిగా నియమించబడ్డారు. కర్నూలు జిల్లా మునసబ్ ఎన్. టి. రహమాన్‌గారు సి. శివరావుగారి స్థానంలో తాత్కాలికంగా సబార్డినేట్ జడ్జిగా నియమింపబడ్డారు.

కాకినాడ అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్. సూర్యరావుగారిని తాత్కాలికంగా ఆదోనికి జిల్లా మునసబ్‌గా తిరిగి నియమించారు. వై. కృష్ణమూర్తిగారిని విజయనగరం జిల్లా మునసబ్‌గా మార్చారు. కె. వెంకటరత్నంగారిని కర్నూలు జిల్లా మునసబ్‌గానూ, సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్‌గానూ నియమించారు.

ఏలూరు అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. వెంకటరత్నం గారిని తిరిగి తాత్కాలికంగా జిల్లా మునసబ్‌గా చేశారు.

పండ్యాల అడిషనల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ సి బి దొరైపతిగారిని మదనపల్లి జిల్లా మునసబ్‌గా తాత్కాలికంగా తిరిగి నియమించారు.

తులారం ప్రాజెక్టు

బి. ఎన్. గుప్తాగారి ప్రకటన

హైదరాబాదు, మార్చి 19: తులారం ప్రాజెక్టు పనుద్ధరణను వేగిరపరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడానికిగాను రెవిన్యూ మంత్రి కె. వి. రంగారెడ్డిగారి అధ్యక్షతతో ఏప్రిల్‌లో ఒక మహాసభ జరపడానికి ఏర్పాటు చేయబడినట్లు తులారం ప్రాజెక్టు యూనియన్ ఆర్గనైజరు బి. యన్. గుప్తాగారు ఇవాళ చెప్పారు. ప్రాజెక్టు క్రింద భూముల పంపిణీపై ఆ మహాసభవారు నిర్ణయం చేస్తారు.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 20:

బంగారు-వండి నెట్టుమధ్యాహ్నం 1 గంటకు పదరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో పాటు	రు. 59-2-0
పెట్టుబంగారు తులం	రు. 90-4-0
యూస బంగారు	రు. 89-0-0
సీమవెండి తులం100 కి రెడి	169-0-0
చిల్లర ధర	రు. 1-11-6

వేరుశనగ:
(581 పౌ॥ 1-కి ఎక్సుకోస్టా గిడ్డంగులు మెషిన్- సేల్సుటాక్సుతో పాటు) రు. 160-163

వేరుశనగనూనె ఎక్సు పిల్లర్ బిలో 8% (500పౌ.)రెడి చిల్లరధర రు. 809-0-0

టెంకాయనూనె (37½ పౌనులు) అంబుమార్కు రు. 81-12-9

ఎం.ఎస్. బ్రాండ్ డబ్బా 81-12-9

రాలా బ్రాండ్ రు. 81-4-9

పసుపు దుద్దార
బిటిమ(తెల్లది) (2అందరు) 88-0-9

జర్మనీబీట్ షుగర్ (223పౌనులు) 87-0-9

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(పప్పయిదారు సుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం.)

హైదరాబాద్, మార్చి 20:

బంగారం తు. 1-కి	88-4-0
వండి 100 తు.	162-9-0
పసుపుపల్లా	105-107
పెసలు	80-0-0-88-0-0
కందులు	26-12-0-32-0-0
మినుములు	85-0-0-88-8-0
లంకలు	81-0-0
ఉలవలు	23-0-0-22-8-0
కందిపప్పు పెద్దది	40-42
కందిపప్పు చిన్నది	34-0-0-35
పెసరపప్పు	45-0-0-46
వేరుశెనగపప్పు	75-4-0
మినప పప్పు	55-56
ఆముదాలు	39-1-0
చింతపండు	80-110-12-0
మిర్చి	175-0-0-220-0-0
కుసుమలు	86-0-0-88-0-0
పసియాలు	7-0-0-8-0-0
ఆవాలు	6-8-0-8-0-0
ఉల్లిగడ్డలు	12-0-0-14-0-0
నువ్వులు	75-100

సింధియా
మద్రాసు/రంగూన్ సర్వీసు
ఎస్. ఎస్. "జలదుర్గ"
ఇప్పుడు 26-3-54 ప్రయాణం చేయును.
ఓడలో ఇప్పుడు డెక్ ప్రయాణీకులకు బంక్‌లు ఏర్పరుపబడినవి.
వసతుల్లకు ప్రొత్తి డెక్ ఛార్జు దిగువ తెల్పబడినవి:
బంక్, భోజనములతో ... రు. 86—8—0
బంక్‌తో, భోజనములేకుండ... రు. 64—8—0
బంక్ లేకుండ, భోజనముతో. రు. 79—0—0
బంక్, భోజనములు లేకుండ... రు 57—0—0
పసా: రేపు పన్ను మనిషి 1-కి అ 6/- అధికము.
ఏజెంట్లు: కె పి వి షేక్ మహమద్ రాఫక్ & కంపెనీ
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1.
తంతులు "JALANATH" ఫోను నెం. 4972/3.
జెనరల్ పాసింజరు బ్రోకరు:
ఓ. యస్. పతాక్ తింబి మారికార్ & కంపెనీ,
25, ఎళ్ళాబాలు చెట్టివీధి, జి. టి. మద్రాసు.
తంతి: "PEACE" ఫోను 4728.



నేడే కొనండి! లాభం పొందండి!!
బొరాబత్తి రాఫిల్ టిక్కెట్లు
కటక్‌లోని ఒరిస్సా ఫెలింకిక్ అసోసియేషన్ వారి ఏకోయార్థము.
టిక్కెట్టు 1-కి వెల రు. 1/- 12 టిక్కెట్టు రు. 10/-లు.
మొత్తం 865 బహుమతులున్నవి. రు. 15,000/-ల చొప్పున 3 మొదటి బహుమతులు; రు. 7,500/-ల చొప్పున 3 రెండవ బహుమతులు; రు. 2,500/-ల చొప్పున 3 మూడవ బహుమతులు; రు. 1,000/-ల చొప్పున 3 నాల్గవ బహుమతులు రు 500/- ల చొప్పున 3 అయిదవ బహుమతులు; ఇంకను రు. 100/- లని 50, రు. 25/-లని 100, రు. 20/- లని 500 ఉన్నవి.
ఈ త్రితిపు డ్రాలో మొదటి మూడు బహుమతులు ఆంధ్రాలు కంట్రోస్టెంటు, బాటిండా & రాంపేకి, రెండవ బహుమతులు ముధుల్ మహాజన్ కాలూర్, గోల్కొండకిని, 3-వ బహుమతులు. మోపిదేవి, (కృష్ణా) ఖదిగ్ ఫ్రార్, విజయవాడకు వచ్చినవి.
ఐదిమ్ డబ్బీ టికెట్టు 1-కి రు. 14/-లు. ఆర్డరు చేసిన ప్రతి [illegible] టికెట్లకును ఒక [illegible] కెట్టు ఉచితము. ప్రతిచోటనును ఏజంట్లు కావలెను.
చీఫ్ ఏజంట్లకు దిగువ అడ్రసుకు వ్రాయండి!
ఆర్. యస్. వానక్, 72, లింగి చెట్టి వీధి, మద్రాసు.

శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థాన బాలుర ఉన్నత విద్యాలయం

నెల్లూరు, మార్చి 19: పైనంఘ యాజమాన్యమున గోవిందప్ప బాయకుని వీధిలో శాంతశాలా భవనమున 22 వ తేదీ సోమవారము సా 4 గం. ఆంధ్ర దేశ వారిశక పితామహులగు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారికి సన్మానము జరుగును.

అనుమయమున విద్యార్థులు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు సభకు అధ్యక్షత వహింతురు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St. Madras